
కుడి ఎడమైతే


అల్లు రామలింగయ్య
గంగాధరుడ్ని స్వయంగా
అభిషేకించగల అదృష్టం
ఏ పూజారికి వస్తుంది!
రాజాచంద్ర
మావూళ్లో మహాశివుడు
కలర్

సంస్థాపకులు
కీ॥ శే॥ వి.వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
శ్రీమతి వి. లీలావతి
రాఘవయ్య

సెప్టెంబరు 1979

సహకార సంపాదకుడు : వేమూరి సత్యనారాయణ

సంపుటి 17 సంచిక 8

విషయసూచిక

నవలానుబంధం

జీవనయాత్రలో స్త్రీ—డి. విద్యేశ్వరి

ముఖచిత్రం : 'జూదగాడు'లో శోభన్‌బాబు, జయసుధ

జ్యోతి, 17-B రాజారాం కాలనీ, P. B. నెం. 2650, మద్రాసు-600 024.
ఫోన్: 423123. సంవత్సర చందా (ప్రత్యేక సంచికతో రు. 42/-)



మీ అందానికి తగిన
మిల మిల మెరిసే చీరెలు!
వేలకొలది రకములు
గ్యారంటీ వెండి,
జరీతో తయారైనవి
లభించును.
లక్ష్మి జనరల్ స్టోర్స్
గవర్నరుపేట, విజయవాడ-2
ఫోన్: 73467, 77052

తొలిమాట

జ్యోతి నిర్వహించిన కథల పోటీకి వచ్చిన కథల పరిశీలన ఈ సంచిక ముద్రణ ప్రారంభించే నాటికి పూర్తి చేయలేక పోవడంతో ఈ సంచికలో ఫలితాలు ప్రకటించలేక పోయాము. వచ్చే సంచికలో కథల పోటీ ఫలితాల ప్రకటనా, మొదటి మూడు బహుమతులు పొందిన కథల ప్రచురణా జరుగుతాయి.

* * *

ఎప్పటిలానే దీపావళికి జ్యోతి ప్రత్యేక సంచిక ఈ సంవత్సరం కూడా ప్రచురించబడుతుంది. ఈ సంచిక గురించిన వివరాలు లోపల పేజీలలో ఇవ్వబడ్డాయి.

* * *

కళాశాలా విద్యార్థులకు జ్యోతి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కథల పోటీ వివరాలు గత సంచికలో ప్రకటించాము. ఆ వివరాలు రచనాసక్తి గల విద్యార్థుల సౌకర్యార్థం ఈ సంచికలో కూడా ఇస్తున్నాము. కళా
లు ఈ పోటీలో విశేషంగా పాల్గొని తమ రచనా వ్యాసం
రని విశ్వసిస్తున్నాము.

* *

లల పోటీ వివరాలు ఈ సంచికలోనే ప్రక
కథావస్తువుతో రచయితలు ఈ పోటీలో
ఫలం చేస్తారని ఆశిస్తున్నాము.

FREE!! ఉచితం!!

అద్వితీయ శక్తిగల దేవుడు

మానవులకన్న అధిక శక్తి గల వాడొకడున్నాడని, వాడే దేవుడని నాస్తికులు తప్ప అందరూ ఒప్పుకుంటారు. అందువలన అనాది కాలమునుండి దేవుడనే వ్యక్తిని కర్రతోను, రాయితోను, లోహముతోను నిర్మించుకొని వాటిని పూజిస్తూ వచ్చారు. కొంతమంది సృష్టిలోని మృగాలను కొలిచారు. మరి కొంతమంది సూర్య చంద్ర నక్షత్రములను మొదలగు ఆకాశ శక్తులను కొలిచారు. అయితే ఆలోచించవలసిన సంగతేమిటంటే ఆ దేవుడు ఆకాశమును, భూమిని, అందులోని సమస్తమును సృజించినవాడు కాడా? అడవి మృగాలు, ఆకాశ పక్షులు, నీటిలోని జలచరాలు ఆయన సృష్టిలోనుండి వచ్చినవి కావా! ఈ మానవుడు కూడా ఆయన సృష్టికి తలమానికం వంటివాడు కాడా! ఆకాశ పక్షులకన్నా అడవి మృగాలకన్నా సూర్య చంద్రులకన్నా మానవుడు చాలా గొప్పవాడు. ఆ సృష్టికర్తను విడచి ఆయన సృష్టించిన సృష్టిని దేవునిగా కొలవటం హాస్యాస్పదం కాదా?

దేవుడు ఆత్మ గనుక అతనిని ఆరాధించు వారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించాలని క్రీస్తు పలికాడు. ఆత్మ కంటికి కనిపించదు. ఇప్పుడు మన ప్రార్థనలు విని జవాబులు అనుగ్రహిస్తున్నాడు. కాబట్టి ఆయన ఉన్నాడని విశ్వసిస్తున్నాము. "మీరు నన్ను వెదకిన యెడల పూర్ణమనసుతో నన్ను గూర్చి విచారణ చేసిన యెడల మీరు నన్ను కనుగొందురు" అని పలికిన క్రీస్తు గూర్చి తెలుసుకున్నారా!

JYOTHI

దాసరి నారాయణరావు



అక్కినేని అన్నపూర్ణ సమర్పించు

అన్నపూర్ణ స్టూడియోస్

కళ్యాణి

ఈస్ట్మన్ కలర్

నిర్మాత వెంకట్ అక్కినేని

JAGAPATHI

Nandi

ఉత్తరాలు

శ్రీదేవి ముఖచిత్రంతో వెలువడిన ఆగస్టు సంచిక "జ్యోతి" చాలా ఆకర్షణీయంగా వుంది. "మయసభ"లో నేటి నిరుద్యోగి ఎదుర్కొంటున్న సమస్యలను బాగా విశదీకరించారు. అర్ది "విషచక్రం" కూడా బాగుంది. కాని ఆకెళ్ళ సత్యనారాయణమూర్తిగారు (బహుశ రాజమండ్రి వారే అనుకొంటున్నాము) వ్రాసిన "బురఖా" రాజమండ్రి ప్రజలకు చాలా సిగ్గు చేటు తెచ్చే విధముగా వ్రాసారు. అది పూర్తిగా కల్పితముగా వ్రాసిన బాగుండును. కాని మూర్తిగారు వ్రాసిన స్థలములు, పేర్లు ఇచ్చట వున్నవే: ఉదా (గోదావరి స్టేషన్, కోట గుమ్మం, ఈరానీ హోటల్, మసీదు, మసీదు ఎదురుగా ముస్లింల వాచీషాపులు,జోళ్ళషాపులు వగైరా. మనుషుల పేర్లు కూడా ఈ షాపుల్లో పనిచేసే వాళ్ళవే) కాబట్టి చాలామందికి ఈ కథ వాస్తవంగా జరిగిందా అన్న అభిప్రాయము ఏర్పడుతుంది. ఇంకొక విషయము ఏమిటంటే వీర్రాజు, S/o గవర్రాజు కూడా వుండటంవలన కొంతైనా ఈ కథ వాస్తవంగా జరిగి వుంటుందన్న అనుమానం వస్తుంది. కాబట్టి ఇటువంటి రచనలు చేసేటప్పుడుగాని, వేసేటప్పుడుగాని బాగా పరిశీలించి ప్రచురించడము మంచిది. యావత్తు ప్రపంచములో కమ్యూనల్ ఫీలింగ్స్ వచ్చినను, రాజమండ్రి పట్టణములో ఇటువంటివి రావు. ఎందుచేతనంటే మేము యిక్కడ వుంటున్న పద్ధతులు అటువంటివి. ఇక్కడ ముస్లింలు, ముస్లింల కంటే హిందువులతో స్నేహము చేయటానికి ఎక్కువ ప్రత్యేకత చూపుతారు. అల్లే హిందువులు కూడా.

కథలో సబ్జక్టు ముగింపు బాగుగా వున్నప్పటికి మొదట వ్రాసిన స్థలములు, పేర్లు వాస్తవికంగా వున్నందుకు ఈ వుత్తరము వ్రాయవలసి వచ్చింది. ఇకమీదనైనా యిటువంటి అవకతవకలు రాకుండా చూడవలసిందిగా కోరుచున్నాము.

—మహమ్మద్ హసన్‌ఖాన్,
మరియు మిత్రులు.

ఆగస్టు సంచికలో శ్రీ ఇచ్ఛాపురపు రామచంద్రంగారి నవల 'మళ్ళీరాని వయసు' చదివాను. చాలా బాగుంది. మగవాడియొక్క మనస్తత్వాన్ని చక్కగా వ్రాసారు రచయిత. "తన మనసులో ఏముందో తెలియక, తనకేం కావాలో తెలియక, ఎక్కడికి వెళ్ళాలో, ఏమి చేయాలో తెలియక అయోమయమై, ఒకప్పుడు నచ్చిన భార్య ఇప్పుడు నచ్చక ఆమెకు దూరమవుతాడు చక్రపాణి. చివర్లో అరుంధతి (పాత్ర) చేత చెప్పించిన మాటలు అత్యద్భుతంగా వున్నాయి. ప్రతి ఒక్క మాట హృదయం (వుంటే) కదిలించేలా వుంది. అయితే స్త్రీ ఎన్ని పనులలో వున్నా ఎక్కడికి వెళ్ళినా భర్తను మర్చిపో (లే) దు. వేరెవర్ని చూసినా (స్త్రీ) మనసు మారదు. కానీ మగ వాడికి మాత్రం ఇంట్లో భార్యకంటే బయ కనిపించే ఆడదే 'రంభ'లా కనిపిస్తుంది.

తర్వాత అరుణ నిర్ణయం మాత్రం ర్యాన్నే కలగచేసింది. నిజజీవితంలో అ ఇంతవరకు వచ్చాక, చక్రపాణిని పెళ్ళి కోవటానికి వెనుకాడదేమో? ఈ నగ్నసత్యా అరుంధతి చేతనే చెప్పించారు రచయిత.

"రెండో పెళ్ళివాడైనా, మూడో పెళ్ళివాడైనా, ఆడపిల్లలు కాని, వారి తల్లితండ్రుల

నవలల పోటీ

ప్రథమ బహుమతి : రు. 2000-/
ద్వితీయ బహుమతి : రు. 1000-/
తృతీయ బహుమతి : రు. 750-/

పోటీలో పాల్గొను రచయితలు పాటించవలసిన నిబంధనలు

1. నవలలు 'జ్యోతి నవలానుబంధం' సైజులో 128 పేజీలకు మించకుండా 96 పేజీలకు తగ్గకుండా (ముద్రణలో) ఉండాలి.
2. స్వీయరచనలే పంపాలి. అనువాదాలూ, అనుకరణలూ అంగీకరింపబడవు. రచన స్వీయమేనని, అనువాదంగానీ, అనుసరణగానీ కాదని హామీ పత్రం జతపరచాలి.
3. కాగితానికి ఒకేవైపు రాయాలి.
4. రచనలు తిప్పి పంపగోరువారు తగినన్ని పోస్టల్ స్టాంపులు అతికించిన స్వంత చిరునామాగల కవరు జతపరచాలి.
5. **నవలలు మాకు చేరవలసిన ఆఖరుతేది 15 అక్టోబర్, 1979**
6. కలం పేర్లతో రచనలు పంపినా రచయితలు తమ పేర్లనును విధిగా తెలియజేయాలి.
7. రచనలు పంపే కవర్లపై 'నవలలపోటీకి' అని తప్పక రాయాలి.

గమనించండి !

* బహుమతులు పొందని నవలలో ప్రచురణార్హమైన వాటిని జ్యోతిలో సాధారణ ప్రచురణకు ఎన్నుకొనే హక్కు మాకుంటుంది.
* పోటీ నవలలో సాధారణ ప్రచురణకు ఎన్నుకోబడిన నవలలకు రు. 500/- చొప్పున పారితోషికం ఇవ్వబడుతుంది.
* ఎన్నుకోబడిన నవలలు 'జ్యోతి నవలానుబంధం'లో ప్రచురింపబడుతాయి.
* ప్రచురణ సౌలభ్యంకోసం అవసరమైన మేరకు నవలను సంక్షిప్తీకరించే హక్కు మాకుంటుంది.
* పోటీకి సంబంధించి జ్యోతి సంపాదకులదే తుది నిర్ణయంగా ఉంటుంది.

ఈ పోటీలో రచయితలు వైవిధ్యమున్న రచనలతో పాల్గొని సహకరిస్తారని ఆశిస్తున్నాము.

—ఎడిటర్

దీపావళి ప్రత్యేక సంచిక

1979

ఎప్పటిలానే జ్యోతి ఈ సంవత్సరం కూడా తన పాఠకులకు దీపావళి ప్రత్యేక సంచికను సమర్పిస్తుంది.

మీరు మెచ్చే కథలూ, కవితలూ, కార్టూన్లూ, ఇతర ఆకర్షణలతోపాటు ప్రత్యేకాకర్షణగా ఒక పూర్తి నవల (రచన: వాసిరెడ్డి సీతాదేవి) ప్రత్యేక సంచికలో ప్రచురించబడుతుంది.

200 పేజీలకు పైబడిన ఈ ప్రత్యేక సంచిక వెల రూ. 7/– దీపావళికి పది రోజులకు ముందే మీ ముందుకొస్తుంది.

రచయితలకు గమనిక

దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురణార్థం రచనలు (కథలు, కార్టూన్లు, వ్యాసాలూ, గేయాలూ, వ్యంగ్య రచనలూ . ఏవైనాగానీ)

ఆగస్టు నెలాఖరులోగా మాకు చేరేలా పంపగోరుచున్నాము.



GOPAL NUT POWDER WORKS


Prop: DESU BABURAO

AUTHORISED MANUFACTURERS OF TRIVENI NUT POWDER

NIZAMPET — MACHILIPATNAM (A. P.)

Phone : 488

శ్రీశ్రీ నిర్వహించు పదబంధ ప్రహేళిక



ఆధారం సెప్టెంబరు '79

అడ్డం

1. నా భావం ఒకటే.
3. ఈ యింపు సహించలేం.
5. కర్ణుడీగ్గె (ఆర్గురిలో ఇద్దరిచేత)
7. శుంఠకి తండ్రి?
9. పాత వర్ణన.
10. వర్గం.
12. రాయి గీయబడుతుంది.
13. ఒక దేవుడి వాహనం.
15. ఒక దేవుడి ఆయుధం.
16. మాట వినబడుతుంది.
17. నేనంటే 5.
18. K. K. K.
20. బ్రదుకు.
22. ఒకరంగు.
23. ఎక్కడ చుక్కలు? ఎక్కడ సూర్య చంద్రులు?
25. దండయాత్ర తిరుగుబాటు.

27. ఎమర్జెన్సీలో నోళ్ళకు.
29. ఆహారం-గా ఉండాలి.
31. అసత్యం.
32. ఈ కవిత్వం భట్రాజులు చెప్పరు.

నిలువు

1. చెట్టు ఇది కాదు.
2. లేకుంటే.
3. సందడి సమయంలో విభజించేది.
4. పూర్వాశ్రమంలో ఫౌంటెన్ పెన్.
5. పేదేలు విద్వాంసుడు!
6. జలచరం.
7. ఆజ్ఞ.
8. రాలు.
11. వాలు చక్రాయుధం.
14. ఏనుగు లుండేవి?
15. ఆంజనేయస్వామి.
18. శివక్షేత్రము.
19. సినీ మాంతం.
21. పదబంధం.
22. ఇందులో దిగవద్దు.
23. ఈడు చక్రవర్తి.
24. సస్యం.
26. సూదితోనే.
28. సమీపించి.
30. జ్ఞానం.

ఆగస్టు పదబంధ ప్రహేళికకు సమాధానాలు

అడ్డం. 1. కన్యా. 3. ఆమె. 5. ఆలయంలో. 7. కారాగారం. 9. దిశ. 10. ట్రాభసు. 12. వాడి. 13. ముది. 15. పట్లు. 16. విలు. 17. లారీ. 18. ఊటీ. 20. క్షమ. 22. శంక. 23. మజునూ. 25. గరు. 27. పదం పదం. 29. కవిరాజు. 31. పుట్టు. 32. నిలు.

నిలువు. 1. కలశము. 2. న్యాయం. 3. ఆరా. 4. మెగావాట్లు. 5. అది. 6. లోటా. 7. కాసు. 8. రండి. 11. భక్తి. 14. దివిటీ. 15. పరీక్ష. 18. ఊకదంపు. 19. రోజు. 21. మగరాలు. 22. శంప. 23. మదం. 24. నూక. 26. రుజ. 28. వట్టు. 30. విని.

నిబంధనలు గమనించండి!

పదబంధ ప్రహేళిక కొట్టివేతలు, దిద్దుబాట్లూ లేకుండా పూర్తిచేసి ఆగస్టు 25 వ తేదీలోపు మాకు చేరునట్లు పంపండి. తెల్లకాగితం మీద గళ్ళు గీసి పూర్తిచేసి పంపిన ఎంట్రీలు చెల్లవు. ఎంట్రీలు పంపువారు వారి పూర్తి చిరునామా ఎంట్రీపైనే రాసి పంపాలి. ఆల్ కరెక్ట్ ఎంట్రీకి రు. 50/- బహుమతి. ఒకటికి మించి ఆల్ కరెక్ట్ ఎంట్రీలు వొచ్చినప్పుడు బహుమతి సొమ్ము విజేతలకు సమానంగా పంచబడుతుంది. ఆల్‌కరెక్ట్ ఎంట్రీ ఒకటీ రాకపోతే బహుమతి సొమ్ము పై నెల బహుమతి సొమ్ముకు కలిపి అందజేయబడుతుంది.

గతనెల విజేతల వివరాలకు 10వ పేజీ చూడండి.

స్టూడెంట్లకు మాత్రమే!

సరికొత్త (పాత) శీర్షిక
సరిపాత (కొత్త) ఆకర్షణ

విద్యార్థులలో రచనాసక్తిని, శక్తిని ప్రోత్సహించుతూ గతంలో 'చిన్నచిన్న కథ' పేరుతో ఒక శీర్షిక నిర్వహించింది. జ్యోతి పాత సంచికల్లోంచి ఊపిరి పోసుకుని అమాంతం ఆ శీర్షిక ఇప్పుడు తిరిగి వచ్చేసింది!

ఇవి పోటీశీర్షిక. అక్టోబరు 79 సంచిక నుంచీ నెలనెలా ఈ శీర్షిక జ్యోతిలో వుంటుంది. భారతదేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలలకు చెందిన స్టూడెంట్లూ ఇందులో పాల్గొనవచ్చును.

రచనలు పంపువారు తమ పూర్తిపేరూ, చిరునామా, చదువుతున్న తరగతి, కాలేజి చిరునామా రాసిపంపాలి. రచనలు పంపే కవర్లపై 'చిన్నచిన్న కథల పోటీ'కి అని విధిగా రాయాలి.

రచన, జ్యోతిలో రెండు పేజీలకు తగ్గకుండా, మూడు పేజీలకు మించకుండా వుండాలి. అనువాదాలు, అనుసరణలూ లేకుండా స్వంత రచనలే పంపుతూ, ఆ మేరకు ఒక హామీ పత్రాన్ని కూడా జతవెయ్యాలి.

చిన్న కథరూపంలో హాస్య, కరుణ, రౌద్ర, భయానక-మీ ఇష్టం-నవరసాలలో ఏ రసస్ఫూర్తిని కలిగించే రచనైనా పంపవచ్చు. నీరసంగా మాత్రం వుండరాదు

125 రూపాయల బహుమతులు

చిన్నచిన్న కథల పోటీలో ప్రతినెలా రెండు కథలకు మొదటి బహుమతిగా రు. 75/-, రెండవ బహుమతిగా రు. 50/- పారితోషికం ఇవ్వబడుతుంది. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హమైన వాటిని సాధారణ ప్రచురణకు స్వీకరించే హక్కు జ్యోతి కుంటుంది.

ఆగస్టు 1 వ తేదీనుంచీ వచ్చే రచనలకు అక్టోబరు సంచికకోసం పరిశీలిస్తాం. అక్కడ నుంచి అదే పద్ధతిన సెప్టెంబరు 1 వరకూ వచ్చిన రచనలు నవంబరు సంచికకూ . అలా పరిశీలించడం జరుగుతుంది.

కాలేజీ స్టూడెంట్లు తమ రచనాశక్తిని (ఈ సమాసానికి రెండు అర్థాలు— రచనలో శక్తి, రచనలో ఆసక్తి వస్తాయిగావును!) పరీక్షించుకోవడానికి ఇది మంచి అవకాశం. రెండు, మూడు పేజీలు రాయడం కష్టంకాదు గనుక దాదాపు ప్రతివారూ రాయాలని కోరుతున్నాము. అయితే మూడు పేజీలలో ముచ్చటైన కథను రాయడం కష్టం గనుక బహుమతుల నిర్ణయానికి సంబంధించి అంతిమ బాధ్యత మటుకు జ్యోతి సంపాదకులకే వదిలేయాలని మనవి.

మీ కోసం జ్యోతి అందిస్తున్న కొత్త స్లోగన్

నేటి విద్యార్థులే, నేటి రచయితలూ (రచయిత్రులూను)

—ఎడిటర్

పి. యస్: చిన్నచిన్న మార్పులతో ఈ ప్రకటన కూడా ఒకప్పటి జ్యోతిదే!

సీరియల్

ప్రేమసింహాసనం



యద్దనపూడి సులోచనారాణి

11

సుధీర్ కారుదిగి యింట్లోకి అడుగుపెడ్తూనే అర్జెంట్ పని వున్నవాడిలా, 'విమీ! విమీ!' అని పిలిచాడు. హాల్లో ధనుంజయరావుగారు కూర్చుని చుట్ట కాలుస్తున్నాడు ఆయన సుధీర్‌వైపు తీక్షణంగా చూసాడు. ఎందుకోగాని ఆ చూపులు సుధీర్‌లో తెచ్చిపెట్టుకున్న వుత్సాహాన్ని హరింపచేసినాయి! అతని కాళ్ళకి బంధాలు వేసినట్టుగా, అక్కడే ఆగిపోయాడు! అనుకున్నట్టుగా సరాసరి విమల గదిలోకి వెళ్ళిపోలేక పోయాడు. 'విమల ఎక్కడ మామయ్యా,' ఆయనని పలకరించడం తప్పనిసరి అయి నట్టుగా అడిగాడు.

"ఇంట్లో లేదు."

"ఎక్కడికి వెళ్ళింది "

"తెలియదు."

అతను తటపటాయిస్తున్నట్టుగా ఆగాడు. విమల యింట్లోనే వుందని అతనికి నమ్మకంగా అనిపిస్తోంది! కానీ యీయన లేదు అంటున్నాడు! అంటే తనని వెళ్ళి పోమనా! అతను క్షణంసేపు తటపటాయించాడు. అతనికి గిరుక్కున వెనక్కు తిరిగి వెళ్ళిపోవాలని వుంది! కానీ ఆ పని కూడా చేయలేకపోయాడు. తను అలాచేస్తే ఆయన ఆగ్రహం రెట్టింపు అవుతుందని అనిపించింది!

జరిగిన కథ :

తనని బలవంతం చేసిన పొరుగింటి మోహన్‌ను ఆత్మరక్షణార్థం చేతికందిన వస్తువుతో కొట్టింది స్వప్న. మోహన్ మరణించాడు. స్వప్నపై హత్యానేరం మోపబడింది. ఆ షాక్‌తో స్వప్న తల్లి చనిపోయింది. స్వప్న మేనమామ లక్ష్మీరంజనం స్వప్నను కాపాడమని తన శిష్యుడు సుధీర్‌ను కోరాడు. సుధీర్ తన ప్రతిభతో స్వప్నకు శిక్షపడకుండా చేశాడు. స్వప్నకు సీరియస్‌గా వుందన్న కబురు తెలిసి పార్టీనుంచి ఆందోళనగా వెళ్ళాడు సుధీర్. స్వప్నను హాస్పిటల్‌లో చేర్పించాడు. సుధీర్ సహాయం వద్దనుకొనికూడా పొందవలసే వచ్చింది. స్వప్న మేనమామ వెంట వాళ్ళింటికి వెళ్ళింది. మేనమామ భార్య రుసరుసలాడింది స్వప్నని చూసి. మేనమామ భార్య తనకు బలవంతంగా పెళ్ళి ఏర్పాటు చేస్తే తప్పించుకు పారిపోయింది స్వప్న. ఒక డాక్టరు మిత్రుడు ఫోన్ చేస్తే వెళ్ళిన సుధీర్ పెళ్ళిదుస్తుల్లో వున్న స్వప్నను అక్కడ చూసి ఆశ్చర్యపోయాడు. స్వప్నను నర్సు మరియమ్మ ఇంట్లో ఉండే ఏర్పాటు చేశాడు డాక్టరు. స్వప్న కారణంగా తనకిచ్చిన మాట పోగొట్టుకున్నందుకు సుధీర్‌పై కోపగించుకొంది విమల. స్వప్నని ఓదార్చి, పెళ్ళి చేసుకొంటానని చెప్పి, తన కౌగిలిలోకి తీసుకొని ముద్దాడినట్లు కలగన్నాడు సుధీర్. మెలకువ వచ్చినా స్వప్నని తాకిన అనుభూతిని మాత్రం మరువలేక పోయాడు. తల్లి బలవంతాన, విమలకు సారీ చెప్పేందుకు బయలుదేరాడు సుధీర్.

అతని సందిగ్ధతని రూపు మాపుతున్నట్టుగా ఆయనే అన్నాడు.

"నిలబడ్డావేం? కూర్చో!"

సుధీర్ టైమ్ చూసుకున్నాడు.

"ఏమైనా పనివుందా? '

అతను అవునన్నట్టు తలూపాడు.

"అంత పని వున్నవాడివి, ఎందుకు వచ్చావు!" ఆ మాటలో వ్యంగ్యం వుంది.

"విమలని చూసి వెళ్దామని."

"విమల అనే మనిషి వుందని నీకు గుర్తుందన్న మాట!"

"అదేమిటి మామయ్యా!" అతను మాట పూర్తి చేయనేలేదు. ఆయన కస్సుమన్నట్టు చూసాడు. "పదిరోజులనుంచీ నువ్వు దాన్ని ఎంత చిత్రహింస చేస్తున్నావ్ తెలుసా? అది అన్నం తినటంలేదు. నీళ్ళు తాగటంలేదు. ఎందుకురా దాన్ని యింత బాధపెడ్తావు!"

ఆయన తీవ్రతకి అతను తగ్గాడు. "మామయ్యా," ఏదో చెప్పబోయాడు. ఆయన వినిపించుకోలేదు. గట్టిగా అరుస్తున్నట్టుగా అన్నాడు. "దాన్ని సినిమాకి

తీసుకు వెళ్లటానికి వీలులేకపోతే ఆ మాట ముందే చెప్పాల్సింది! నీకు వీలున్నప్పుడే తీసుకు వెళ్లాల్సింది! దాన్ని రమ్మనమని ఎందుకు అన్నావు? ఎందుకు ఆశ పెట్టావు? దాని సంగతి నీకు తెలిసే కావాలనే అలా చేసావు! అది అన్నం తినకపోతే నీకేం బాధ!"

సుధీర్ యిక ఆగ్రహం పట్టలేకపోయాడు. "మామయ్యా! అనుకోకుండా పని వచ్చి వెళ్లాల్సివచ్చింది? నేను కావాలని చేయలేదు!"

"ఏమిటో ఆ పని? ఏమిటా అర్జెంట్ పని? చెప్పు!" ఆయన నిలదీస్తున్నట్టుగా చూసాడు.

క్షణంసేపు, సుధీర్ ఆయనవైపు చూసాడు. ఆ పనేమిటో ఆయన తన నోటి నుంచి చెప్పించాలని చూస్తున్నాడు.

"డాక్టర్‌గారు కబురుచేస్తే వెళ్లాను"

"ఎందుకు? ఏం పనివుందని పిలిచాడు."

సుధీర్ మాట్లాడలేదు.

ఆయన సోఫాలోనుంచి లేచాడు! గదిలో అటు యిటు తిరుగుతూ అన్నాడు. "నువ్వు చేసే ప్రతి పనీ, వేసే ప్రతి అడుగూ నాకు తెలుసురా! నా కళ్లు కప్పగలనని అనుకోకు! నువ్వు అక్కడికి ఎందుకు వెళ్లావో, అక్కడ నీ కోసం ఎవరున్నారో, ఆ పని ఏమిటో నాకు అంతా తెలుసు! నువ్వు ఆ స్వప్న అనే అమ్మాయిని మరియమ్మ దగ్గర వుంచావా లేదా? ఆ అమ్మాయి కోసం నెలసరికి అయే ఖర్చు నువ్వు యిస్తావని మరియమ్మకి చెప్పావా లేదా!"

సుధీర్ నిటారుగా అయాడు.

ధనుంజయరావుగారు అతనివైపు తిరుగుతూ అన్నాడు. "నువ్వు ఒక ఆడపిల్లకి సాయంచేస్తే, భయపడి ఏడ్చే బేలమనిషిని కాను నేను! నువ్వు ఆ స్వప్నకి ఎందుకు సాయం చేసావని కూడా అడగటం లేదు నేను! నే నడిగేది నువ్వు ఎందుకు యీ విషయం మా నుంచి దాస్తున్నావు? దాచాల్సిన అవసరం నీకేమిటి?"

తీక్షణమైన ఆయన చూపుల ధాటికి ఆతను తట్టుకోలేకపోయాడు. క్షణంసేపు అతను తికమకగా చూసాడు. ఆ వెంటనే చూపులు నేలమీదకి వాలినాయి.

"జవాబు చెప్పవేం!"


అతను మాట్లాడలేదు.

"నీ మౌనం నాలో ఎన్ని శంకలు, ఎన్ని భయాలు రేకెత్తిస్తుందో తెలుసా! నువ్వు జవాబు చెప్పలేని విషయమా?"

"ఏం కాదు!" అతను దృఢంగా అన్నాడు.

ధైర్యంగా చూస్తూ చెప్పాడు. "స్వప్న నా క్లయింట్! లక్ష్మీరంజనంగారి

ప్రతి తల్లికీ కావలసింది...



సై-బాన్* లోషన్

సురక్షితమైన, ఫలప్రదమైన పేలమందు. జిడ్డు లేదు. ఆహ్లాదకరమైన సువాసన.

సై బాన్ ఎంతో ఫలప్రదమైనది రాత్రి పూట దీనిని నెమ్మదిగా తలలో రుద్దండి ఉదయానికల్లా చచ్చిన పేలూ, ఈళ్లనూ ఏరి పారేయండి తల దువ్వుకోండి. పేల బాధనే మరచిపోతారు

సై-బాన్‌కు జిడ్డు లేదు


సై బాన్‌లో నూనె లేదు దాని మూలంగా జిడ్డు సమస్యను సమూలంగా నిర్మూలిస్తుంది జిడ్డు లేదు గనుక తలగడలకు మరకలు పడవు బాదరబందీ లేదు సత్వరం వ్యాపిస్తుంది

సైబాన్‌కు ఆహ్లాదకరమైన సువాసన ఉంది

ఇతర పేలమందులలాగా సై బాన్ కంపు కొట్టదు దీనికి ఆహ్లాదకరమైన లవెండరు సువాసన ఉంది రాత్రంతా ఈ సువాసన వెస్తూనే ఉంటుంది

సై-బాన్ సురక్షితం

సై బాన్ లోషన్ జుట్టుకూ, జుట్టు క్రింద చర్మానికీ సురక్షితం సై-బాన్ లోషను ఉపయోగించడం మూలంగా జుట్టు రంగులో మార్పు రాదు, జుట్టు రాలదు కూడా! సహజమే ఇది లెడర్లె నుంచి వస్తోంది ఐదు సంవత్సరాల, పరిశోధనకూ పరీక్షలకూ ఇది ఫలితం ఈ పరీక్షల మూలంగా, ఇది నిస్సంకోచంగా సురక్షితమైనదనీ, ఫలప్రదమైనదనీ రుజువు అయ్యింది అన్ని మందుల దుకాణాలలోనూ దొరుకుతుంది



Lederle

లెడర్లె ఉత్పత్తి

*అమెరికన్ సయనమిడ్ కంపెనీవారి రిజిష్టర్డ్ ట్రేడ్‌మార్కు.

సై-బాన్*

రాత్రికి రాత్రే, పేలనూ ఈళ్లనూ హతమారుస్తుంది.

Sista s-CY-621 R1 Tel/78

మేనకోడలుగా నాకు ఆ అమ్మాయిమీద అభిమానం వుంది! ఆ అమ్మాయికి సాయం చెయ్యాలని అనిపించింది! చేసాను! ఇది మీరంత పెద్ద తప్పుగా భావిస్తారని నేను అనుకోలేదు. మీ రసలు దీనికి ఎందుకింత ప్రాధాన్యత యిచ్చారో కూడా నా కర్థం గావటంలేదు.'' సుధీర్ కూడా కుర్చీలోనుంచి లేచాడు. దృఢనిశ్చయ స్వరంతో చెప్పాడు. "మామయ్యా! నీకు యిదివరకే రెండు మూడుసార్లు చెప్పాను! నువ్వు, అమ్మా నా వ్యక్తిగత జీవితంలో ఎంతయినా కల్పించుకోండి! ఎన్ని హద్దులు అయినా పెట్టండి! భరిస్తాను! కానీ - కానీ - నా వృత్తిలోమాత్రం మీ జోక్యం రవంతకూడా భరించను? ఈ విషయం అమ్మకికూడా చెప్పాను! నీక్కూడా మరోసారి గుర్తు చేస్తున్నాను! స్వప్న నా క్లయింట్! ఆ అమ్మాయికి, నాకు చాతనైన సాయం ఏదయినా వుంటే తప్పకుండా చేస్తాను! మీరు వద్దన్నా మానను! నా ప్రొఫెషన్‌లో మీరు జోక్యం చేసుకుంటే, నేను మొండి తేలుతాను. అంతకంటే మీరేం సాధించ లేరు!''

ఈసారి మాటరాక తికమక పడటం ధనుంజయరావుగారి వంతయింది! సుధీర్ తన గద్దింపుకి భయపడతాడని అనుకున్నాడు! ఆయన మేనల్లుడిని క్షణంసేపు పరీక్షగా చూసాడు.

అతనిలో తొట్రుపాటు లేదు! భయం అసలే లేదు! అయన అతన్ని నిశితంగా పరీక్షించి తలపంకిస్తూ అన్నారు. "ఊ! అయితే స్వప్న నీ ప్రొఫెషన్ అన్నమాట! సరే! నువ్వన్న మాటకి నేనే గౌరవం యిస్తాను! నీ ప్రొఫెషన్ జోలికి మేమెవ్వరం రానే రాము! కానీ ఒకటి మాత్రం బాగా గుర్తుంచుకో! ఈ ప్రొఫెషన్ నీకు రాక ముందు, మేం నీ వాళ్లు అనే వాళ్లం అని బాగా గుర్తుపెట్టుకో! ప్రొఫెషన్! ఇది ఆకాశంలోనుంచి వూడి నీ ఒడిలో పడలేదు! ఈ రోజు నువ్వు ఛాతీ విరుచుకుని నా 'ప్రొఫెషన్' అంటున్నావే! దానికోసం నేను మీ అమ్మా కూడా కష్టపడ్డామని మర్చిపోకు! నా అనేవాడి అండే లేకపోయినట్టయితే, నీది అనే చిల్లిగవ్వ వుండేది కాదు! మీ నాన్న తరపు బంధువులు నిన్ను బికారిని చేసేవాళ్లు! బజార్లలో బూట్లు పాలిష్ చేయటం కూడా చాతకాని మనిషిలా తిరిగేవాడివి! ఊ! ప్రొఫెషన్! అది నేను నీకు యిచ్చిన కానుకరా! ఆ సంగతి కాస్త గుర్తుపెట్టుకుని మసులుకో! అది నువ్వు గుర్తు పెట్టుకుంటే నీకూ, నాకూ, ముఖ్యంగా మీ అమ్మకి చాలా సుఖ శాంతులు వుంటాయి!''

సుధీర్ నిలబడి వింటున్నాడు. అతనికి యీ మాటలు, యీ బెదిరింపులూ కొత్తవేంకాదు! అతని చిన్నప్పటినుంచి అలవాటే! ఈ హెచ్చరికలతో అతని మనసు జీర్ణించిపోయింది! యిలాంట మాటలు ఆయన నోటినుంచి విన్నప్పుడల్లా మనసు పంజరంలో పిట్టలా విలవిలలాడుతుంది! అమ్మ అమాయకత్వంతో తన జీవితాన్ని

పంజరంగా మార్చేసింది. తనకి తాను తలుచుకుంటే, క్షణంలో యీ పంజరంలో వూచలని ఛేధించగలడు! కానీ అమ్మ! ఆవిడ జీవితం మామయ్య మమకారంలో పెనవేసుకుపోయి వుంది! ఆవిడ ఏదయినా భరిస్తుందికాని, అన్నగారితో సంబంధ బాంధవ్యాలు తెగతెంపులు చేసుకోవటం సహించదు.

సుధీర్ గుండెల్లోంచి గాఢమైన నిట్టూర్పు వచ్చింది! మామయ్యతో, రాజీ పడకతప్పదు! కనీసం అమ్మ బ్రతికివున్నన్ని రోజులయినా!

"గుర్తు పెట్టుకుంటాను మామయ్యా! ఎందుకు గుర్తు నేను మర్చిపోయినా, నువ్వు మర్చిపోవుగా. వస్తాను" అంటూ వీధి గుమ్మంవైపు తిరిగాడు

ధనుంజయరావుగారు "ఆగు," అంటూ పిలిచారు.

అతను ఆగాడు.

"అటు వెళ్తావేం! ఇటు లోపలికి వెళ్ళు. విమల లోపల వుంది! నీ కోసం ఎదురుచూస్తోంది!"

సుధీర్ క్షణం ఆగాడు. ఆ తర్వాత లోపలికి వెళ్ళాడు. లోపలికి నడుస్తుంటే అతని కాళ్ళు అయిష్టంగా, బలవంతంగా నడుస్తున్నట్టు అనిపించింది!

విమల లోపల వుంది! మంచంమీద కూర్చొని గోళ్ళకి రంగు వేసుకుంటోంది! అతన్ని చూడగానే ముఖం తిప్పుకుంది! మేనత్త మాత్రం సుధీర్‌ని చూడగానే చాలా సంతోషించింది. "సుధీర్! వచ్చావా! నువ్వు రాకపోవడంవల్ల, యీ పదిరోజులనుంచీ యిల్లు చెడిపోయింది! రా! కూర్చో! వుండు. వంటమనిషిని టిఫిన్ చేయమని చెప్పి వస్తాను" అంటూ వెళ్ళింది.

సుధీర్ గదిలోకి వచ్చాడు! విమల అతని రాకని గమనించనట్టే శ్రద్ధగా, గోళ్ళకి రంగు వేసుకుంటోంది. అతను కుర్చీలాక్కొని విమల మంచం దగ్గరగా కూర్చున్నాడు. "ఈ రంగు నాకేం బాగాలేదు! చాలా డార్క్‌గా వుంది! అది వేసుకుంటే నువ్వు పిల్లిలావుంటావు!"

విమల రోషంగా తలెత్తి చూసింది. సుధీర్ నవ్వాడు. అతని చిరునవ్వు చూడగానే విమల కళ్ళలో కోపం కరిగిపోయింది!

"ఎందుకు వచ్చావు మా యింటికి?" అంది.

"మీ నాన్నకి భయపడి!"

విమల మూతి బిగించి 'ఊ!' అన్నట్టు చూసింది.

"అంతేగానీ, నా కోసం రాలేదన్న మాటేగా!"

"వచ్చేట్టు నువ్వేమైనా చేసావా చెప్పు?"

"నేనేం చెయ్యాలి!"

"ఏదయినా చెయ్యాలి! ఆ పోట్లాడేదేదో నువ్వే పోట్లాడాలి! ఆ బెదిరించేదేదో

నువ్వే బెదిరించాలి!"

"అవన్నీ నాకు రావుగా!"

"అలాటప్పుడు నీ కోసమంటూ ఏదీ జరగదు."

"పోనీ! నాకేది కావాలన్నా మా నాన్నే జరిపిస్తాడుగా! మా అమ్మ అంటుంది! నేను చాలా అదృష్టవంతురాలినట. మా నాన్నలాటి నాన్న ఎవ్వరికీ వుండరుట!"

"అది కరెక్టే!" అతను విమల గదిచూస్తూ అన్నాడు.

విమల గదిలో అడుగుపెట్టిన వారి కెవరికైనా, అది యువతి, పసిపిల్ల మన స్తత్వపు కలయికగా యిట్టే తెలిసిపోతుంది! డ్రెస్సింగ్ టేబిల్ మీదనున్న రకరకాల, అలంకరణ సామగ్రి విమల ఆధునిక యువతిగా అభిరుచిని తెలుపుతాయి! కానీ విమల మంచంమీద దిండుమీద పడివున్న బొమ్మ, అదే గదిలో, అద్దాల బీరువాలో, అందంగా అమర్చిన చిన్న చిన్న బొమ్మలు ఆమె పసిపిల్ల మనస్తత్వాన్ని సూచి స్తాయి! విమలకి బొమ్మలంటే విపరీతమైన పిచ్చి. ఇప్పటికి కూడా జూ తిరగాలన్నా, సర్కస్ చూడాలన్నా అమితంగా ఆనందపడుతుంది!

"ఏం టలా చూస్తున్నావు?" రెట్టించింది.

"నీ గోళ్లరంగు బాగాలేదు. అది చూడలేక దిక్కులు చూస్తున్నాను."

విమలకి కోపం వచ్చింది! కోపం వచ్చిందంటే ఏం చేస్తుందో ఎవ్వరికీ తెలియదు!

ఆ క్షణంలో విమల ఆ రంగు చేతిలోకి ఒంపుకుంది. వెంటనే సుధీర్ మీదపడి అతని బుగ్గలకి, షర్ట్ కి, పాంట్ కి రాసేసింది.

కనుమూసి తెరిచేలోపల అతని తెల్లటిబట్టలు మరకలు అయిపోయినాయి. అతను అప్రతిభుడైనట్టు వాటిని చూసుకోసాగాడు.

ఇంతలో మేనత్త అక్కడికి వచ్చింది!

ఆవిడ కూడా ఒక్క నిముషం, సుధీర్ చెరిగిన తలని, మరకలు అయిన తెల్లటి బట్టల్ని, వాతలు తేలినట్టుగా, రంగు మరకలతో వున్న అతని ముఖంచూసి తెల్లబోయింది.

'సుధీర్ ఏమిటా వేషం?'

ఆ వెంటనే ఫక్కున నవ్వేసింది. విమల కూడా చప్పట్లుకొడుతూ నవ్వే సింది. అతను కూడా నవ్వసాగాడు.

"అమ్మయ్యా! యిప్పుడు నా కోపం పోయింది" అంది విమల.

సుధీర్ నవ్వుతూనే లేచి డ్రెస్సింగ్ టేబిల్ దగ్గరకివెళ్లి తల దువ్వుకోసాగాడు. విమల చేసిన పనికి ఈ రోజున అతనికి కోపం రాలేదు! ఎందుకంటే అతను యీ రోజున విమలని అర్థం చేసుకోగలడు. విమల స్వభావమే అంత. అందుకే నవ్వుతూ తీసుకోగలిగాడు.




నోటి దుర్వాసనను ఆపండి... కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో దంతక్షయాన్ని ఎదుర్కోండి

ప్రతిసారీ భోజనం చేసిన తర్వాత, కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకోండి కోల్గేట్, ప్రపంచమంతటా దంత వైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.

మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన, ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు, దంతక్షయాన్ని నివారించేందుకు [illegible] రుజువయింది.


హాయిగొలిపే, తాజా శ్వాసకోసం, పళ్ళను తెల్లగా రూపొందించేందుకు ప్రపంచంలో ఎక్కువ మంది, మరే ఇతర టూత్‌పేస్ట్ కన్నా ఎక్కువగా కోల్గేట్‌నే కొంటూ ఉంటారు!

కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పనిచేస్తుందంటే:


మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.


కోల్గేట్ యొక్క సాటిలేని [illegible] నురుగు బాగా లోతుకు చేరి హానికరమైన ఆహారపు అణువులను బాక్టీరియాను తొలగిస్తుంది.


ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయం నుండి రక్షణ.



సంపూర్ణ దంత రక్షణకోసం కోల్గేట్ [illegible] టూత్‌బ్రష్‌లను వాడండి. అవి పళ్ళ ఎనామిల్‌ను కాపాడి పళ్ళపైవచ్చే ప్లేక్ బారినుండి రక్షించడంతోపాటు చిగుళ్ళకు రక్షణ సమకూరుస్తాయి. మీ కుటుంబంలోని ప్రతివారికీ అనువుగా 8 రకాలలో దొరుకుతాయి.

ఒక్క దంతవైద్యులు మాత్రమే దీనికన్నా మేలైన దంతరక్షణ సమకూర్చగలరు.

DC.G.64 TL

ఇదే చిన్నప్పుడు అయితే - అతనికి జ్ఞాపకం తళుక్కుమంది. ఒకరోజు అతను కొత్త బట్టలు వేసుకున్నాడు. అవి అతనికి ఎంతగానో నచ్చినాయి. విమలకి చూపించాడు. ఎంత బాగున్నాయి కదూ అన్నాడు మురిపెంగా చూసుకుంటూ.

"ఏం బాగాలేవు," అంది విమల.

"బాగున్నాయి," అన్నాడు తను దృఢంగా. విమల వెంటనే అక్కడున్న సిరాబుడ్డి ఎత్తి అతని బట్టలనిండా పోసేసింది. అతనికి ఎంతో బాగున్న బట్టలు, అతనికి ఆ క్షణంలో అంతులేని ఆనందాన్ని యిస్తున్న ఆ బట్టలు వికృతంగా తయారయినాయి. ఆ రోజు తను విమలని చితకబాదాడు. తర్వాత మామయ్యచేత తన్నులు తిన్నాడు.

సుధీర్ భుజాల కుదింపుతో, ఆ జ్ఞాపకాన్ని వదిలించుకున్నాడు.

"సుధీర్, అమ్మ ఫోన్ చేసింది. ఆమెకూడా యీ పూట యిక్కడకే భోజనానికి వస్తుంది. నువ్వు కూడా యిక్కడే వుండిరా," అంది మేనత్త.

అతను సరేనని తలవూపాడు.

"సారీ బావా. నీ బట్టలు పాడుచేసానా," అంది విమల బాధగా చూస్తూ.

"డోంట్ వర్రీ. బేబీ," అన్నాడతను.

విమలకి నిజంగా చాలా బాధవేసింది. "దీనికి శిక్ష ఏమిటో తెలుసా? నేనే నీకు ఒక మాంచి జత కొనిస్తాను?" అంది. అతను తలవూపాడు. విమల డబ్బుతో ప్రతిదీ తీర్చేయగలనని అనుకుంటుంది.

12

సుధీర్ కారు ఆపి, మరియం యిల్లు వాకబు చేసాడు. "అదుగో, ఆ చివర డాబా." ఆడుకుంటూన్న కుఱ్ఱాడు చూపించాడు. కారు స్టార్ట్ అయి ఆ యింటి ముందుకు వచ్చి ఆగింది.

అతను కారుని ఆనుకుని ఒక్కక్షణం ఆగాడు. మరియం యింటికి అతను రావటం యిదే ప్రథమం. ఆ రోజు స్వప్నని మరియంతో పంపిన తర్వాత, అతను మళ్ళా చూడలేదు. వీలే కాలేదు.

ఈ రోజు టైమ్ దొరికింది. స్వాములవారి పుణ్యమా అని, అమ్మ ఆ భక్తి పూజలతో మునిగిపోయి వుంది. విమల, అత్తయ్య, మామయ్య అందరూ ఆ కార్యక్రమంలోనే వున్నారు. సుధీర్‌కి మొదటినుంచీ, ఆ పూజ పునస్కారాలంటే విముఖత్వమే. అతని దృష్టిలో మనసుకి మించిన దేవాలయం లేనేలేదు. భగవంతుడు అనేవాడుంటే, మన మనసులోకే వుండితీరాలి. అతను ఎక్కడో వున్నాడని వెతుక్కుంటూ వెళ్ళిన వ్యక్తి, యిల్లువదిలి సత్రానికి వెళ్ళినట్టే అవుతుంది.

ఏదయినా, ఈ రోజు మాత్రం స్వాములవారి పుణ్యమా అని అతను ఎక్కడ

తిరిగినా, ఎవరూ పట్టించుకోని తీరిక చిక్కింది.

అతను మరియమ్ యిల్లు వెతుక్కుంటూ వచ్చాడు. ఇల్లు నిశ్శబ్దంగా వుంది! వీధివాకిలి మూసివుంది. అతను వెళ్లి కాలింగ్ బెల్ నొక్కాడు. తను ఆశతో యింత దూరం వచ్చాడు. స్వప్న లేదేమో! మరియమ్‌తో ఎక్కడికైనా వెళ్ళిందేమో! తలుపు తాళంవేసి అయితే లేదు. ఇంట్లో ఎవరో వున్నారు. స్వప్న ఒకవేళ యింట్లోలేదని అంటే, వచ్చేవరకూ కూర్చోవటమా లేక వెళ్లిపోవటమా!

లోపలనుంచి గడియతీసిన ధ్వని వినిపించింది! తలుపులు తెరుచుకున్నాయి! అతను స్వప్నగురించి అడగబోతున్నాడు! ఆమె 'ఎవరు కావాలి?' అనబోతోంది. ఇద్దరూ ఒక్కసారే ఆగిపోయారు!

ఒక్కక్షణం యిద్దరూ మాటరాని మూగత్వంతో బంధితులై పోయారు.

"మరియమ్ లేదా?" తనని తాను సంబాళించుకుంటూ అతనే మొదట అడిగాడు.

స్వప్న లేదన్నట్టు తల తిప్పింది. స్వప్న ద్వారానికి అడ్డంగా కదలలేదు! లోపలకి రమ్మనమని అతన్ని ఆహ్వానించలేదు. అతనికి ఏం చెయ్యాలో తెలియలేదు.

ఆ అమ్మాయి ఆహ్వానించక పోవటం అతనికి నిరాశ కలిగించింది.

"మంచినీళ్లు కావాలి." అన్నాడు.

స్వప్న లోపలికి వెళ్ళింది. అతను లోపలకి వచ్చి కూర్చున్నాడు. అక్కడ కుట్టుమిషన్ వుంది. సగం కుట్టూ ఆపేసినట్టుగా కేప్‌వేసిన శాటీన్ గౌను వుంది. ఆ కేప్స్ ఆ శాటీన్ గౌనుకి ఎంతో మంచి మాచింగ్‌లా చాలా బాగుంది. స్వప్న తిరిగి వచ్చింది। అతనికి మంచినీళ్ళు తెచ్చియిచ్చింది.

"మరియం ఎప్పుడు వస్తుంది?" తీసుకుంటూ అడిగాడు.

"తెలియదు. బంధువుల యింటికి వెళ్లింది."

స్వప్న కాసేపు నిలబడింది. అతను మరే ప్రయత్నం చేయలేదు. అక్కడున్న పుస్తకం తిరగేస్తూ కూర్చున్నాడు.

స్వప్న వెళ్లి మిషన్‌దగ్గర కూర్చుని కుట్టసాగింది।

అతనికి ఎన్నో అడగాలని, ఎంతో మాట్లాడాలని వుంది। కాని, స్వప్న మౌనం అడ్డుగోడలా వుంది

"ఆ రోజునుంచి రావాలని రాలేకపోయాను," అన్నాడు.

స్వప్న విని వూరుకుంది.

"నీకు యిక్కడ వసతిగా వుందా।"

బాగానే వున్నట్టు తల వూపింది.

"నీకు కుట్టటం కూడా వచ్చునా?"

"బాగా రాదు. మరియంకి వచ్చు. ఆమె దగ్గర నేర్చుకుంటున్నాను," కత్తెరతో పింక్ కలర్ లేసు కత్తిరిస్తూ అంది.

"ఎలా కాలక్షేపం అవుతోంది," అడిగాడు.

"పుస్తకాలున్నాయి. దిక్కులేని వాళ్ళకి అవే నేస్తాలు. మిగతా టైమ్ యీ కుట్టటంతోనో, అల్లడంతోనో గడిపేస్తాను." స్వప్న సమాధానాలు తూచి వేసినట్టుగా వున్నాయి. ఎక్కువ తక్కువ రవంత కూడా లేవు.

ఇంతలో ఒక అబ్బాయి వచ్చాడు। అతని చేతినిండా పుస్తకాలున్నాయి.

వాటిని చూడగానే స్వప్న కళ్ళలోకి ఛెంగ్‌న కాంతి ఎగిరివచ్చింది. కుట్టటం గభాల్న ఆపి, లేచివెళ్ళి వాటిల్లోవి ఏరి తీసుకుంది. రెండు మూడు పుస్తకాలవైపు ఆశగా చూసింది। "ఇవి రోజుకి అర్ధరూపాయి అంటున్నావు, వద్దులే।" అంది.

రెండు మూడు తీసుకుని, ఆల్మైరా దగ్గరకివెళ్లి రెండు వారపత్రికలు ఒక మాస పత్రిక తెచ్చియిచ్చింది. 'వీటి డబ్బు రేపు యిచ్చేస్తాను,' అంది.

సుధీర్ కుర్రాడిని అడిగి స్వప్న వద్దన్న పత్రికలు చూసాడు. వాటి ధర మొత్తం 10 రూపాయలు ఇవి నాకు కావాలి అంటూ జేబిలోనుంచి డబ్బు తీసి

యిచ్చేసాడు.

కుర్రాడు వెళ్ళిపోయాడు. సుధీర్ 10 రూపాయలు యిచ్చి మేగ్‌జైన్స్ అటు యిటు తిరగేసి పక్కన పడేస్తూ 'అబ్బా! బోర్! అన్ని మేగజైన్స్ ఒకేరకంగా వున్నాయి' అన్నాడు.

స్వప్న మాట్లాడలేదు.

అతను లేచాడు. స్వప్న కావాలని అతనితో మౌనం అడ్డుగోడగా పెట్టేసిందని అతనికి తెలిసిపోతోంది.

"మరియంతో నేను వచ్చి వెళ్లానని చెప్పు." అన్నాడు.

స్వప్న తల వూపింది.

"నేను వెళ్తాను." అతను లేచాడు.

"ఇవిగో మీ పుస్తకాలు" అతను వదిలేసిన వాటిని తీసి అందించింది. అతను బైటకి వచ్చాడు. "వాటిల్లో చదవాల్సినవేం నాకు కనిపించలేదు." స్వప్న వెనకే వచ్చింది అతను కారు దగ్గరకి వచ్చి, డ్రైవింగ్ సీటులో కూర్చుని కారు స్టార్ట్ చేస్తూ తిరిగి చూసాడు. స్వప్న గుమ్మంలో అలాగే నిలబడి వుంది! ఆ ముఖంలో కారుమబ్బుల్లాటి విషాదఛాయలు నిండి వున్నాయి! పెదవి బిగబట్టి నిలబడింది!


అతనికి హఠాత్తుగా స్వప్న మనసు క్షుణ్ణంగా అర్థమైపోయింది! స్వప్న చెప్పని, చెప్పలేని ఎన్నోమాటలు అతనికి చెప్పినట్లుగా అనిపించింది. అతనికి ఆ క్షణంలో కారుదిగి మళ్లీ వెళ్లాలనిపించింది. కానీ ఇరుగు పొరుగూ యిళ్లవాళ్లు అప్పటికే సుధీర్‌ని, స్వప్నని వింతగా చూస్తున్నారు.

అతను తప్పనిసరిగా కారు స్టార్ట్ చేసాడు.

మర్నాడు అతను బజారులో పుస్తకాల స్టాండ్స్‌మీద కనిపించిన కొత్త పుస్తకాలన్ని కొని, టైపిస్ట్‌చేత స్వప్నకి పంపించాడు. వాటితో ఒక చీటీకూడా కవరులో పెట్టి పంపించాడు. "స్వప్నా! ఎవ్వరూలేని వాళ్లకి పుస్తకాలే నేస్తాలని అన్నావు! నీ కెవ్వరూలేరని ఎప్పుడూ అనుకోకు! నీ కోసం ఎన్ని నేస్తాలు పంపానో చూడు. సుధీర్."

అతనికి జవాబు వచ్చింది. "చదివి జాగ్రత్తగా పంపేస్తాను. థ్యాంక్‌యూ, స్వప్న."

టైపిస్ట్ తెచ్చియిచ్చిన ఆ చీటిని అతను వందసార్లయినా చదివివుంటాడు. ఆ పుస్తకాలు చూడగానే, స్వప్న ముఖం ఎలా వికసిస్తుందో అతనికి తెలుసు. అతనికి చాలా సంతోషంగా అనిపించింది. స్వప్నకి ఎంతో సంతోషం కలిగితే తప్ప అలా వ్రాయదు అనుకున్నాడు. (సశేషం)



మయసభ

పెళ్ళయినప్పుడు ఎంతో మురిసిపోయాడు ముకుందం (ఉరఫ్) నారాయణమూర్తి (ఉరఫ్) ప్రతాపరెడ్డి (కమ్) వీర్రాజు ఎలైస్ సింహాద్రినాయుడు.

అతగాడూ అమ్మడూ కలిసి తెలుగు నవలల్లో కన్పించే జీవితంకోసం వెతుక్కున్నారు; అది బయటికూడా కన్పించలేదు. అంచేత పదే పదే అదే అదే వీక్లీసూ, మన్త్లీసూ చదవడం, అవే అవే స్టోరీసూ చదవడం, పిక్చర్స్ చూడ్డం—ఇలాగా జీవించేసరికి మూడేళ్ళయిపోయింది.

వధువు కాస్తా భార్య అయింది.

ఇల్లాలు చాలాలు అయింది.

స్టోరీస్‌లోలాగా "బాబా? పాపా?" అని ఆ దంపతులిద్దరూ కీచులాడుకో లేదు. సిన్మాల్లో వలె అర్ధరాత్రి లేచి కూచోని ఇరుగు పొరుగు వారి నిద్రలు పాడుచేస్తూ డ్యుయెట్లు కాని సింగిల్సు కాని పాడలేదు

అబ్బాయి పుట్టాడు.

తండ్రికి పుత్రోత్సాహం ఏదో మాదిరిగా వుంది, ప్రభుత్వ పక్షం ఓడిపోయినా తాను ప్రధాని కాలేకపోతినే అనుకుంటున్న ప్రతిపక్ష నాయకుడిలా వుంది.

ఆవిడేమో నిండు జాబిలిలాగా వెల్గుతుండె.

అబ్బాయేమో అందంగా బొద్దుగా వుండె.

అందరూనేమో తన అదృష్టాన్ని పొగడుతుండిరి.

మరి అతడిలో ఎందుకా చింతగింజంత నిరుత్సాహం అని "తెలుగు సాహిత్యంలో మనో విశ్లేషణ" అన్న ఇసుములోంచి డాక్టరేటు-తైలం సాధించిన భగీరథుడి లాటి యత్నం చేయగా 'క్లూ' దొరికింది.

కొడుకు పుట్టడం బాగుందండీ వాడికింకో మూడేళ్ళ తర్వాత నర్సరీ స్కూల్లో లోయర్ కె. జి.లో సీటు సంపాదించాలి కదా అని అట ఆ తండ్రి దిగులు. కొండొకచో దీర్ఘ దర్శిత్వము కూడ దుఃఖ భాజకము గాకుండునే

ఏ నర్సరీలో వేయాలి? ఏ మదర్ని పట్టుకోవాలి? (అమంగళం సూచితం కాదు?) ఎంత డొనేషన్ కట్టుకోవాలి? లేకపోతే మతం మార్చుకుంటే మంచిదా? ఇంగ్లీషు మీడియం దయిన "అవర్ ఫాదర్స్ అండ్ ఏంజల్స్" కాన్వెంటులో సీటు దొరుకునా? దొరికితే తిరుపతి కెళ్ళి తల నీలాలిచ్చేస్తానండీ అంటూ మథనపడుతూనే వున్నాడు తండ్రి. కు. ని. ఉపకరణాలు మరిచినా మరిచాడు కాని కేజి సీటు గురించి ఆలోచించి అస్తవ్యస్తమయిపోని రోజులేదు. కేజీ సీటు గురించిన విచారంతో తొమ్మిది కేజీల బరువుగూడా తగ్గిపోయాడు.

తానే వచ్చింది ఆ సుదినం - దుర్దినం

తన ఒకప్పటి క్లాస్మేటు, ఇప్పటి విద్యా

ఏ. రామసంజీవి

శాఖాధికారి అయిన ప్రభాకరం ఆశీర్వాదం రిక మెండేషన్‌తో మూడొందలు బిల్డింగ్ దొనేషన్ కట్టి "మేఫ్లవర్ వాలీ"లో తమ చిరంజీవిని చేర్పించిన నాటి ఆ తండ్రి ఆనందం, అబ్బ ఎలా వర్ణించడం!

మొదటినెలలో దొనేషన్ కాక, టెర్మ్ జీతం, అదిగాక స్పెషల్ ఫీజులు అదిగాక అమ్యాం బాపతు వందా ఎనభై అయింది.

("దొనేషన్లు పుచ్చుకునే స్కూళ్ళమీద చర్యలు" అని అరుస్తుండే రాజకీయాల జోకర్ల నోదిలేయండి, పాపం!)

పుస్తకాలకు అరవై, నోటు పుస్తకాలకు నూట ఇరవై (అన్నీ పైసలనుకునేరు నాయనా, రూపాయలు లేదా అదేదో టెల్గూ సిన్మాలో మన వుడెన్-హీరో అందుకున్నట్లు "రూపాయీ-రూపాయీ"—లు). యూని ఫారాలు వంద ఇరవై ఎనిమిది, నల్లబూట్లకు నలభై, తెల్ల కాన్వాసు బూట్లకు పద్దెన్మిదీ, రెండు జతల సాక్స్‌కీ ఇరవై, స్కూలు టైకి ఏడున్నర అయింది.

మొత్తమ్మీద అబ్బాయి అందంగా తయారయి బళ్ళోకి వెళ్ళుతుంటే—"ఫరవాలేదు ఎనిమిది వందలయితే నేమి"—అన్పించింది.

వాడు రోజుకో పెన్సిలు పారేసు కొచ్చినప్పుడూ, రబ్బరును కొరికి కొరికి పాడు చేసినప్పుడూ—"నాల్గేళ్ళ కుంకలకు ఈ నోటు పుస్తకాలూ పెన్సిళ్ళూ ఎందుకో పలకా, బలపమూ అయితే హాయిగా వుండేదేమో" అన్పించింది. అపుడపుడూ ఈ సమస్య గురించి తీవ్రంగా ఆలోచించగా, ఆలోచించగా ఈ నోట్పుస్తకాల వాళ్ళూ, పెన్సిళ్ళ వాళ్ళూ, రబ్బర్ల వాళ్ళూ వాళ్ళంతా కలిసి ఒక పేద్ద ఆలిండియా ముఠాగా ఏర్పడి ఈ ఇంగ్లీషు మీడియం స్కూళ్ళు నడపడమూ, సిలబస్సులు పెట్టడమూ, తొంభై పేజీల అచ్చు పుస్తకాన్ని పదకొండు రూపాయలకు అమ్మే ఢిల్లీ వాళ్ళ ప్రచురణలనే పాఠ్య గ్రంథాలుగా నిర్ణయించడం—ఇవన్నీ చేస్తారు గా మోననిపించింది.

ఈ సొదంతా విని ఆ తల్లి పెదవి విరిచింది "మీదంతా చోద్దెమండీ! ఓనమాలకయితే పలకా-పుల్లా కాని, 'బాబా-బ్లాక్‌షీప్'కు అవేం పనికొస్తాయి గాని మీదంతా 'నలభై యేదో'త్పూర్వపు ఆలోచన్లు—" అని తీసి పారేసింది.

ఔను మరి తను 1946 లో ఎసెసెల్సీకి చదివినప్పుడు నెలజీతం అర్రూపాయలే! ఫర్ట్ ఫారం కొచ్చాకగాని పెన్నుపట్టి ఎరగడు మరే! తను కాలంతోబాటు ముందు కెళ్ళకుండా ముప్ఫైయేళ్ళ వెనక్కుండి పోయాడు. మరి ప్రగతి అంటే ఎక్కువ డబ్బుకు తక్కువ చదువు కాబోలు. అన్ని రంగాల్లోలాగే విద్యా రంగంలోనూ ద్రవ్యోల్బణం—అన్నమాట!

లోయర్ కేజిలో వేసిన మూడు నెలలకు హఠాత్తుగా ఒక రోజుదయం చిరంజీవి "డాడీ డాడీ! క్రో!" అన్నాడు.

డాడీ అనబడే ఆ చిరంజీవి తండ్రికి అర్థం కాలేదు.

అవతలేమో వాళ్ళావిడ—అనగా మమ్మీ ముసిముసిగా నవ్వుతోంది.

"క్రో! క్రో!" అన్నాడు మే ఫ్లవర్‌వాలీ లోయర్ కేజీ పూచిన హండ్రెడ్ ఫ్లవర్స్‌లో ఒక్కడయిన ఆ చిరంజీవి.

తెల్లబోయి చూస్తున్న భర్తను చూచి పక పక నవ్వింది ఆ ఇల్లాలు. తన చిన్నారిని ఎత్తుకుని ముద్దాడి సగర్వంగా వివరించింది భర్తకు. "మన రాజా దొర కాకిని చూపిస్తున్నాడండీ మీకు అదిగో ఆ వేపచెట్టు కొమ్మమీద "

"లైంలైటు" సినిమా ఆఖరి సీన్‌లో చార్లి చాప్లిన్‌లా నవ్వాడు తండ్రి. "అరెరె! ఒహ్హో, అదా ఒస్ కాకి అబ్బెబ్బె ఏదీ క్రో మన క్రోయేనా అదెదే! వాటె నైస్ దే!" అని నవ్వేశాడుకాని లోలోపల మాత్రం ఏదోగా వుంది. తన అంతరంగంలోని ఆ సంశయంలాటి చీకటి నిజమా? లేక, లేక ఆ తల్లీ బిడ్డల మొహాలమీద వెయ్యి కాంతు లీనుతున్న సంతోషం నిజమా?

మూడో నెల పరీక్ష తర్వాత ప్రోగ్రెస్ కార్డు పట్టుకొచ్చాడు బాబు.

అన్నిట్లో ఫెయిల్ మార్కు_లే!
ఎర్ర సిరా గీతలే!

"తల్లిదండ్రులు మరింత జాగ్రత్త వహించాలి!" అని హెడ్‌మిస్ట్రెస్ సూచన కూడా రాసి వుంది! ఒళ్ళంతా కారం రాసినట్లయింది. గబగబ వాడి నోట్ బుక్సన్నీ చూశాడు. దాన్నిండా వాడు గెలికిన అక్షరాలున్నాయి. ఆ పదాలనిండా తప్పులున్నాయి. కాని వాటి పక్కనే టీచర్ 'కరెక్ట్' అని గీచిన టిక్ మార్క్_లున్నాయి; ఆవిడ సంతకం వుంది. అదే స్పెల్లింగ్ రాస్తే టెస్ట్‌లో తప్పులయిపోయాయి! తమకు వార్నింగివ్వడానికి నెలకు అరవై రూపాయలు ఫీజు "

"అబ్బాయికి ట్యూషన్ పెట్టించాలండీ!" అంది ఆమె. పుండుమీద కారం చల్లినట్లయింది. శివతాండవం చేశాడు. భౌ భౌ మన్నాడు. కాని చివరకు ఆమె సలహా పాటించాడు. సుహాసిని టీచరు వారానికి మూడు రోజులు ఇంటికొచ్చి ట్యూషన్ చెప్పడానికి సలభై పుచ్చుకుంది.

లోయర్ కె. జి కి ట్యూషన్! ఈ విషయం గురించిబ్రహ్మంగారుగాని,NostraDamus గాని ఎక్కడన్నా చెప్పారా, అన్న జిజ్ఞాస కల్గింది ఆ చిట్టబ్బాయి తండ్రికి!

ఈలోగా హాఫియర్లీ (సారీ) సెకెండ్ టెర్మినలెగ్జామ్స్ వచ్చేశాయి గాని జనరల్ నాలెడ్జి (టొను కేజీ క్లాసుకూ ఒక జ॥ నా॥ పుస్తకం వుంటుంది. అది తెలియనివాడు ఐ. ఏ. ఎస్. తెలుగులో రాయడానికి తప్ప పనికిరాడు) పుస్తకం మాత్రం బజార్లోకి రాలేదు. సుహాసిని టీచరేదో రాసిచ్చింది.

అదేదో బకిరాడు.

"అవర్ ఫాదర్ ఇన్ హెవెన్" చల్లగా చూశాడు; చిట్టి తండ్రికి ఈసారి పాసు మార్కు_లు వచ్చాయి....

"ఇలాగే చదివితే నా తండ్రి ఇంచక్కా_మార్చి పరీక్షల్లో మాంచి మార్కు_లు తెచ్చుకుని పాసయిపోయి అప్పర్ కేజీ కొస్తాడు. వచ్చే జూన్‌కు ఫస్టుస్టాండర్డ్ కొచ్చేస్తాడు—" అని ఊహించుకుని ముచ్చటపడిపోయింది తల్లి.

ఇప్పటికే పది నెలలకు వెయ్యన్ని మూడొందలు దాటింది; అంటే నెలకు మరో ముప్పై! తన జీతం ఎనిమిది వందలు! ఇంకా ఈ సంవత్సరం 'ఫెటే' వుంది! లక్కీ డిప్ వుంది!

ఈ లెక్క_ని వీడు కనీసం బి. య్యే . అవడానికి రాబోయే పదిహేను సంవత్సరాలలో పాతికవేల రూపాయలు అవొచ్చు. ఈలోగా 8+5, 7+6, 10+2, 11+2 అని అమాత్యశేఖరులు కూడికలాట ఆడి విద్యాసౌధాన్ని చిత్తం వచ్చినట్లు పునాదులతో సహా పెళ్ళగిస్తారు. ఈలోగా ఉక్కు_ ఫ్యాక్టరీ, పాల పొడి ఫ్యాక్టరీ, ఆర్టీసీ బస్సులు, ఆస్తిక-నాస్తిక వాదాలు వంటి ఉద్యమాలు వస్తుంటాయి. వాటికన్నిటికీ కలిపి బి. ఏ. లోగా కనీసం రెండేళ్ళు అదనంగా పట్టవచ్చు అస్సలు మన సిలబస్సులోనే వారానికి రెండు పీరియడ్స్ "సమ్మెలకు" అని నిర్దేశించి ఒకటి ముఖ్యమంత్రికి, ఒకటి ప్రతిపక్ష నాయకుడికి అప్పచెబితే .బాగుండి పోనేమో....అస్సలీ చదువులకు పదహారేళ్ళలో పాతికవేలు పోసే కన్న ఆ మొత్తంతో!ఒక కిరాణా కొట్టుపెడితే పద్దెనిమిదో యేడొచ్చేసరికి ఉద్యోగం కోసం ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిల దగ్గర పడిగాపులు గాయక్కర్లేదేమో. అన్నట్లు, తన జీతం ఇంతకన్న త్వరగా పెరిగితేగాని చదువులు చెప్పించలేనేమో. "ప్రాణముల్ రాపుల్ దప్పె, తనువుం దస్సెడి" అన్పించింది. హయ్యో రాతా! ఇంత చేసీ వీడికి వేమన పదంగాని, పోతన పద్యంగానీ రాదే.... కాళిదాసెవడో తెలీదే....

కళ్లు బైర్లు కమ్మినట్లయింది. అతగాడు అర్జంటుగా లేచి వాళ్ళావిడను, అబ్బాయిని తీసుకుని తెలుగు సినిమాకు వెళ్ళిపోయాడు. ఆలోచన చచ్చిపోయింది. ఇంటికొచ్చి హాయిగా నిద్రపోయాడు! □

అంతర్గతం



సుస్మితా రమణమూర్తి

అబ్రహాంతో నాకు పెద్దగా పరిచయంలేదు.

నేను తను మా-ఆఫీసు ట్రక్కులో రోజూ ఆఫీసుకి వెళ్ళి వస్తుండటంవల్ల మా పరిచయం కేవలం ముఖపరిచయమనే చెప్పొచ్చు. మా ట్రక్కులో యాభైమంది కూర్చోడానికి వుండేవి కేవలం రెండంటే రెండు పొడవాటి బెంచీలు మాత్రమే. ఆ రెండు బెంచీలు ఓ పదిమంది కూర్చోడానికి సరిపోతే—మిగతా నలభైమంది గుర్రాల్లా నిల్చుని ప్రతిరోజూ ఆఫీసుకి పదిమైళ్ళు ప్రయాణం చేయాల్సిందే.

ఈ పదిమైళ్ళ దూరానికి 'హమేషా తమాషా' కోసం అబ్రహాంతో ఇంచు మించు

మా ట్రక్కులోని వాళ్ళంతా యేదో ఒక పేచీ పెట్టుకోవడం అలవాటు. ఇలా ఎంతకాలం నుంచి జరుగుతుందో నాకు తెలీదుగాని—నేను చేరిన మూణ్ణెల్ల నుంచి యిలా జరుగుతూనే వుంది. ఈ మధ్య మావాళ్ళు మరీ విపరీతంగా అబ్రహాంని వేపుకు తింటున్నారు.

అబ్రహాం ట్రక్కు ఎక్కేటప్పటికే ఇంచు మించు ప్రతిరోజూ రెండు బెంచీలు నిండి పోతుంటాయ్. మిగతావాళ్ళలా తనూ నిల్చోక తప్పదు. అంతవరకూ ఏ గొడవా వుండని మా ట్రక్కులో అబ్రహాం ఎక్కేం తర్వాతే గొడవ ప్రారంభం అవుతుంది!

అలాగని అబ్రహామే గొడవ చేస్తాడని కాదు. తనను చూడగానే మా వాళ్ళు కాలక్షేపం కోసం గొడవ చేయడం ప్రారంభిస్తారు.

"ఏవిటండోయ్! ఎప్పుడు కొన్నారీ షర్టు?" అంటూ ఒకరు కాలరు పట్టుకుని లాగితే—మరొకరు పేంటు జేబులోకి చిన్న చిన్న రాళ్ళను అతి చాకచక్యంగా జారవిడుస్తారు.

"రేయ్! ఎందుకైనా మంచిది. కాస్త దూరంగా వుండు. లేకుంటే అబ్రహాం జేబు లోంచి రాళ్లు తీసి వాయించేయగలడు." రాళ్ళు వేసిన వ్యక్తి—కాలరు లాగిన వ్యక్తికి నవ్వుతూ చెప్తాడు. దాంతో అబ్రహాం జేబులు తడుముకుని రాళ్ళను తీసి క్రింద పడేస్తే—"ఏవిటండీ! రాళ్ళతో మా కాళ్ళ మీద కొడ్తారు?" ఒకరు కోపంగా విసుక్కుంటారు.

ఈలోగా మరొకరు అతి చనువుగా తన భుజంమీద చిన్నగా కొడతారు. ఎవరు కొట్టిందో తెలీక—"చూడండి! జెంటిల్‌మన్! మీరుకూడా ఇలా బిహేవ్ చేయడం ఏవీ బాగాలేదండీ!" అని ప్రక్కనున్నతనితో తనంటే - ఆ జెంటిల్ మన్ సీరియస్సయిపోయి—

"ఏవిటండీ! ఎవరు కొట్టేరో చూడకుండా మీరిలా నామీద ఫైరవ్వడం ఏవీబాగా లేదండీ!" అంటే—"అబ్బబ్బ! మీరు కొట్టేరనికాదండి. మీ ప్రక్కనుంచే ఎవరో కొట్టినట్లు ఫీలయా నండి! కాస్త మీరు అబ్జర్వ్ చేసి నాతో చెప్పండి" అంటూ ఓ మెట్టు క్రిందికి దిగుతాడు అబ్రహాం.

"ఓయస్! దానికేవీ అభ్యంతరం లేదండీ! కానీ ఓ షరతు! మిమ్మల్ని ఎవరు ఎప్పుడు కొడ్తారో నేను చూసి మీకు చెప్పడానికి నాకు రోజూ కాఫీ, టిఫిన్ ఇప్పించాలి మరి. ఏవంటారు?" నవ్వుతూ అంటాడు తను.

అబ్రహాం మాత్రం అతనివేపు అదోలా చూస్తూ వూరుకుంటాడు.

అప్పుడప్పుడు ట్రక్కు సడన్‌బ్రేకులకి ఒకరి మీద ఒకరు బేలెన్స్ తప్పి పడటం—దొరికిన అవకాశంతో మరింతిదిగా కావాలని మావాళ్ళు అబ్రహాంమీద పడటం—తను విసుక్కోడం; చీకాకు పడటం ఇంచుమించు ప్రతిరోజూ జరుగుతుండే వ్యవహారమే!


ఈ గొడవకి సూత్రధారులు ముఖ్యంగా నాకు తెల్సినంతవరకూ అప్పారావ్, ప్రసాద్‌లనే చెప్పాలి. నేను ట్రక్కు మెంబరైనదగ్గర్నుంచీ వాళ్ళిద్దరినీ జాగ్రత్తగా అబ్జర్వ్ చేస్తూనే వున్నాను. అబ్రహాం దృష్టిలో మాత్రం వాళ్లిద్దరూ చాలా మంచివాళ్లు.

కాని పరోక్షంగా ట్రక్కులోని గొడవంతటికీ కారణం వాళ్ళిద్దరేనని అబ్రహాంకి తెలీదు. కొంతమందిచేత వాళ్ళే అబ్రహాంని గొడవ పట్టిస్తున్నారని అబ్రహాం గ్రహించలేకపోవడం సహజంగా చాలా విచారంగా వుంది నాకు.

మా వాళ్ళు అబ్రహాంమీద చేయి చేసుకోవడంగాని—కొట్టే పరిస్థితికి రావడం గాని చేయకపోయినా—ట్రక్కులో వున్నంత సేపు తనను ఏదో ఒక విధంగా మాటలతో యుద్ధం చేయడం మా వాళ్ళకి ప్రతిరోజూ ఓ మంచి కాలక్షేపంగా మారిపోయింది.

రోజూ పదిమైళ్ళు నిల్చుని అబ్రహాంతో ప్రయాణం చేయడం మావాళ్ళు చాలా ఈజీగా ఫీలవుతున్న విషయం నిజమే అయినా—పాపం అబ్రహాన్ని అంతమందీ కలసి అల్లరి చేస్తుండటం—తనెప్పుడూ వాళ్ళతో క్షణం కూడా ప్రశాంతంగా వుండక గొంతెండిపోయేలా అరుస్తుండటం—నాకు మాత్రం ఏవీ బాగా లేదీ వ్యవహారం.

కానీ నేనొక్కణ్ణి ఏం చేయగలను?



ఇంచుమించు ప్రతిరోజూ నేను కూర్చునే ప్రయాణం చేస్తుంటాను. కారణం—ట్రక్కు బయల్దేరే దగ్గరే మా ఇల్లు. పోనీ అబ్రహాంకి తనే లేచి ప్రతిరోజూ సీటిస్తే?—అన్న ఆలోచన వచ్చి—ఒకటి రెండు రోజులు తనకి సీటిచ్చాను కూడా. దాంతో మా వాళ్ళంతా నన్నదోలా చూడ్డం మొదలెట్టేరు. వాళ్ళ చూపుల్ని తట్టుకోలేక ఆ మరుసటిరోజు నుంచి నేను కూడా అబ్రహాంకి సీటివ్వడం మానేశాను.

"అబ్రహాంగారూ! మీరు క్రిందటి బుధవారం సాయంత్రం ఆరుగంటల పది నిముషాలకి జగదాంబ జంక్షన్‌లో తీసుకున్న పది రూపాయలు యెప్పుడండీ యిస్తారు?" అని ఒకరు సీరియస్‌గా అడిగితే— "మీ దగ్గర నేనెప్పుడండీ తీసుకున్నాను!? ఇంతకాలం మీరు చేస్తున్న గొడవ గ్రహించాను గాని—యిక లాభంలేదు. ఈరోజు పెద్దవాళ్ళతో మీ ఇంటికొచ్చి చెబ్తాను. అప్పుడుగాని మీకు బుద్ధిరాదు" అని అబ్రహాం సీరియస్‌గా అంటాడు.

ఆ వ్యక్తి గొల్లున నవ్వుతూ అంటాడు "ఏఁవిటండోయ్! నా గురించి మా వాళ్ళతో చెబ్తారా!? మా బాగుందే మీ యవ్వారం! అప్పు తీసుకుందిగాక నన్ను జడిపించడం కూడానా!? చెప్పుకోండి. ఇంతకీ ఏం చెబుతారు?"

"ఇప్పుడు చెప్పను. ఆ తర్వాత మీకే తెలుస్తుంది" అబ్రహాం.

"స్సరే! అలాగే కానీయండి" అన్నాడు ఆ వ్యక్తి.

"ఏఁవిటండీ? మీరిలా అబ్రహాన్ని గొడవ చేయడం ఏం బాగాలేదండీ! ఎంతయినా మన తండ్రిలాంటివాడు కదా అబ్రహాం? ఆ మాత్రం గౌరవం లేకుండా మాట్లాడ్డం ఏం బాగుంది. మీరైనా చెప్పండి" ప్రసాద్ పెద్దమనిషి తరహాగా ఆ వ్యక్తిని మందలిస్తాడు.

"అబ్రహాంగారూ! ఈ సారికి ఊరుకోండి. మరోసారి మిమ్మల్నేవైనా గొడవచేస్తే నాదీ పూచి. సరా!" అప్పారావు వారిద్దరిమధ్య సంధి ప్రయత్నం చేస్తాడు.

దాంతో అబ్రహాం మెత్తబడ్డాడు.

* * *

ఈ కథకి అసలు ముగింపే లేదు. ప్రతి రోజూ పునరావృత మయ్యేదే యీ కథ. అబ్రహాంని మా వాళ్ళ బారినుంచి తప్పించా

లన్న ఆలోచన చాలారోజులనుంచి నాకున్నా-ఏం చెయడానికి పాలుపోక వూరుకోసాగేను నేను.

ఓరోజు ఆఫీసు అయింతర్వాత అనుకోకుండా అబ్రహాంని కల్సుకోడానికి తనింటికి వెదుక్కుంటూ వెళ్ళాను.

ఆ యింట్లో కన్పించిన దృశ్యాన్ని చూసి కొన్ని క్షణాలు నన్ను నేనే నమ్మలేకపోయాను.

అబ్రహాం—ప్రసాద్—అప్పారావు కలసి సరదాగా జోకులు వేసుకుంటూ పేకాడుకుంటున్నారు.

నన్ను చూడగానే అబ్రహాం, "ఏఁవిటండీ! మూర్తిగారూ! ఏఁవిటిలా వచ్చారు?" అంటూ కూర్చోడానికి ప్రక్కనున్న కుర్చీని చూపించేడు.

ట్రక్కులో ప్రతిరోజూ అబ్రహాంని ఏడ్పించే ప్రసాద్—అప్పారావులు వీళ్ళేనా? అన్పించింది—నాకా క్షణంలో.

"ఏఁవిటండీ! మూర్తిగారూ! అలా నిల్చుండిపోయారేం? కూర్చోండి. కాస్త కాఫీ కలుపుకొస్తాను" అంటూ అబ్రహాం లేచి ప్రక్కగదిలోకి వెళ్ళబోతుంటే— "మీరెందుకండీ లేవడం? కాఫీ నే కలుపుతాగా!" అంటూ అప్పారావు ప్రక్కగదిలోకి వెళ్ళేడు.

"అయితే మీరు కాఫీ సంగతి చూడండి. నేను టిఫిన్ సంగతి చూస్తాను" అంటూ అబ్రహాం కూడా ప్రక్క గదిలోకి వెళ్ళాడు.

ప్రసాద్ పేకముక్కలు కలుపుతూ, "మూర్తిగారూ! ఓ ఆట వేద్దాం రండి!" అన్నాడు నవ్వుతూ.

"ప్రసాద్‌గారూ! మీరేఁవీ అనుకోనంటే ఓ విషయం అడుగుతాను"

నా మాటలకి తను నవ్వుతూ అన్నాడు: "అలా సందేహిస్తారేఁవండీ! నేనేఁవీ అనుకోన్లెండి. అడగాల్సిందేదో అడగండి. మరేం ఫర్లేదు. బహుశా మీరు అడగాలనుకుంటున్నది మన అబ్రహాం గురించే అనుకుంటాను?"

మళ్ళీ ఆశ్చర్యపోవడం నా వంతే అయింది.

"ఏఁవిటండీ! మీరు అబ్రహాంగారి గురించేనా ఆలోచిస్తున్నారు? ప్రతిరోజూ ప్రతిక్షణం అర్థంపర్థం లేని మాటలతో అబ్రహాంని నానా గొడవ పట్టించే వీళ్ళేనా ఇప్పుడు తనతో ఇంత అన్యోన్యంగానూ—యింత మర్యాదగానూ వుంటున్నారూ? అన్నదే కదూ—మీ సందేహం!" ప్రసాద్ నా ముఖంలోకి చూస్తూ అడిగాడు.


నా మనసులోని మాటని ఇంతిదిగా గ్రహించిన ప్రసాద్ తెలివితేటలకి మరోసారి ఆశ్చర్యపోయాను

"అవునండి!" అన్న భావం ఉట్టిపడేలా తలూపేను.

మళ్ళీ ప్రసాద్ చెప్పడం ప్రారంభించేడు: "చూడండి, మూర్తిగారూ! సుమారు పదినెలల క్రితం ఏ తండ్రికీ యిటువంటి వయస్సులో కలగకూడని బాధ కలిగింది మన అబ్రహాం గార్కి. దాంతో తను మానసికంగా బాగా దెబ్బతిన్నారు. మెంటల్‌గా బాగా డిప్రెస్ అయ్యారు. తన బాధ చెప్పుకోడానికి—కాస్త మనసు తేలికపరచుకోడానికి యిటు బంధువులుగాని—అటు సన్నిహిత మిత్రులుగాని లేకపోవడంతో తనలో తనే కుమిలిపోయారు. అటువంటి పరిస్థితుల్లోనే ఓరోజు సాయంత్రం ముఖం తిరిగి తను మెయిన్ రోడ్డు మధ్య స్పృహ లేకుండా పడిపోవడం జరిగింది. ఆ సమయంలో నేను—మన అప్పారావు ఆ పరిసరాల్లో వుండటంవల్ల వెంటనే—అబ్రహాంని బాగా తెల్సిన డాక్టరు దగ్గరకు తీసుకువెళ్ళాం. అబ్రహాం పరిస్థితిని బాగా స్టడీ చేసింతర్వాత ఆ డాక్టరుగారు మాతో రహస్యం చెప్పినట్లు చెప్పేరు—అబ్రహాంగారు మనోవ్యాధితో చాలా బాధపడుతున్నట్లు—ఇదివరకటి కంటే వారి ఆరోగ్య పరిస్థితి పాడైనట్లూను"

అబ్రహాంకి కలిగిన కష్టం ఏఁవిటో తెల్సుకుందాఁవని ప్రసాద్ మాటల్ని మధ్యలో త్రుంచేస్తూ నా సందేహాన్ని అడిగాను.

"ఓఁ, మీకు అసలు విషయం చెప్పనేలేదు కదూ? అబ్రహాంగారి బాగోగుల్ని చూసుకునేం



దుకు ఎవరూ లేరు—ఒకప్పుడు వారి ఒక్కగా నొక్క కొడుకు తప్ప. ఉద్యోగం కోసం తండ్రిని వదిలి ఓ ఏణ్ణర్థం క్రితం విజయవాడ వెళ్ళిపోయాడు. దురదృష్టవశాత్తు తను అక్కడ బస్ యాక్సిడెంటులో పోవడంతో మన అబ్రహాం ఒంటరివాడైపోయాడు. అప్ప ట్నుంచి వారి పరిస్థితి బాగా దెబ్బతింది."

"ఇంతకీ ఆ డాక్టరు మీతో ఏం చెప్పేరు?'' కుతూహలంగా అడిగాను.

"ఈ వయసులో చెట్టంత కొడుకు పోవడం సామాన్యమైన విషయం కాక పోయినా—పోయినవాళ్ళకోసం ప్రతి క్షణం బాధపడి తన ఆరోగ్యం పాడుచేసుకోవడంవల్ల ప్రయోజనం శూన్యం వనీ—తనొక్కరినీ యెప్పుడూ విడిచిపెట్టక—ఎప్పుడూ గతం గురించిన ఆలోచనలు రాకుండా తన ఆలోచ నల్ని మరోవేపు మరల్చగలిగితే తప్ప తను తిరిగి మామూలు మనిషి కాలేరని చెప్పారు.

అప్పట్నుంచి నేను, ప్రసాద్ ప్రతిక్షణం తనను యేదో ఒక విధంగా 'బిజీ'గా వుంచేం దుకు ప్రయత్నిస్తున్నాం. మా ప్రయత్నం చాలావరకు ఫలించిందని డాక్టర్‌గారే తమ సంతృప్తిని చాలాసార్లు వెల్లడించేరు" ప్రసాద్.

''అంటే మీరు ప్రతి రోజూ ట్రక్కులో?!"

నా మాటలు పూర్తి కాకుండానే ప్రసాద్ సమాధానం చెప్పేడు:

"అవునండీ! ఒక్క ట్రక్కులోనే కాదు. ఆఫీసులో కూడాను. అదృష్టవశాత్తు మేం ముగ్గురం ఒకే సెక్షన్‌వాళ్ళం కావడం—ఒకే వీధిలో వుండటంవల్ల మా ప్రయత్నం బాగా ఫలించిందని చెప్పొచ్చు. మీలా చాలా మందికి మామీద పీకలదాకా కోపం ఈపాటికే వచ్చింవని మాకు తెలియని విషయం కాదు. మనవాళ్ళందరికీ అబ్రహాంగారి పరిస్థితి తెలిస్తే—మనవాళ్ళ సానుభూతి చినుకులవల్ల ప్రతి రోజూ కాకపోయినా—అప్పుడప్పుడైనా గతం గుర్తొచ్చేలా చేయడం మాకు యిష్టం లేకనే వారి పరిస్థితి యెవ్వరికీ తెలియకుండా వుంచాం."

వారి మంచితనానికి ముగ్ధుణ్ణయ్యాను.

ఎదుటి మనిషిని కష్టంలో ఆదుకున్న మంచి మనసుగల మంచి మిత్రులు కన్పించారు నాకు వాళ్ళలో.

ఇంతకాలం వారిని తప్పుగా అర్థం చేసుకున్నందుకు నన్ను నేనే నిందించుకున్నాను.

"మూర్తిగారూ! కాస్త టిఫిన్ తీసుకోండి!" అంటూ అబ్రహాం—

"మూర్తిగారూ! మీకు కాఫీ రెడీ!" అంటూ అప్పారావు వచ్చేరు ప్రక్క గదిలోంచి.

ఆ మర్నాటినుంచీ ప్రసాద్, అప్పారావుల తెర వెనుక నాటకంలో నే కూడా ఓ పాత్ర

రాత్రికి రాత్రి సూరయ్య 'ఆ' పార్టీలోంచి ఈ పార్టీలోకి మారాడు.

సుబ్బయ్య 'ఈ' పార్టీలోంచి ఆ పార్టీలోకి మారాడు.

దేశం వింధ్య పర్వతంలాటి ముక్కుమీద వేలేసుకుంది.

కొందరు పైకి వేటుగా నవ్వుకున్నారు.

మరికొందరు పబ్లిగ్గా నవ్వారు.

"నవ్విపోదురుగాక మా కేటి సిగ్గు మా యిచ్ఛయేగాక మాకేటి వెరపు" అంటూ విడి విడిగా పత్రికా ప్రకటన లిచ్చారు సూరయ్య, సుబ్బయ్య.

దేశం మొత్తంమీద ఈ వార్తవిని నవ్వని



చిరునవ్వని కారణం

ఎమ్వీయల్

వాడు, నవ్వుకోనివాడు, కనీసం పన్నెత్తి మాటాడనివాడు, పెన్నెత్తి ప్రకటన చెయ్యని వాడు సిరిపురంలో సీతాపతి మాత్రమే!

ర్ ర్ ర్

సీతాపతి నవ్వలేదని, అసలు మాటాడ లేదనీ విన్న దేశం మళ్ళా వేసుకోటం ఎందు కని ముక్కున వేసుకున్న వేలు తియ్యటం మానేసింది.

సీతాపతి అంటే ఎవరు?

ఎన్నికల్లో తొలి అక్షరంలాంటివాడు, రాజ కీయాల్లో గుణింతంలాంటివాడు. ఎప్పుడూ నవ్వుతూ పేలుతూ యిళర్ల మీద టపాకాయలు పేల్చుతూ దేశంలో సిరిపురానికో గుర్తింపు తెచ్చిన మనిషి.

తెలుగుదేశంలో సినిమా బావుందో లేదో తెలుసుకోవాలంటే మొదటి రోజున మా వూరొస్తే చాలునని బందరు, తెనాలి, ఏలూరు, తణుకు వాళ్ళు అనుకున్నట్టే-రాజకీయ-పరిణా మాలు తెలుసుకోటానికి మా సీతాపతి దగ్గర కొస్తే చాలు అనుకుంటారు సిరిపురం వాళ్ళు.

ఎన్నికలొస్తే, దీపావళికి పిల్లలు సంబర పడినట్టు, పూనకం పట్టినట్టు అయిపోతాడు సీతాపతి.

తారాజువ్వల్లాటి వాగ్దానాలు
మతాబాల్లాటి మొహాలు
చిచ్చుబుడ్లలాటి చిరునవ్వులు
విష్ణుచక్రాల్లాటి కళ్ళు
భూచక్రాల్లాటి కాళ్ళు
సిమటపాకాయల్లాటి చెణుకులు

ఎలెక్ట్రిక్ తాటాకు టపాసుల్లాటి ఎత్తి పొడు పులు—

నీళ్ళ పళ్ళెంలో మతాబా పువ్వుల్లాటి పలకరింపులు—

ఓహో! "ఏమానందం బేమానందము-
ఏమానందం బిలాతలంబున."

అలాటి సీతాపతి పార్టీల్లో వచ్చిన కీలక మార్పుపట్ల ప్రకటించిన వైఖరికి కారణం వారుకి, వూరికి, తాలూకాకి, జిల్లాకి, రాష్ట్రానికి దేశానికేకాక సీతాపతి యింట్లో వాళ్ళకూడా అంతుపట్టలేదు.

* * *

"రాత్రి తిన్న అన్నం అరిగివుండదు సీతా పతి బావకి" అన్నాడు సమితి ప్రెసిడెంటు.

"అబ్బే! పొద్దుట తరవాణి ఆవకాయ ముక్క కూడా సుబ్బరంగా తిన్నారన్నయ్యగారూ'' అంది సీతమ్మగారు.

"ఆడపిల్ల పెళ్ళికెదిగిందని దిగులుట్టిందేమో'' ఓ బడిపంతులు నిట్టూర్చాడు.

"ఎప్పుడో అనుకున్న మేనరికమేగా'' అన్నాడు సీతాపతి బావగారు.


"అబ్బాయి మెడికల్ సీటుగురించి బెంగేమో'' అన్నాడొక పైరవీ.

"అబ్బే! డొనేషనూ వగైరా సెటిల్మెంటయిపోయి పెద్దెత్తున సమ్మందాలొస్తుంటే'' అంది సీతాపతి తోబుట్టువు.

"అసలాయనకి సీతాపతీ అని పెళ్ళాం పేరుతో పిలిపించుకోటం యిష్టంలేదేమోనండీ'' అన్నాడు ఊరుగూరినించి పరామర్శకి వచ్చిన ఓ పెళ్ళాం చాటు మొగుడు.

"బలేవారే! అసలలా పిలవకపోతే వారు చిన్నబుచ్చుకునేవారు'' కరణం కొట్టిపారేశాడు.

ఊళ్ళో చెలరేగిన ఈ చిచ్చు రేగి రేగి దేశమంతా వ్యాపించటంతో సిరిపురం చల్లారని అగ్నిగుండమైంది.



సీతాపతి గంభీరమైన చూపు, ఆ ముఖం దుర్నిరీక్ష్యంగా తయారయ్యాయి. తొలిరోజునే సీతమ్మగారు ఆంజనేయుడు గుడికెళ్ళి పూజ చేయించి తెచ్చిన కుంకం సీతాపతి నుదుట రూపాయంత అద్దటంతో ముఖం వీరాంజనేయ స్వరూపంలా మారింది. దానికి ఆయన ఎత్తు పళ్ళు, బిగించేసిన మూతి మరి కాస్త దోహదం చేశాయి.

వచ్చేపోయేవాళ్ళ పరామర్శలకి, చూపులకి వీలుగా వీధి వరండాలో ఓ కుర్చీవేసి సీతాపతిని కూచోబెట్టారు. తొలిరోజున ఎదురుగావచ్చి దణ్ణాలు పెట్టినవాళ్ళు మలిరోజున కాస్త పక్కకి తొలగి, దూరంగా జరిగి సాష్టాంగ పడ్డారు. మూడోరోజున కొబ్బరికాయలు పగిలి, కర్పూరాలు వెలిగాయి. అయిదోరోజు ఒకరిద్దరికి జ్వరాలువచ్చి ముగ్గురు నలుగురికి తగ్గాయి. ఆదేరోజున గవరయ్యకి పూనకం వచ్చింద. ఈ వార్తలు గాలికన్నా వేగంగా దిగంతాలకి ప్రవహించాయి.

"దివి తాలూకాలో రొండో వార్షికోత్సవం జరుపుకోబోతున్నా కూడా అక్కడ బాధితు

లకు వసతులు కల్పించకపోవటమే సీతాపతి గారి బాధలకు కారణం" అని టింకా పత్రిక ప్రకటించింది.

"వారి బాధంతా మొన్నటి నెల్లూరు, ప్రకాశం ప్రాంతాల బాధితులకోసమే" అని ఉంకో పత్రిక నిరసించింది.

"అగ్నిప్రమాదలవల్ల కలుగుతున్న నష్టానికి వారి గుండె కరిగి పాషాణమైపోయింది" ఇంకో పత్రిక ఢంకా కొట్టింది.

"అవేవీకాదు. సీతాపతిగారికి కడుపులో గుల్మం" అన్నాడొక దీర్ఘరోగి.

పత్రికల్లో రాతలు గోడలమీద గీతలుగా మారాయి. అవి గోడలుదాటి కోటలపై జెండా లయ్యాయి. ఎవరికి వారు తమ నీడలో తమ వునికిని సమర్థించుకోటానికి, మరొకరి నీడ తాలూకు కాళ్ళు పట్టుకుని కిందికి తోసేందుకు ముఖాముఖి, వ్యాసావాసి, కవితా కవితి తల పడ్డారు.

"ఇందరికి సాయం చేస్తానని ఎం జి ఆర్ మాట తప్పాడు."

"అదేంకాదు, అర్స్ తెచ్చుకున్న పంటి నొప్పి."

"మీ మొహం ఆంధ్రలో అసమ్మతి వర్గ పరాజయం."

"తమ బొంద! సీతాపతిగారెప్పుడూ అధికార పక్షమే! ముఖ్యమంత్రిగారి సంప్రదాయ సిద్ధ షష్టిపూర్తి వుత్సవాలమీద నిందలే వారికి బాధాకరంగా పరిణమించి వుంటాయి."

రాజకీయంలో వినవచ్చిన ఈ రణగొణ ధ్వనులు యితర రంగాలకు విస్తరించాయి.

"విద్యారంగంలో వస్తామని భయపెడుతున్న మార్పులే వారిని చింతాక్రాంతుణ్ణి చేశాయి."

"నెల నెలా జీతాలొస్తే (పైగా డైరెక్టుగా) లెక్చరర్లు పాడయిపోయి పాఠాలు చెప్పరన్న దిగులే వారిని కుంగదీసింది."

"కళాప్రపూర్ణ రాలేదని సీతాపతిని బెంగెట్టుకోవద్దని చెప్పండి. పై పంటల టయానికి నే సాయంగా దగ్గరుండిప్పిస్తాను" ఓ మోతుబరి తెగించి కణూరంపించాడు.

"అగ్రనటుల సినిమాల పరాజయ పరంపరే సీతాపతిగారి మానసికాందోళనకు ప్రధాన కారణం" అని ప్రకటించాయి కొన్ని అభిమాన సంఘాలు.

"మీ ఏదం! వాసరలు నిసిలాము చూరదు. ఆనిదించీ వాడు రాస కీరపాణి. మిత్రశాకాసు రితగ తోమడమే వారి మూలానికి విచారణ కారణం" అంటూ అచ్చు తప్పుల పత్రిక ఓ పేజీ సవరణలతో ప్రకటించింది.

* * *

అయిదోరోజుకి లాబీ వర్గాలనించి పెస్థాయి వార్తలు వెలువడ్డాయి. ముఖ్యమంత్రిగారు ఈసారి శృంగేరీ పీఠానికి వెళ్ళటం మానేసి సిరిపురం వచ్చి సీతాపతిగారిని సందర్శించాలనుకున్నారని, కానీ తుఫాను ప్రాంతాల సహాయానికి తక్షణ చర్యల నిర్వహణకోసం ఆగిపోయారనీ కొందరన్నారు. ఇందిరాగాంధీ తంజావూరు ఎన్నికల విషయం జ్యోతిష్కుణ్ణే గాక సీతాపతిగారిని కూడా సంప్రదించాలనుకొందని ఇంకా కొందరన్నారు.

"పై మాటలు మేము నమ్మటలేదు. మేము మొన్ననే చెప్పినట్లు రాజ్‌నారాయణ్‌గారి మౌనమే సీతాపతిగారి సీరియస్‌నెస్‌కి కారణమని మేం భావించటమేకాక విశ్వసిస్తున్నాము. పైగా సీతాపతిగారు గంభీర ముద్ర దాల్చిన రోజు 'శని'వారం కావటంవల్ల ఈ శనివారానికి ఆంధ్రదేశంలో విపత్తులకి ఏదో సంబంధం వుందన్న మా అనుమానం బలపడటానికి ఆస్కారం కనబడుతోంది" ఓ పత్రిక సంపాదకీయం రాసింది.

"రాజ్‌నారాయణ్‌గారి మౌనంకాదు, వినోబాగారి ప్రసంగమే వారి బాధాతప్త హృదయ వేదనకు కారణం" ఘరో పత్రిక తొలిపేజీలో పెద్దక్షరాలతో రాసింది.

"ఆ రెండూకాదు. ఏ దేశమూ వెళ్ళకుండా వాజ్‌పాయ్ వూళ్ళోనే వుండిపోటం సీతాపతికి హృదయ శల్యమైంది."

"ఒకానొక కండక్టరు ఒకానొక గౌరవ అసెంబ్లీ సభ్యుడికి ఒకానొక రోజున బస్సులో సీటివ్వకుండా అగౌరవ పరచడమే సీతాపతిగారి కన్నీటికి కారణం."

"గోవధ"

"కిరసనాయిలు"

"రైల్వే బోనసు"

"జె.పి."

"కృపలానీ"

"గ్రామోద్యోగ ఖాదీ భాండార్"

"పేపర్లవుట్"

"రేడియో నాటకాలు"

"అకాడెమీ బహుమతులు"

"మద్రాసులో సారా"

"సారాల్జంగ్ మ్యూజియమ్"

"యష్జీ "

ఈ రణన్నినాదాల తాకిడికి భూనభోంతరాళాలు అదరగా, రేడియోలు, టీవీలు పగలగా, పత్రికల అచ్చులు చెదరగా ఒక కేక ఆది మానవుడి తొలి పిలుపులాగా వినిపించింది.

"సైలెన్స్"

తెలుగు మాస్టరు వేసిన ఆ కేకకి అంతా నిశ్శబ్ద రత్నాకరమై నిశ్చలంగా నిలిచిపోయింది.

"మీ శార్ధం! మీ పిండాకూడు. దొమ్మరాస్కెల్స్! ఏవిట్రా ఆ గోల! ఓ పక్క ఆ సీతాపతిగాడు భోరు భోరున ఏడుస్తుంటే మీరూ మీ దిక్కుమాలిన ప్రకటనలూ-జడ్డి వెధవల్లారా! స్టాండప్పాన్ది బెంచెస్! అసలెందుకు సీతాపతి అలా అయిపోయాడు అవటా అని ఒక్కడు ఒక్కడు నెక్స్ట్, నెక్స్ట్! నెక్స్ట్ ఒక్కడు ఆలోచించాడూ! ఎబ్బే లేదు. ఓ బడ బడ వాగుడు. అసల్సంగతి నే చెప్తావినండి


"ఈ సీతాపతిగాడు—వీడు నా స్టూడెంటే! పుట్టినప్పుడు వేలెడుండేవాడు. పెరిగాడు సంతోషం నాకన్నా పేరు తెచ్చుకున్నాడు యింకా సంతోషం. మరి అలాటి వాడిమీద రాస్తే మంచి కథ, ఒరిజినల్ కథ రాయాలి గాని, వీడు పదిహేనేళ్ళక్రితం వాడెవడూ .. ముళ్ళపూడి వెంకటరవణ రాసిన 'రావనరసు కథ' కాపీ కొడతాడూ వీడు.ఎంత దారుణం .. మరందుకే సీతాపతిగారు విచలించిపోయారు, విచారగ్రస్తులైపోయారు, విద్రావణ హృదయుడైపోయాడు. అయ్యా అదీ విషయం. సిడౌన్స్."

మనవి మాటలు:

సారీ పాఠకులూ! నేను రావనరసు కథ అనుకరించానన్నమాట నిజమేగాని కాపీ కొట్టలేదు. మా మాస్టారీ విషయం చెప్పినా వినిపించుకోని శివతాండవం చెయ్యటంతో నేన్నోర్మూసుకున్నాను. ఇంతకీ సీతాపతి నోరు మూసుకుని గంభీరంగా కూచున్న కారణం చెప్పేసి కథ ముగిస్తాను.

సీతాపతి ఎన్నికల్లో తన అభ్యర్థి గెలిచాక చాలా ఆశలు పెట్టుకున్నాడు. అమ్మాయి పెళ్ళి, అబ్బాయి మెడికల్ సీటు, భూసంస్కరణల్లో తేడాలు అన్నీ సర్దుబాటయిపోతాయనుకున్నాడు. కాని తన అభ్యర్థి రాత్రికి రాత్రి గీత దాటిపోవటంతో మాట పడిపోయింది. అసింటావున్న అపొజిషన్ వాడు యిటు జరగటంతో సీతాపతిగారి పళ్ళు కదిలిపోయి గిట్ట కరుచుకుపోయాయి. దాంతో పడిపోయినమాట పైకి రాలేకపోయింది. అంతే సంగతులు చిత్తగించవలెను.

మనసు చెప్పిన కథ



కొల్లూరి రవీంద్ర - త్రివిక్రమ్

ఆ ఇంటి పైభాగానికున్న కిటికీ అద్దం——


చత్వారం కళ్ళజోడులా 'వైపర్' చెడిపోయిన కారుగ్లాస్‌లా, వాననీళ్ళకు తడుస్తూ, మసగ్గా వుంది

బయట——

మెరుపులు చీకటితో యుద్ధం చేస్తూ, మధ్య మధ్య సింహగర్జన చేస్తున్నాయ్ చీకటి గాయాలనుండీ స్రవిస్తున్న శ్వేతరుధిరంలా—— జోరున వాన "ఈ సృష్టినంతా జలమయంచేసి గానీ శాంతించను" అనే ఆవేశం నిండిన వాన.

అచ్యుతరావ్ చేతి గడియారం చూసుకున్నాడు

టిక్కు–టిక్కు– మంటూ మెల్లగా కదులుతున్న ముళ్ళు——ఎనిమిది గంటల కాలాన్ని చూపే ప్రయత్నంలో వున్నాయి కసిగా పిడికిలితో అరచేతిమీద గ్రుద్దుకున్నాడు



ఖచ్చితంగా ఎనిమిదింటికి తను అరవింద ఇంట్లో వుంటానని మాట ఇచ్చాడు.

కానీ—వాన వాన వాన.

అరవింద ఇల్లు మూడు మైళ్ళ దూరానే వున్నా, ఆ క్షణంలో అదే మూడు యోజనాల్లా అనిపిస్తోంది.

అస్థిమితంగా పచార్లు చేశాడు.

టేబుల్ మీద అందమైన ఫ్రేములో, అరవింద నవ్వు మరింత అందంగా వుంది.

పక్కనే ఫ్లవర్ వాజ్‌లో అందమైన ప్లాస్టిక్ పూలు.

ఒక్క క్షణం ఆగిపోయేడు.

అరవింద .

ప్లాస్టిక్ పూలు .

ఈ రెంటి మధ్యా ఏదో అవినాభావ సంబంధం కన్పించింది. అరవింద అసలు పేరు అది కాదు!

ఆమె అందాన్ని రెట్టింపు చేసుకోవటానికి వాడే ఖరీదైన 'కాస్మోటిక్స్' లాగే, పేరుకూడా అలంకరించుకున్నదే.

ఆ అలంకారం చేసింది తనే.

ఆమె ఎప్పటికీ పసివాడని దేవలోకపు పారిజాతంలా కన్పిస్తుంది కానీ, నిజానికి యిహలోకపు ప్లాస్టిక్ పువ్వే!

అది 'జెన్యుయినిటీ' కాదు.

భ్రమే!

కానీ—మనిషికి ఒక్కొక్కమాటు భ్రమల ద్వారా కలిగే థ్రిల్ వాస్తవంలో కలగదు అందుకే

తేలిగ్గా మనిషిని భ్రమల్లోకి లాక్కువెళ్ళ గల మత్తు పదార్థాల్ని ఆశ్రయించటం!

అచ్యుతరావ్‌కి నవ్వొచ్చింది.

'యస్—తనకిప్పుడు కావాల్సింది రియాలిటీ కాదు భ్రమ! ఫాంటసీ పసిపిల్లలకేకాదు, ఒక్కొక్కమాటు ఆ రీతో అలమటించే పెద్ద వాళ్ళకి రిలీఫిస్తుందేమో!'

'ఐ వాంట్ మెంటల్ రిలీఫ్'—

అంతరంగంలోంచి గొంతు చించుకుని నిశ్శబ్దంగా అరిచాడు.

"ఐ వాంట్ రిలీఫ్ "—ఈమాటు పైకే అనేశాడు.

ఎదురుగా బీరువాలోంచి 'బ్లాక్ నైట్' నవ్వుతూ "అయామ్ హియర్ ఫర్ యూ " అన్నాడు స్వాగతిస్తూ.

మరుక్షణం అతని చేతులు 'బ్లాక్ నైట్' గొంతు పుచ్చుకున్నాయి.

మిగతా క్షణాల్లో — 'బ్లాక్ నైట్' అతని అంతర్లోకాల్ని వెతుకుతూ సునాయాసంగా,

మంచుమీద బంతిలా జారిపోయాడు.

ధమనుల్ని చేరుకుని, ఎక్కడో ఊర్ధ్వంగా కూర్చున్న వున్నతమైన విచక్షణమీదకి దండెత్తి అక్కడున్న తెల్లని వెలుగుమీద చీకటి విర జిమ్మి నల్లని దేహంతో వికటాట్టహాసం చేశాడు.

అచ్యుతరావ్‌కి అప్పుడు కాస్త శాంతనిపిం చింది.

మెదడులోని అలజడి, ఆందోళన శాంతించి, శరీరం బరువు తగ్గినట్లనిపించింది.

ఇప్పుడు మళ్ళీ గాజు కిటికీలోంచి బయటకి చూశాడు.

వాన అతనికి భయం కలిగించలేదు.

"ఐ కెన్ గో నౌ" అనుకుంటూ, హేంగర్ నుండీ 'రెయిన్ కోట్' తీసుకున్నాడు.

మరి కొద్ది నిముషాల్లో అతను వీధిలో నడుస్తున్నాడు.

నిజానికి అతనొక్కడే ఆ సమయంలో వీధిలో నడుస్తున్నాడు. రోడ్డుమీద దీపాలు వెలగటం లేదు.

చీకటిలోంచే వెళ్తున్నాడు.

నెత్తిమీద 'క్యాప్' గాలికి ఎగిరిపోయేలా వుంది. గట్టిగా అదుముకుని 'హుక్‌రోప్'ని గడ్డం క్రిందకి లాగేడు.

జల్లుతో మొహం తడిసిపోతూ, మత్తుని వదలగొడుతోంది.

వెంట కొద్దిగా 'బ్లాక్‌నైట్'ని తెచ్చుకో నందుకు తనని తాను నిందించుకున్నాడు.

రోడ్డుమీద అరంగుళాల ఎత్తున నీళ్ళు ప్రవ హిస్తూ, బూట్లని తడిపేస్తూ చికాకు కల్గిస్తు న్నాయ్.

"ఈ జోరున కురిసే వానలో స్కూటరేం కదుల్తుంది? యింకా నయం తెచ్చాను కాదు "

అంతలో నీళ్ళు చిమ్ముకుంటూ, దెయ్యం కళ్ళులాంటి దీపాల్తో కళ్ళు చెదరగొడ్తూ వెళ్ళిందో కారు.

"నాట్ ఈవెన్ ఏ టాక్సీ " గట్టిగా విసు క్కున్నాడు.

"మూడు మైళ్ళు—మై గుడ్ హెవెన్స్! నేనేమయినా సోల్జర్‌నా మైళ్ళకొద్దీ నడవటా నికి... " నడుస్తూనే అనుకున్నాడు.

అరవింద విసుగ్గా గడియారం చూసుకుం టుందేమో

"టైమ్ ఈజ్ టైమ్. "

అతని అడుగులు పీటికి ఎదురీదుతూ, వేగంగా గమ్యం చేరేందుకు తపిస్తున్నాయ్.

○ ○ ○

అరవింద తపనగా వీధిలోకి చూస్తోంది. కిటికీలోంచి కన్పిస్తున్న బజారువీధి, వీధిలా లేదు.

రాత్రికి తలస్నానం చేయిస్తున్న వానలో - విడిపోయిన నల్లటి జడపాయలా వుంది, వీధి !

"ఈరోజు అచ్యుతం రాడా?" ఈ ప్రశ్న ముల్లులా మనసుని గుచ్చుతోంది. ఆ మన సులో మరి కొన్ని ముళ్ళు గుచ్చుకుంటు న్నాయ్

"నీకి జన్మకి పెళ్ళిగీత లేదా? నువ్వసలు పుట్టింది ఆడపుట్టుకేనా? నేను మనశ్శాంతిగా చావటం కూడా నీకిష్టంలేదా? ఎందుకు నా కడుపున పుట్టావ్? ఎ జన్మలో చేసిన పాపమో నువ్వు?"

—ఇంత వాడిగల ముళ్ళు గుచ్చగలిగింది ఒక్క కన్నతల్లే!

తల్లి ఉత్తరం వస్తేనే అరవిందకి అంప శయ్యమీద వెన్నువాల్చిన ట్లనిపిస్తుంది.

'తన ఊపిరితోబాటు నా ఊపిరి కూడా పోతేగానీ అమ్మకి మనశ్శాంతి లేదు.'


నిట్టూర్చింది అరవింద.

పెళ్ళి—పెళ్ళి—పెళ్ళి!

బలిపశువులా నాన్నచేత నానా హింసలుపడ్డ తల్లికెలా బుద్ధిలేదో—తనని గూడా బలిపశు వుగా మారమని శపిస్తోంది.

అమ్మ ఆజ్ఞానుసారం పెళ్ళి చేసుకున్న పెద్దక్క జీవితం గురించి కడవలకొద్ది కన్నీళ్లు కుమ్మరించే అమ్మ తనని కూడా ఆ పంకి లంలో, ఆ వూబిలో మునిగి చచ్చి పొమ్మం

(వి) చిత్ర విజ్ఞానం



ఫిన్‌లాండులోని చర్చిల ముందు బిచ్చగాళ్ళ కొయ్యబొమ్మ లున్నాయి! ప్రతి కొయ్య బొమ్మకి ఓ చిన్న రంధ్రం వుంది. చర్చికి వెళ్ళే వాళ్ళు యీ రంధ్రంలో చిల్లర డబ్బులు వడే స్తారు. ఈ విధంగా పోగయిన డబ్బు బీదసాద లకు, అనాథ శరణాలయాలకు అక్కడ ఉప యోగపడుతున్నది.

కొయ్య హుండిలలో నిధులు సేకరించడం రోమన్ కాథలిక్కులు పదహారవ శతాబ్దానికి పూర్వమే ప్రారంభించారట! ఐతే మన దేశం లోని దేవాలయాల ముందు కనబడే హుండీలు ఏ కాలం నాటివో మనకి తెలియదు!

టుంది.

తన ఊహలూ, ఉద్దేశ్యాలూ తోటి ఆడ దానికి సానుభూతి కలిగిస్తాయేమో నన్న భ్రమతో మనసు విప్పితే—గాలి మనిషని గేలి చేశారు. వాళ్ళు నీతిగల ఆడవాళ్ళట పిటీ!

ఎంత మోసగాడు అయినా మగవాడే నయం !

మగవాడు చెయ్యగలిగిన పెద్ద మోసం పెళ్ళితో ఆరంభమౌతుంది. 'పెళ్ళి' అను తాడు లేకపోతే, మంత్రగాడి చేతిలో 'మాయ దండం' లేనట్లే!

అందుకే తను అవివాహితగా ఉండి పోతుంది. అదే తన నిర్ణయం!

అంటే అర్థం యోగినికాదు.

భోగినీ కాదు.

తనకు నచ్చిన ఒక్క వ్యక్తినే నమ్ముకుని జీవనయాత్ర సాగిస్తుంది. ఆ వ్యక్తే అచ్యుతం!

అచ్యుతం తనని పూర్తిగా అర్థం చేసుకున్నా నన్నాడు.

చేసుకున్నాడనే నమ్మకంతో తన జీవితం లోకి అతన్నాహ్వానించింది.

వాట్ హాపెండ్?

అచ్యుతం యీ వానకి బద్ధకించాడా?

ఈ రాత్రికి రాడా??

○ ○ ○

హోరున గాలి మనిషిని ఊపేస్తోంది.

ముందుకి వెళ్ళాలని చేసే ప్రయత్నాన్ని పరిహసిస్తూ పడదోస్తోంది.

బంగాళాఖాతం గుండె మళ్ళీ బ్రద్దలయిం దేమో!

సముద్రుడి కడుపు చీల్చుకుని తుఫాను పుట్టిందేమో. ఈ గాలీ, వానా చూస్తూంటే అచ్యుతానికి అలాగే అన్పిస్తోంది.

'ఈరోజు అరవింద యింటికి చేరుకో గలనా' అనుకున్నాడు దిగులుగా.

చీకటి అతని దిగులుని వెయ్యిరెట్లు పెంచి భయంగా మార్చేసింది.

ఈ ఎలక్ట్రిక్ దీపాలు గాలికి విరుచుకు మీద పడతాయేమో హఠాత్తుగా కరెంటు తీగెలు తెగి మెడకి పాశాల్లా చుట్టుకుని ప్రాణం తీస్తా యేమో

అది మామూలు రాత్రిలా లేదు.

రుద్రుడు సంచరించే అర్ధరాత్రిలా, ప్రళ

యానికి నాందిగీతాలు కటువుగా పలుకుతున్న ప్రకృతిలా వుంది.

పోను, పోను అచ్యుతం గుండె బలహీన మౌతోంది.

కాళ్ళు నీరసపడుతున్నాయ్

అలాగే శక్తి కూడదీసుకు నడుస్తున్నాడు.

○ ○ ○

"అచ్యుతం ఎప్పుడూ నీకే కట్టుబడి ఉంటా డనుకోకు ఈ సంఘంలో అతనికో స్థానం వుంది. దాన్ని నిలబెట్టుకునే తాపత్రయంలో మరో ఆడదాన్ని పెళ్ళి చేసుకుంటే నువ్వే మౌతావ్?"—ఆత్మ ఎదురుతిరిగింది. అరవింద తాపీగా జవాబిచ్చింది—

"ఏమీ కాను! ఎంత వాన కురిస్తే కొండ కరుగుతుంది? నా నిర్ణయాలు పూలు కాదు వాడిపోవటానికి మంచుముద్దలు కాదు కరిగి పోవటానిక కఠిన శిలలతో నిండిన కొండలు నా ఊహలే వాటి శిఖరాలు."

అంతరాత్మ పరిహాసంగా నవ్వింది.

"పిడుగు తాకినా, మెరుపు వళ్ళు విరుచు కున్నా, మబ్బు కన్నీరు కార్చినా, మొదట ఒడి పడేది శిఖరమే!"

తలుపు తడుతున్న శబ్దం ఊహల్ని చెదర గొట్టేసింది.

గబగబ వెళ్ళి తలుపులు తీసింది, అరవింద.

వానదేవుడిలా, మంచుయతిలా, నీళ్ళోడు తున్న బట్టలతో నిలబడి వున్నాడు అచ్యుతం!

ఆమె నిజంగానే అరవింద అయిందా క్షణంలో?

○ ○ ○

"మనలాంటి వాళ్ళు లోకంలో ఎవరన్నా వుంటారంటావా?" అచ్యుతం మాటలకి అర వింద నవ్వి—"మనలాంటి వాళ్ళం మనమే!" అంది.

"నువ్వా మాట అంటావని తెలుసు నాకు.. నువ్వు అపార్థం చేసుకోనంటే ఒక విషయం చెప్పదల్చుకున్నాను" అచ్యుతం ఆగేడు.

"పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నావ్ కదూ?" సీరియస్‌గా అడిగింది.

అచ్యుతం క్షణం మౌనంగావుండి అన్నాడు

"నీది మామూలు ఋద్రకాదు ఇన్స్పైర్ చెయ్యాల్సిన ఋద్ర"

తను అంతరాత్మ ముందు ఓడిపోయినందుకు బాధనిపించింది అరవిందకి. అంతరాత్మ 'ఇన్స ల్టింగ్'గా నవ్వుతోందిప్పుడు.

"నేను బాగా ఆలోచించుకున్నాక యీ నిర్ణ యానికి వచ్చాను అరూ! ప్లీజ్ అండర్‌స్టాండ్ మీ నీలో అందం తక్కువని కాదు యూ ఆరే డామ్‌సెల్ నీ దగ్గర నాకు సుఖం లేక కాదు. ఐ కెన్ బెట్ ఫరిట్. కానీ, వానలో గొడుగు లేకుండానూ, చుర్రుమన్పించే ఎండలో చెప్పులు లేకుండానూ వెళ్ళటం ఎలాంటిదో - మనచుట్టూ సొసైటీని నిర్లక్ష్యం చెయ్యటం అలాంటిది! ఇది నిన్ను వంచించటానికీ, ఆత్మని వంచించుకోవడానికీ చెప్పటం లేదు. జీవితం నీకు తెలీదనికాదు. మనిద్దరికీ తెలీనివి తెల్సుకుందామనే యీ బాధంతా—

"నేను యీ ప్రపంచంలో కొచ్చి ఏంచేశానని ప్రశ్నించుకుంటే"

"స్టాపిట్ అచ్యుతం! నువ్వు నాకు నచ్చజెప్పే వ్యర్థప్రయత్నం చెయ్యక్కర్లా. నేను నిన్ను ఒక్కటే ప్రశ్న వేస్తాను. జవాబు చెప్పు"

"యస్" అన్నాడు అచ్యుతం సిద్ధమై.

"నీకు మనం ఏకమైన మొదటి రోజు గుర్తుందా?"

అచ్యుతం గతంలోకి తొంగిచూస్తూ— 'ఉంది' అందామని అనలేకపోయేడు. కళ్ళ ముందుదృశ్యకావ్యంలా గతం పరిభ్రమించింది.

చీకటి వెలుగుల మధ్య—మొగలిపువ్వులా నిలబడ్డ అరవింద మాటలు—మెల్లగా మినుకు మినుకుమంటూ కనుపాపల్ని ముద్దాడే నక్షత్ర కాంతుల్లా, మనసు తలుపుల్ని మృదువుగా తడుతున్నాయ్.

నిజమే!

అరవింద్ర మొగలిపువ్వులాంటి మనస్తత్వం గలదే!

అప్పట్లో ఆమె మాటలకి తన పూర్తి మద్దత్తు యిచ్చాడు. ఆమె భావాలని అర్థంచేసు కున్నా నన్నాడు. జీవితాంతం ఆమెతోటే అను బంధాన్ని తెంచుకోనని మనస్ఫూర్తిగా మాటి

చ్చాడు.

ఇవన్నీ చెయ్యకపోయి వుంటే — తనకు మొగలి రేకల ముళ్ళే గుచ్చుకుని వుండేవి. కమ్మని పరిమళ భరిత జీవితం అందేదికాదు

నిజానికి — యీ క్షణంలో సైతం తను అరవిందకిచ్చిన ప్రతి మాటా, ప్రతి అక్షరం ఆచరణ తప్పకుండా నిలబెట్టుకోవాలనే గట్టి నిర్ణయంతో వున్నాడు.

అరవింద తన మాదిరే అందరూ వుండా లనుకోవటం ఏం సబబు?

"నీ కిష్టమైతే మనం పెళ్ళి చేసుకుందాం"- అనటం ఆమెని గాయపరుస్తుంది. తనక్కూడా అరవిందని భార్యగాకంటే ప్రేయసిగా, ఊహా సుందరిలా, ఆమెతోటి అనుభవం—వెన్నెల రాత్రి స్వప్నంలా, వన్నె తరక్కుండా, పరిమళం వీడకుండా శాశ్వతంగా వుండాలని కోరిక!

ఆమె భార్యగా మారిపోతే — తక్షణం అవన్నీ అదృశ్యమైపోతాయి.

జీవితం 'రొటీను' చక్రంలో యిరుక్కుపోతుంది. అనుభూతి అనుభవంగా మారితే 'థ్రిల్' చచ్చిపోతుంది. కాబట్టి — అరవింద ప్రేయసిగానే వుండిపోవాలి

ఇది ఒక్కరి స్వార్థం కాదు.

అరవింద స్వార్థమూ చేరి వుంది గనుక 'వంచన' అన్పించుకోదు.

తను ఎందుకు పెళ్ళాడ దలచిందీ అరవిందకి నచ్చేలా, మెచ్చేలా చెప్పటం చాతకాలేదు.

తన మనసులో ఏముందో చెప్పటానికి, భాషకి శక్తి చాలటం లేదు.

తనకి ఒక భార్య కావాలి!

ఎందుక్కావాలో చెప్పడానికి ముందు తన యింటి పరిస్థితి చెప్పాలి—

తను అనాధ కాదు!

అయినవాళ్ళకు దూరంగా, హైద్రాబాదు నగరంలో పెద్ద వుద్యోగమే వెలగబెడుతున్న తనకు ఆర్థిక బాధలేమీ లేవు.

ఉన్నదల్లా వెనక బాధలు

ఆ బాధలు ప్రధానంగా — పెళ్ళికెదిగిన చెల్లెళ్ళకి సంబంధించినవి. ఎప్పుడు ఊరెళ్ళినా తల్లీ, తండ్రీ వత్తిడిచేసినా, వేడికోళ్ళు చేసినా చెల్లెళ్ళకి మొగుళ్ళని వెతకమనే! (అక్కడికి నన్నట్లు!)

చెల్లెళ్ళుకూడా తనమీదెంతో నమ్మకంతో ఆశ నింపుకున్న కళ్ళతో, మూగభావాలన్నీ మూక ఉమ్మడిగా కళ్ళతోటే చెప్పేవాళ్ళు.

అప్పుడు ఆ క్షణంలో అరవింద గుర్తుకు వచ్చి—వెన్నులోంచి చలి పుట్టుకొచ్చేది మంచు తుఫానులో చిక్కుకుపోయినట్లూ, ఊబిలోకి దిగిపోతున్నట్లూ అనుభూతి మనసుని ఆక్రమించుకునేది.

అరవిందతో తను జీవితాంతం అవివాహితుడుగా వుండటమే జరిగితే-చెల్లెళ్ళ భవిష్యత్తు నిస్సందేహంగా భయంకరమైపోతుంది. ఎలా- అనే ప్రశ్న తెలివి తక్కువది!

'చివరకి వాళ్ళుకూడా అరవిందలైపోతారేమో!' ననే భయం నోరు తెరిచిన మొసలిలా మీద కెగబ్రాకుతోంది.

"నో నో ఐ కాంట్ డేర్ డూ దట్.."

పరిష్కారం!! పెళ్ళి—ఒక్కటే!

అయితే ఆ పిల్లకి అరవిందకున్నంత అందం వుండకూడదు. ఉంటే—తను అరవిందకిచ్చిన మాట తప్పినవాడుకావచ్చు. అది తనకిష్టంలేదు.

అందుకే అనాకారి అయితే మంచిది!

'కులమింటి కోతి'—యస్ అంతే!

"అరవిందా! అర్థం చేసుకోవూ!"—మనసులోని భావాలు ఆమె మనసులోకి జార్చి, అర్థించాడు అచ్యుతం.

అరవింద అంతా ఓపిగ్గా వింది.

అచ్యుతం చెల్లెళ్ళు తనలా అయిపోకూడదన్న ధ్వనీ గ్రహించింది.


అందుకు విచారించలేదు.

అచ్యుతం చుట్టూ వున్న పరిస్థితులు తన చుట్టూ లేవు. తన పెళ్ళితో అమ్మకి మనశ్శాంతి కలగటం మినహా మరో ప్రయోజనం లేదు. ఇప్పుడు పెళ్ళిగురించి తను ఆలోచించటం శవానికి వైద్యం చెయ్యటం లాంటిది.

తప్పూ, ఒప్పూ ఆలోచించే సమయం, అవసరం తనకి లేవు—రావు!

ముళ్ళో, రాళ్ళో, పూలో — యీ దారిలో యింత దూరం ధైర్యంగా నడిచిన పాదాలు, పిరికిగా వెనక్కి నడిచే ప్రసక్తే లేదు!

సీరియల్



శేఖరం పైకి వచ్చేసరికి అరుణ గదిలోంచి మాటలూ—నవ్వులూ వినిపిస్తున్నాయి. మొదట ఎవరా అనుకున్నాడు. అతని గదిలోకి వెళ్ళాలంటే అరుణ గదిముందునించే వెళ్ళాలి.

మీరానీ జ్యోతినీ అక్కడ చూసేసరికి శేఖరం మనసు కుతకుతలాడిపోయింది. శేఖరాన్ని వాళ్ళు ముగ్గురూ చూడలేదు.

అతనికి ఉదయంనించీ ఒంట్లో బాగుండలేదు. ఇప్పుడు మరీ తలపోటు భరించలేకుండా వుంది. అరుణని టీ పెట్టమని ఏదేనా మందు వేసుకుందామని ఇంటికొచ్చేడతను. మీరాని జ్యోతినీ ఇక్కడ చూసేసరికి అతనికి విపరీతంగా కోపం వచ్చింది. వాళ్ళిద్దరినీ చూస్తూనే అతనికి కంపరం పుట్టసాగింది.

"ఛీ! ఛీ! బరితెగించిన ఆడరాక్షసులు. వీళ్ళిలా దాపురించేరు, అరుణకి! కొన్నాళ్ళు ఈ స్నేహాలు ఇలాగే సాగితే అరుణని కూడా వాళ్ళలా మార్చేస్తారు ఎంతకయినా సమర్ధులు వాళ్ళు! అరుణ ఎవరేమనుకొంటారోనని భయపడుతుంది."

అతను కుర్చీలో కూర్చుని కణతలు నొక్కుకున్నాడు.

పక్కగదిలోంచి నవ్వులూ మాటలూ వినిపిస్తూనే వున్నాయి.

ఇంట్లో అంత నిశ్శబ్దగా వుండే అరుణేనా ఈ అరుణ అనిపించేట్టుగా వుంది. కాస్సేపు పడుకుందామని ఇంటికి వచ్చిన శేఖరానికి క్షణంకూడా వుండలేననిపించింది. మళ్ళీ వెంటనే బయటికి వెళ్ళిపోయాడు

అలా బయటకి వెళ్ళిన శేఖరం దాదాపు గంటకావస్తుండగా ఇంటికొచ్చేడు. కుసుమ పని మనిషిమీద కాబోలు ట్టిగా కేకలేస్తోంది. అరుణకూడా అక్కడే వుంది.

"ఆ యమ్మనడుగమ్మ చెప్పేనో లేదో!" అంటోంది అరుణని చేత్తో చూపిస్తూ.

శేఖరం పైకి వెళ్ళిపోయాడు.

'వాళ్ళు వెళ్ళిపోయారు కావును. అందుకే ఇల్లు ఇంత నిశ్శబ్దంగా వుంది' అనుకున్నాడు. అరుణ ఎప్పుడొస్తుందా అరుణతో ఎప్పుడు దెబ్బలాడుదామా అని ఎదురుచూస్తూ కూర్చున్నాడు శేఖరం.

శేఖరం వచ్చిన పదినిముషాలకి అరుణ టీ తీసుకుని శేఖరం గదిలోకి వచ్చింది. అతను కుర్చీలో వెనక్కి జార్లబడి కళ్ళు మూసుకున్నాడు.

"అన్నయ్యా! టీ తీసుకో" అంది అరుణ.

శేఖరం వులికిపడ్డట్టుగా కళ్ళు తెరిచాడు. అరుణ కళ్ళల్లోకి సూటిగా చూశాడు.

అరుణ ముఖం ఎప్పుడూ అమాయకంగానే కనపడుతుంది.

ఆ అమాయికమైన ముఖంలో అన్నగారిపట్ల అనురాగం ఆప్యాయత—వాటితో సమానంగా వినయ విధేయతలు కూడా వుంటాయి.

అలాంటి చెల్లెల్ని ఆ అన్నగారు ఏమనగలడు.

అరుణకేసి చూస్తూ తనేమీ అనలేడు. కాస్త కష్టమైనా ముందు అరుణ మనసు బాధపడినా అరుణని మందలించాలనుకున్నాడు శేఖరం.

శేఖరం ముఖం పక్కకి తిప్పేసుకుంటూ అన్నాడు "అక్కర్లేదు పట్టుకెళ్ళు."

అరుణ తెల్లబోయింది.

"అదేమిటి? కాస్సేపయినాక తీసుకుంటావా?" అంది.

"అక్కర్లేదు తీసుకెళ్ళు? బయట తీసుకుని వచ్చేన్లే!" విసుగ్గా అన్నాడు.

అన్నగారి ఆ కోపానికీ విసుక్కి కారణం అరుణకి ఎంత ఆలోచించినా అర్ధంకాలేదు. టీ కప్పు టేబుల్‌మీద పెట్టి అన్నగారి దగ్గరగా వస్తూ అంది. "అలా వున్నావేం అన్నయ్యా! ఒంట్లో బాగుండలేదా?"

"నే నెలా వుంటే నీకేఁ! నీకేమన్నా మంచీ చెడ్డా తెలుస్తోందా? నీకీ మధ్య స్నేహా లెక్కువయినాయి" కస్సుమన్నాడు శేఖరం.

ఆ కేకలకి—కోపానికి తెల్లబోయింది అరుణ. కళ్ళల్లో నీళ్ళు తిరగబోయాయి. అతి ప్రయత్నంమీద నిగ్రహించుకుంటూ అంది "ఇప్పుడు నేనేం చేశాను?"

"ఇందాక నేను వచ్చి వెళ్ళేను తెలుసా?"

"ఉహూఁ," అన్నట్టు తల అడ్డంగా వూపింది అరుణ.

"నీకెలా తెలుస్తుంది! ఒంట్లో బాగుండక కాస్సేపు పడుకుందామని వచ్చేను అప్పుడు ఇల్లు ఇల్లులా వుందా! మాలపల్లి—అడ్డమైన వాళ్ళనీ ఇంటికి రానిస్తే ఎలా వుంటుంది? వాళ్ళు ఆడపిల్లలా!—బరితెగించిన "

అరుణ చప్పున శేఖరం నోరు మూసేసింది చేత్తో.

"అవతల మీరా వుంది" అంది. అరుణకి తల కొట్టేసినట్టుగా వుంది. అవతల మీరా వుందని వినపడతాయనే సిగ్గూ, బాధా కలిగి అన్నగారిమీద ఎన్నడూ రానంత కోపాన్ని కలగజేసినాయి.

మీరా వుందనేసరికి శేఖరం తెల్లబోయాడు. కాని అది క్షణికమే! 'వుంటే వుంది. వింటే వింటుంది. మరీ మంచిది. ఏమాత్రం సిగ్గూ అభిమానం వున్నా మళ్ళా మొహం చూపించదు' అనుకున్నాడు.

అతనికి మెరుపులాంటి ఆలోచన కలిగింది. ఆ వెంటనే అతను బయటికి వెళ్ళిపోయాడు.

* * * *

మీరా వచ్చి బస్సు స్టాండులో నిలబడింది.

వీధి లైట్లు అప్పుడే వెలిగినాయి.

బస్టాండుకి పది గజాల దూరంలో కిళ్ళీ బడ్డీ వుంది.

అక్కడే కాస్త పక్కగా శేఖరం మీరా రాకకి ఎదురుచూస్తూ నిలబడ్డాడు!

మీరా ముఖం రోషంతో అవమానంతో ఎర్రగా కంది వుంది.

శేఖరం విసిరిన ప్రతీ మాటా మీరా గుండెల్లో శూలంలా దిగబడింది. 'బరితెగించిన వాళ్ళట! తను పెద్ద బుద్ధిమంతుడైనట్లు. తనవల్ల ఏ తప్పూ లేనప్పుడు జ్యోతికి గట్టిగా బుద్ధి చెప్పచ్చుగా! పెళ్ళి కొడుకులా వాళ్ళింటికి వెళ్తూనే వుంటాడు ఆఁ, అంతా నటన! ఆ సంగతి తను అరుణకి చెప్తుందేమో అన్నగారికి వాళ్ళకి తెలుస్తుందని భయం! అందుకే తనకేసి అలా మిర్రి మిర్రి చూస్తాడు. అసలు తను అరుణకి చెప్పాల్సింది. జలుబు వొదుల్చు. వాళ్ళ గొడవలు తన కెందుకని వూరుకొంటే మహా ఎగిరి పడ్తున్నాడు.'

అరుణ ఎదురుగా నవ్వుతూ వుండడానికి మీరా చాలా శక్తిని కూడదీసుకోవాల్సి వచ్చింది. అసలే అరుణ బాధపడుతోంది అన్నగారి మాటలు తనకి వినపడ్డాయేమోనని. అసలు ఏడ్చి వుంటుంది. కళ్ళూ, ముక్కూ ఎర్రగా వున్నాయి. అన్నగారు వెళ్ళిన కాస్సేపటికి కాని తన దగ్గరకి రాలేదు. అయినా అరుణేం చేసింది? అలా అరుస్తే రావటం మానేస్తాననుకొంటున్నాడేమో! ఇతగాడికి భయపడాల్సిన అవసరం తనకేం లేదు. తనేం చేసిందని ఇతగాడికి భయపడాలి

"ఇదిగో—చూడండీ!"

వులిక్కిపడింది మీరా. ఎవరా అని చూసి, తొట్రుపడి వెంటనే సర్దుకుంది.

శేఖరం చూపులు పదునుగా వున్నాయి.

మీరా మొహం తిప్పేసుకుంది.



"మిమ్మల్నే! మీరెంత ప్రయత్నించినా అరుణ మీ మురాలో జేరదు" అన్నాడా కఠినంగా.

అతనికి జవాబు చెప్పాల్సిందేం లేదన్నట్లుగా మీరా మాట్లాడలేదు.

అతనో అడుగు ముందుకి వేసి మరింత కఠినంగా అన్నాడు, "మీకు వినిపిస్తోందా? అరుణ మీతో స్నేహం చేయడం నేను హర్షించను. అరుణ మాటగా నేను చెప్తున్నాను—అందుకని."

"అందుకని?" రోషంగా హేళనగా కస్సుమన్నట్టు అంది మీరా.

"మీరు మా ఇంటికి రావద్దు."

"అరుణ చెప్తే అలాగే మానేస్తాను" చాలా నిర్లక్ష్యంగా అంది మీరా.

"అరుణ బదులు నేను చెప్తున్నాను-అరుణ చెప్పదు" కస్సుమన్నట్లుగా అన్నాడు శేఖరం.

"అయితే లాభంలేదు."

"ఎందుకు లేదూ? ఎలా వుండదో నేనూ చూస్తాను" ఆవేశంగా అన్నాడు శేఖరం.

శేఖరం అలా ఆవేశపడుతోంటే మీరాకి చాలా హాయిగా వినోదంగా వుంది. మీరా ముఖంలో రోషం కాస్త సడలి కసితో కూడిన చిరునవ్వు చోటు చేసుకుంది.

దూరంగా బస్సు వస్తోంది.

శేఖరంకేసి తిరిగింది.

"ఎందుకు లేదా! అరుణ నా ఆరో ప్రాణం. అరుణ రావద్దని చెప్పదు—చెప్పినా నేను నమ్మను" అలా అని అప్పుడే ఆగిన బస్సులో—బస్సు కాస్త ఎదరకి వెళ్ళి ఆగటంతో పరుగు లాటి నడకతో వెళ్ళి ఎక్కింది.

శేఖరం గుప్పెళ్ళు ఆవేశంతో బిగుసుకున్నాయి. జడ వూపుకుంటూ గబగబా నడిచి వెళ్తున్న మీరాని మింగేటట్టు చూడ్డం మినహా ఏం చెయ్యలేకపోయాడు.

బస్సు వెళ్ళిపోయింది.

"ఆ జడ సగానికి కత్తిరించేస్తే—సగం పొగరు, గర్వం తగ్గును."

అంత కోపంలోనూ తన ఆలోచనకి తనే నవ్వుకున్నాడు.

*   *   *   *

రాఘవరెడ్డి వస్తానని రాసినప్రకారం రాలేదు.

అతను ఎందుకు రాలేదా అని శేఖరం అనుకోసాగాడు. ఎందుకు రాలేదో వుత్తరం వస్తుంది కదా. రెండు రోజులు చూసి తనే వెడితే మంచిదేమో అనుకున్నాడు.

ఇంటినిండా చుట్టాలొచ్చి దిగారు. దాంతో అరుణ తన గది విడిచి ఇవతలకి రావటంలేదు. వదినగారు మాట్లాడదు. ఆ వచ్చినవాళ్ళు సుందరి తల్లీ కుసుమ చెల్లెలూ పిల్లలూ—అక్కా, పిల్లలూ వచ్చేరు.

సుందరి తల్లి అరుణకి తెలియకపోయినా కుసుమ అక్కా, చెల్లెలు తెలిసినవాళ్ళే. వాళ్ళా అరుణతో అంతగా మాట్లాడరు. అసలు ఆ తల్లీ కూతుళ్ళు వాళ్ళ పుట్టింటి తరపు వాళ్ళతో తప్ప మాట్లాడరు.

శేఖరం అలా కేకలేసినప్పటినుంచీ అరుణకి దిగులుగా వుంది.

"ఏమిటి ఎప్పుడూ లేనిది అన్నయ్య అలా కేకలేశాడు. ఇంటికి వచ్చినవాళ్ళని తను పొమ్మంటుందా! అయినా అసలు ఎవరూ ఇంటికి రాగూడదనే స్వభావం కలవాడు కాదే! ఎందుకలా కేకలేశాడు?" అని బాధ పడసాగింది అరుణ.

కుసుమ చెల్లెలు భర్త దగ్గరకి కెనడా వెళ్ళిపోతుంది. ఆమె భర్త కెనడా వెళ్ళి ఏడెనిమిది నెలలయింది.

"నువ్వు మా అబ్బాయిని వుంచుకోవాలనుకుంటే ఇప్పుడే వుంచుకో" అంది చెల్లెలు.

తన పిల్లని ఎక్కడ పెంచుకోదోనని కుసుమ అక్కయ్య వచ్చింది. ఆవిడకి తొమ్మిదిమంది సంతానం. అందులో ఆరుగురు ఆడపిల్లలు. పెద్ద అబ్బాయి పి.యు.సి. పాసయి నాలుగేళ్ళయింది. ఎక్కడా వుద్యోగం దొరకలేదు. ఆ అబ్బాయి చిన్న వుద్యోగం చెయ్యనంటాడు. "కనీసం మూడువందలన్నా లేకపోతే ఎలాగ? టీ నీళ్ళన్నా తాగాలా?" అంటాడు. ఒకప్పుడు వాళ్ళు కాస్త ఆస్తి వున్నవాళ్ళే! ఇప్పుడేంలేదు. కళ్ళు తెరిచి చూసుకొనేసరికి తొమ్మిదిమంది సంతానం కళ్ళెదుట మిగిలేరు. ఆడపిల్లల్లో ఒక పిల్లని కుసుమ పెంచుకుంటా నన్నది. ఆఖరి పిల్లకి అయిదేళ్ళు. ఆ పిల్లనే వుంచుకోవాలని కుసుమకి. అది ఆఖరి పిల్ల, ఆ పిల్లని వదలటం ఆ భార్యా భర్తలకి ఇష్టంలేదు. కుసుమ బావగారేమో ఆఖరి పిల్లని వదిలి రావద్దని, వాళ్ళ కిష్టంలేకపోతే-పోనీ వచ్చేయమని భార్యతో చెప్పేడు. కానీ, ఆవిడకి పోనీ ఒకపిల్లన్నా-కాస్త ఇదిగా పెరుగుతుంది. పరాయిచోట వుంచుతున్నామా! పెద్దాడిని ఇక్కడ వుంచితే రాజేంద్రని ఏదేనా ఉద్యోగం చూసి పెట్టమని అడగచ్చని పెద్ద కుర్రాడిని కూడా తీసుకొచ్చింది.

రాఘవరెడ్డి దగ్గరనుండి ఉత్తరం వచ్చింది, అతని తండ్రి పోయాడని. ఆ వుత్తరం చూసి శేఖరం తెల్లబోయాడు, మొన్ననే కులాసాగా వుందని వుత్తరం వచ్చింది-ఏదో మామూలు జ్వరమనే రాశాడప్పుడు. కులాసాగా వుండి—ఇంతలో

శేఖరం ఈ సంగతి అన్నగారితో చెప్పి, "నేనోసారి వెళ్ళివద్దామనుకుంటున్నానన్నయ్యా' అన్నాడు.

"అలాగే వెళ్ళిరా! వీలుచూసుకుని నేనుకూడా వస్తానన్నానని చెప్పు! ఇప్పుడే వద్దును వాళ్ళంతా వున్నారుగా!—" అన్నాడు రాజేంద్ర.

రాఘవరెడ్డి తండ్రి బలరామరెడ్డి, రాజేంద్ర, శేఖరం బస్తీలోవుండి చదువుకొంటోంటే-వేణుగోపాలరావుగారు పోయాక ఆవిడ అన్నగార్లు రమ్మన్నా వెళ్ళకుండా వుండిపోతే ఆ వూరు శాస్త్రిగారు, బలరామరెడ్డి ఆస్థి వ్యవహారాలన్నీ జాగ్రత్తగా చూసి నిలబెట్టేరు. ఆ విషయం రాజేంద్ర మర్చిపోలేదు.

అసలు మొదటినించీ అతని తరహా అదోరకం. దానికి తోడు కుసుమ ధోరణి-మాటలూ అతన్ని వెనక్కి లాగుతాయి. అప్పుడప్పుడు ఎవో మత్తులోంచి బయటపడినట్లు చాలా అభిమానంగా ఆప్యాయంగా మాట్లాడుతాడు. అలాగే ఇప్పుడు కూడా బలరామరెడ్డి చేసిన మేలు—అతని మంచితనం రాజేంద్రకి గుర్తుకొచ్చినాయి.

శేఖరం ప్రయాణమయి వెడుతూ అరుణ దగ్గరకి వచ్చేడు.

ఎప్పుడు ఏదో ఒక పుస్తకం తిరగేసే అరుణ పడుకునుంది.

"అరుణా! పడుకున్నావే" చెల్లిలి మీదుండే అభిమానాన్ని-ఆప్యాయత నంతటినీ రంగరించి పిలిచాడు శేఖరం.

అరుణ మౌనంగా లేచి కూర్చుంది.

"అలా వున్నావేం అరుణా!" అన్నాడు శేఖరం అరుణ దగ్గరగా వస్తూ.

"ఏమిటి చెప్పు!" అంది అరుణ పొడిగా లేచి నిలబడుతూ.

"బలరామరెడ్డి పోయాట్ట! రాఘవరెడ్డి వుత్తరం రాశాడు."

అరుణ ఆశ్చర్యంగా తల ఎత్తింది. "మొన్నా మధ్య కులాసాగా వుందని రాశాడు?" అంది బాధగా.

"అవును! మళ్ళా ఏం జబ్బు చేసిందో! నేను మన ఊరు వెళ్తున్నాను."

"సరే" అన్నట్లు తల ఊపింది అరుణ.

"నా మీద బాగా కోపం వచ్చింది కదూ!"

అరుణ మాట్లాడలేదు.

"నువ్వలా వుంటే నేను వూరు వెళ్ళలేను అరుణా!" అన్నాడు శేఖరం బాధగా.

"నీమీద నాకెందుకూ కోపం? నా కెవరిమీదా కోపంలేదు" అన్నగారు అలా అభిమానంగా మాట్లాడేసరికి అరుణ కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి. అందులో ఎప్పుడూ పల్లెత్తు మాటనని అన్నయ్య—

అరుణ అలా అంటూనే ముఖం తిప్పేసుకుంది.

ఎంత మొహం తిప్పుకున్నా శేఖరం కళ్ళబడింది.

"ఏదీ! నాకేసి చూసి చెప్పు!" అన్నాడు శేఖరం అరుణ ముఖం తనవైపు తిప్పుకుంటూ.

అంతవరకూ అరుణ మాటకి కట్టుబడివున్న కళ్ళల్లో నీళ్ళు శేఖరం అభిమానానికి కరిగి గట్లు తెగినట్లు ప్రవహించేయి.

"ఛ! ఎందుకు అరుణా! నేను నిన్నేమీ అనలేదు. నీమీద నాకెప్పుడూ కోపంలేదు—నమ్మవా, అరుణా!" చాలా బాధపడ్తూ అన్నాడు.

అరుణ దుఃఖంతో మాట్లాడలేకపోయింది.

అరుణ తల ఆప్యాయంగా నిమురుతూ అన్నాడు "మాట్లాడు అరుణా! నిన్ను బాధపెట్టాలని నా ఉద్దేశ్యంకాదు."

"నన్నేమన్నా నేనింత బాధపడను. కాని మీరా ఏమనుకుంటుంది?"

మీరా పేరు ఎత్తేసరికి అతనికి కోపం వచ్చింది. ఎలాగో నిగ్రహించుకున్నాడు.

"తనకి వినపడే వుంటాయి. నా కిప్పుడు మీరా ముఖం చూడాలంటేనే చచ్చే సిగ్గుగా వుంది" ఏడుపుని దిగమింగుకుంటూ అంది అరుణ.

శేఖరానికి ఇష్టంలేకపోయినా అరుణ బాధ పోగొట్టటానికి అన్నాడు "ఆవిడగార్ని నేనే మనలేదు నిన్ను రావుగారింటికి వెళ్ళద్దన్నాను—వాళ్ళనిక్కడికి రానివ్వద్దన్నాను. నువ్వేదో అనుకుని బాధపడుతున్నావు."

అరుణ అన్నగారికేసి ఆశ్చర్యంగా కళ్ళు వెడల్పు చేసుకుని చూడసాగింది.

అతను కోపాన్ని అణుచుకుంటూ అన్నాడు "అవును అరుణా! నమ్మవా!"

మీరా మీద కోపం లేదన్నమాట కాస్త సంతోషాన్ని కలగజేసినా అతనామాట అన్న విధానం—మీరానెప్పుడూ 'ఆవిడగారు' అన్నప్పుడు అతని గొంతులో హేళన ధ్వనిస్తుంది. ఆ విషయం అరుణని బాధించింది.

"పోనీలే— సాధారణంగా మీరా ఏం అనుకోనిమనిషి కనక సరిపోయింది. నువ్వన్న మాటలు ఇద్దర్నీ అన్నట్లుగా లేవూ?"

అతను మాట మారుస్తూ అన్నాడు "నేను వారం పదిరోజులవరకూ రాను" అలా అంటూనే పాంటు జేబులోంచి పర్సుతీసి కొన్ని నోట్లు అరుణకి ఇచ్చేడు.

అరుణ లెక్కపెట్టి, "ఇంతెందుకూ! ఏంచేసుకోను!" అంది ఇరవైరూపాయలు మాత్రం తీసుకుని వున్నవి తిరిగి ఇస్తూ.

శేఖరం తీసుకోలేదు "ఉండనీ! నేనొకవేళ ఇంకో నాలుగురోజులు ఆగిపోతే!" అన్నాడు.

"అయితే మాత్రం! నేనెక్కడికి వెళ్తాను?"

"ఏమో! నీ ఫ్రెండూ నువ్వూ ఎక్కడికేనా వెళ్ళాలనుకొంటే!" అతనామాట నవ్వుతూనే అన్నా అతని ముఖం అదోలా మారిపోవటం అరుణ గ్రహించింది. ఎందుకో అరుణకి అర్థం కాలేదు. అతను వూరికి వెళ్తోంటే అతనితో వాదనెందుకని వూరుకుంది.

* * *

కొడుకుని వదిలి కుసుమ చెల్లెలు వెళ్ళిపోయింది. కుసుమ అక్కయ్య కూడా ఆఖరి కూతురు రత్ననీ ఉద్యోగం చూసి పెట్టమని పెద్ద కొడుకునీ వదిలి వెళ్ళిపోయింది.

అసలు నాలుగో కూతుర్నో అయిదో కూతుర్నో వుంచుదామని ఆవిడ చాలా ప్రయత్నం చేసింది. అందుకు కుసుమ ఒప్పుకోలేదు.


"ఇద్దరూ చిన్నవాళ్ళే అయితే కష్టం కాదుటే కుసుమా! పెద్దదయితే కాస్త చిన్న చిన్న పనులుచేసి పెడ్తుంది" అంనావిడ.

అయినా కుసుమ ఒప్పుకోలేదు.

భర్తకి ఏదో ఒకటి సర్దిచెప్పుకోవచ్చని గుండె రాయిచేసుకుని రత్నని వదలటానికే నిశ్చయించుకుంది. పెద్ద కుర్రాడికి "జాగ్రత్తగా వుండి బాబయ్య ఏ వుద్యోగం చూపిస్తే అది చేయి నాయనా! ఒకసారిగా పెద్ద వుద్యోగాలు ఎలా వస్తాయి" అని నచ్చచెప్పి పిల్లల్ని వదిలి వెళ్ళిపోయింది.

రత్న తల్లి వెళ్తోంటే బాగా ఏడ్చింది. వెనక్కి తిరిగిచూస్తే ఎక్కడ మనసు మళ్ళిపోతుందోనని మొండిగా వెళ్ళిపోయింది. పెద్దకుర్రాడున్నాడు గదా బెంగపెట్టుకున్నా కాస్త ఓదారుస్తాడు. ఈలోగా వాళ్ళదగ్గర అలవాటు అవుతుంది అని సర్దిచెప్పుకొంది.

ఈ పిల్లల్నిద్దరినీ ఇప్పుడు ఇలా ఉంచుకోవటం రాజేంద్రకి ఏమాత్రం ఇష్టంలేదు.



కుసుమని ఏదేనా అంటే సూదుల్లాంటి మాటలంటుందని రాజేంద్రకి తెలుసు. అయినా అతను వూరుకోలేక భార్య 'పిల్లల్ని అట్టే పెట్టేసుకుందాం' అన్నప్పుడు అన్నాడు "ఇప్పుడెందుకు? తర్వాత చూద్దాంలే కుసుమా" అని.

"మళ్ళా వాళ్ళు మూడేళ్ళవరకూ రారు. అప్పటికి పిల్లలు బాగా పెద్దవాళ్ళయిపోతారు. అప్పుడు అట్టేపెట్టుకుంటే మనకి మాత్రం ముచ్చటేం తీరుతుంది? అప్పుడు వాళ్ళకే కొత్తగా వుంటుంది. ఇప్పుడు కలిసిపోయినట్టుగా అప్పుడు కలిసిపోరు అయినా ఎప్పటికయినా పెంచుకోవలసిందేగ!—"

రాజేంద్ర అన్న ఒక్కమాటకి మళ్ళా అతనేం అభ్యంతరం చెప్పడానికి వీలులేకుండా గడగడ చెప్పేసింది కుసుమ.

"ఎప్పటికన్నా పెంచుకోవలసిందేగా!" ఈ మాట అతన్ని చాలా బాధపెట్టింది. ఏమంత వయసు మీరిపోయిందని కుసుమ అలా మాట్లాడుతుంది? ఇరవై-పాతికేళ్ళకి కూడా పిల్లలు పుట్టినవాళ్ళులేరూ? ఏదన్నా అంటే మరీ అసహ్యంగా మాట్లాడుతుందని ఎప్పట్లా మౌనంగా వూరుకున్నాడు రాజేంద్ర.

రెండురోజులు మనసులో బాధపడ్డా రాజేంద్ర రమేష్ రత్నలు చిలిపి చేష్టలతో వాళ్ళు మాట్లాడే చిలక పలుకుల్లాంటి మాటలతో తేరుకున్నాడు, 'పోనీ! వాళ్ళిద్దరూ ఈ ఇంట అడుగు పెట్టినవేళ మంచిదయి-నా రక్తం-నా ప్రాణం అయిన ఒక్క బిడ్డయినా కలుగుతే!' అతనీ విధంగా కలలు కనేవాడు.

ఆనందమ్మ సుందరి ఇంకా వెళ్ళలేదు. హనుమాయమ్మగారి తమ్ముడు ఆనందమ్మకి అంత నచ్చలేదు. పోనీ మానేద్దామా అంటే లక్షలకి లక్షలాస్తి! ఒక్కడే కొడుకు. వెనకాల ఎవరూలేరు. మళ్ళా వదిలిపెట్ట బుద్ధికాలేదు. ఆఁ, అందం కొరుక్కుతింటామా! ఆ మాటకి వస్తే మనపిల్ల ఏమంత రూపసి. ఆనందమ్మ కుసుమ అనుకుంటుండేవారు. ఆఖరికి సుందరి

తండ్రిని రమ్మని రాశారు. ఆయనకి నచ్చితే ఖాయం చేసుకోవచ్చని. హనుమాయమ్మగారికి సొంత తమ్ముడుకాదు. పినతల్లి కొడుకు.

సుందరి తండ్రి వచ్చేడు.

ఆఖరికి అందరూ బాగుందంటే బాగుందని ఆ సంబంధాన్నే ఖాయంచేశారు. రాజేంద్ర ఇంట్లో ప్రధానం ఏర్పాటుచేశారు.

ఇంతమంది చుట్టాలు రావటం ఇన్నాళ్ళు వుండిపోవటం దానికి సాయం కుసుమనుండి కాస్త కూడా సానుభూతి ఆదరణ లేకపోవటంతో తాయారమ్మ చెప్పకుండానే మానేసింది.

కబురుచేసినా రాలేదు. కొడుకుని పంపింది - ఒంట్లో బాగుండలేదని అంతవరకూ రావలసిన జీతం ఇమ్మని.

కుసుమ ససేమిరా ఇవ్వటానికి వీల్లేదంది. మాట మాత్రం చెప్పకుండా మానేసినప్పుడు ఇవ్వవలసిన అవసరం లేదంది.

కుసుమతో అలాగేనని కుసుమ చూడకుండా నెలజీతం ఇచ్చి పంపేశాడు రాజేంద్ర.

కుసుమకి ఇప్పుడు చాలా బాధగావుంది. వెంటనే వంటమనిషి కుదరలేదు. రాజేంద్ర పద్దెనిమిదేళ్ళ కుర్రాడిని తీసుకొచ్చేడు. వాడు కుసుమకి నచ్చలేదు. 'వాడిమొహం చూస్తే పని చేసేలాగే వుంది' అని చీదరించుకుని అక్కర్లేదని పంపేసింది.

అరుణ కూడా వాళ్ళతో సమానంగా ఇంటిపనులు చూసేది.

ప్రధానం రోజున ఫలహారాలు బజారునుండి తెప్పించేరు.

సరిగ్గా ప్రధానం రోజునే శేఖరం వూరునుండి వచ్చేడు.

అతన్ని ఇంట్లో వుండమని ఎవరూ అనలేదు. బతికేనకుకొని అతను ఏం తెలియనట్లు బయటకి వెళ్ళిపోయాడు.

సుందరికన్నా హీనంగా వున్నాడు పెళ్ళికొడుకు అనుకొంది అరుణ. సుందరి అంత అనాకారేంకాదు. అంత ఒళ్ళులేకపోతే సంసారపక్షంగా బాగానే వుండును. అయినా సుందరి ఎలా ఒప్పుకుంది? వాళ్ళకున్న ఆస్థి చాలదూ! ఎన్ని లక్షలుంటే మాత్రం, సర్కస్ బఫూన్‌లా వున్నాడు అనుకుంది అరుణ.

* * *

శేఖరం ఇంటికొచ్చేసరికి ఇల్లంతా చాలా నిశ్శబ్దంగా వుంది.

"ఎవరూ లేరా?" అని అక్కడున్న పనిమనిషిని అడిగాడు శేఖరం.

అందరూ ఎక్కడికో వెళ్ళారని అరుణ ఒక్కతీ వుందని చెప్పింది.

అతను తిన్నగా వంటగదికేసి నడిచాడు. వంటగదిలోంచి గిన్నెలు పళ్ళాల చప్పుళ్ళు వినిపిస్తున్నాయి. అరుణ అక్కడే వుందని అటు వెళ్ళాడు.


శేఖరం గుమ్మం దగ్గరకి వెళ్ళాడు. లోపల కనబడిన దృశ్యం చూసి నిప్పుసెగ తగిలిన వాడిలా ఒక్కడుగు వెనక్కి వేశాడు.

కోపంతో అతని దవడలు బిగుసుకున్నాయి. ఆవేశంతో అతని చేతులు గుప్పెళ్ళుగా మారినాయి. అతనికింత కోపం, ఆవేశం ఎప్పుడూ రాలేదని చెప్పచ్చు.

మీరా స్టౌ మీద కూర కలియబెడుతోంది.

వెనక పాదాల సవ్వడికి తిరిగి చూసిన మీరా ఏం ఖంగారుపడలేదు. నిర్లక్ష్యంగా మొహం తిప్పేసుకుంది.

(వి) చిత్ర విజ్ఞానం



ఉత్తర దక్షిణ అమెరికాల మధ్యనున్న భూభాగం వెడల్పు 40 మైళ్ళే! ఈ నలభై మైళ్ళ ప్రదేశంలో ఓ కాలువ తవ్వడానికి 16 సంవత్సరాలు పట్టింది. "పనామా కెనాల్" అన బడే యీ కాలువ తవ్వడాన్ని 1913లో పూర్తి చేశారు. దీనికి 387 మిలియను డాలర్లు ఖర్చ యింది. ఈ కాలువ పసిఫిక్, కెరిబియన్ సముద్రాలను కలపడంవల్ల, ఏటా సుమారు 14500 నౌకలు యీ కాలువగుండా ప్రయాణం చేసే అవకాశం ఏర్పడింది.

అరుణ ఆ పక్కనే వున్నట్టుంది. ఏదో అంటూ అప్పుడే మీరా దగ్గరకి వచ్చింది.

శేఖరం చప్పున పక్కకి తప్పుకున్నాడు.

ఎంత నిర్లక్ష్యం! ఎంత ధైర్యం! రావద్దని అంత ఖచ్చితంగా చెప్పినా సిగ్గులేదన్నమాట? ఛీ! ఛీ! ఈ మీరా వలలో అరుణ ఎలా చిక్కుకుంది? ఇది విడదీయడ మెలాగ! అరుణ చెప్పదు. చెప్పినా నమ్మనని చెప్పనే చెప్పిందిగా! ఇలాంటి వాళ్ళకి చిన్న చిన్న మాటలతో బుద్ధిరాదు—

శేఖరం మళ్ళీ బయటకి వెళ్ళిపోయాడు.

అరుణతో తనిప్పుడు మామూలుగా మాట్లాడలేడు. కోపంగా కనపడితే అరుణ బాధ పడుతుంది.

శేఖరం వెళ్ళిన పావుగంటకి రాజేంద్ర ఇంటికొచ్చేడు.

అప్పటికి వంట పూర్తి కావచ్చింది.

"పదినా వాళ్ళు ఎక్కడికి వెళ్ళారు?" రాజేంద్ర అడిగాడు.

తనకు తెలియదని చెప్పింది అరుణ.

పనంతా అరుణమీద వదిలి వాళ్ళలా వెళ్ళిపోయినందుకు రాజేంద్రకి బాధనిపించింది. తనకి కాఫీ అందిస్తున్న అరుణతో అన్నాడు "ఆ అమ్మాయిచేత చేయిస్తున్నావేమిటి అరుణా!" అని.

"ఎంత వద్దన్నా మీరా వినలేదన్నయ్యా!" అంది అరుణ తలదించుకుని. మీరాని అతను అదివరకు రెండు మూడుసార్లు చూశాడంతే.

శేఖరం ఎప్పుడో పొద్దుపోయి వచ్చి పడుకున్నాడు.

*

రమేష్ రత్నలతో కుసుమ మాట ఎలావున్నా అరుణకి బాగా కాలక్షేపం అవుతోంది. రమేష్‌కి రత్నకి నీళ్ళుపోసి పౌడరద్ది బట్టలేసి తలదువ్వి ముస్తాబుచేస్తే అప్పుడు కుసుమ ముద్దుగా ముచ్చటగా వాళ్ళకి పాలు పట్టిస్తుంది.

శేఖరాన్ని వాళ్ళు కొత్తగా చూస్తారు. శేఖరం ఇంట్లో వుండేది చాలా తక్కువ. ఉన్న కాస్సేపట్లో చాలా భాగం అతని గదిలోనే వుంటాడు.

ఒకరోజు అరుణ వాళ్ళిద్దర్నీ శేఖరం గదిలోకి తీసుకొచ్చింది. శేఖరం దగ్గరకి రమ్మన్నా వాళ్ళు కొత్తగా చూస్తూ దూరంగానే వుండిపోయారు.

శేఖరానికి రమేష్‌నీ రత్ననీ దగ్గరుంచుకొన్నామని చెప్పాలని రాజేంద్ర ఎంత ప్రయత్నించినా ఎలా చెప్పాలో ఏం చెప్పాలో తెలియక ఊరుకుండిపోయాడు.

ఆ సాయంత్రం శేఖరం వస్తూ చాకలెట్లు—ఇద్దరికీ బొమ్మలూ తీసుకొచ్చేడు. అరుణని తీసుకెళ్ళి ఇమ్మన్నాడు.

"అలా ఎందుకూ! వాళ్ళనే ఇలా తీసుకొస్తాను" అని అరుణ వాళ్ళని శేఖరం దగ్గరకి తీసుకొచ్చింది. వాళ్ళు మొదట కాస్త సిగ్గుపడి కొత్తగా దూరంగా వున్నా శేఖరం ఒకటి రెండు సార్లు పిల్చేసరికి వచ్చి తీసుకున్నారు.

ఆ తర్వాత కాస్సేపు అక్కడే ఆడుకున్నారు.

తర్వాత కుసుమ "ఈ బొమ్మ లెక్కడివి? చాక్‌లెట్లు ఎక్కడివి" అని అడిగింది వాళ్ళని.

"బాబాయ్ ఇచ్చేడు" ఇద్దరూ ఒకేసారి అన్నారు.

బాబాయంటే-రత్న రాజేంద్రని బాబాయ్ అని పిలుస్తోంటే రమేష్‌కూడా బాబాయనే పిలుస్తున్నాడు

కాని భర్త ఇంకా రాలేదుకదా! అని ఆవిడ అనుమానం శేఖరం మీదికి పోయింది. 'ఆఁ, అంతమాత్రం కూడానా! అసలు అలాంటి ముచ్చట్లు తెలిస్తేగా!' అనుకుంది. అయినా అడగకుండా వుండలేకపోయింది.

"ఏ బాబాయ్" అని అడిగింది.

ఇద్దరూ చేతులు పైకిపెట్టి చూపిస్తూ "ఆ బాబాయ్" అన్నారు.

అంతక్రితమే అలాంటి ముచ్చట కూడానా! అసలలాంటి ముచ్చట తెలిస్తేగా అని ఈసడించుకున్నా ఇప్పుడు శేఖరం ఇచ్చేడంటే ఆవిడకి సంతృప్తిగాలేదు. పిల్లలిద్దరి చేతుల్లో చాక్‌లెట్లు బొమ్మలు లాక్కుని అల్మారాలో పైన పెట్టేసింది. తనకి ఒక్క జాకెట్టు గుడ్డ తేలేదు—వీళ్ళకెందుకూ? ఏం అక్కర్లేదు అనుకుంది. వాళ్ళు బిక్క మొహాలేసుకుని చూస్తూంటే ఇద్దరికీ చెరో రెండు బిస్కట్లు ఇచ్చి ఆడుకోమంది. వాళ్ళచేత 'అమ్మా, నాన్నా' అని పిలిపించాలని చాలా ప్రయత్నం చేస్తోంది కుసుమ. వాళ్ళు పిలవటంలేదు. రమేష్ అదివరకు పెద్దమ్మ పెదనాన్నా అనేవాడు. ఇప్పుడు రత్నతోపాటు పిన్నీ బాబాయ్ అనేస్తున్నాడు.

పిల్లలిద్దరూ అరుణ దగ్గరకొచ్చి బొమ్మలు గూట్లో పైన వున్నాయి తీసిమ్మని అడిగారు. కుసుమ ఇష్టంలేక దాచేసిందని తెలియని అరుణ వాటిని తీసిచ్చింది. కుసుమా ఆనందమ్మగారు ఎక్కడికోవెళ్ళి వచ్చేసరికి పిల్లలిద్దరూ ఆ బొమ్మలతో ఆడుకొంటున్నారు.

ఎవరు తీసిచ్చేరని కుసుమ అడిగింది. వాళ్ళు చెప్పేరు.

కుసుమ వాటిని లాక్కుని లోపల దాచేసింది.

కుసుమ అక్క కొడుకు శర్మ చాక్‌లెట్లు అన్నీ తినేశాడు. పిల్లలకి తెచ్చిన వాటిల్లో సగభాగం అతనే తినేస్తున్నాడు.

నిన్ను నేరకపోయి డాక్టరీ చదివించా రా! నీదగ్గరకి పేషెంట్లు రాక పోతే మాత్రం.. నిక్షేపంలా వున్న నన్ను పట్టుకొని వురే. వుఊ!



కుసుమ చూసీ చూడనట్లు వూరుకొంటోంది. రాజేంద్రకిది చాలా కష్టంగావుంది. ఏమీ అనలేక నోరుమూసుకుని వూరుకొన్నాడు.

కావాలని కుసుమ వాటిని తీసేయడం అరుణ గ్రహించి మనసులో బాధపడింది. కాని పైకి ఏమీ అనలేదు. ఈ విషయం శేఖరానికి తెలిస్తే అతనికి కోపం వస్తుందని అరుణకి తెలుసు.

ఎప్పుడేనా శేఖరం క్రింద హాల్లో ఒంటరిగా కూర్చున్నప్పుడుగాని అన్నదమ్ములు మాట్లాడు కుంటున్నప్పుడు పిల్లలు శేఖరం దగ్గరగా వచ్చి మాట్లాడుతోంటే కుసుమ వాళ్ళని అటు రమ్మని పిలిచేది.

శేఖరం ఇది గ్రహించినా గ్రహించనట్టే వుండిపోయేవాడు. పసిపిల్లలు వాళ్ళని వెళ్ళద్దన్నా మళ్ళా ఇంకోసారి వస్తూనే వుండేవారు శేఖరం దగ్గరకి. దగ్గిరకొచ్చిన పసిపిల్లల్ని ఎవరూ కసిరి కొట్టలేరు.

కుసుమా వాళ్ళంతా ఎక్కడికో వెళ్తున్నారు. సుందరి అరుణని కూడా రమ్మని పట్టు బట్టింది. అరుణ రాలేనంది. అయినా సుందరి వూరుకోలేదు. అదివరకు ఎక్కడికి వెళ్ళినా సుందరీ అడగటంలేదు. కుసుమ ఏమంటుందోనని సుందరికి భయం.

ఇంక నాలుగు రోజుల్లో సుందరీ వాళ్ళు వెళ్ళిపోతున్నారు. అందుకే సరదాగా రమ్మని అడిగింది.

ఆనందమ్మగారు కూడా రెండు మూడుసార్లు అంది "సరదాగా రామ్మా. అమ్మాయి సరదా పడుతోంది" అని. కుసుమ, అరుణ ఎక్కడకీ రాదనీ అలాంటి సరదాలే లేవని చెప్పిం దావిడకి. దానికి సాయం అరుణ ఎప్పుడూ ఏదో పుస్తకం పుచ్చుకుని గదిలోనే వుండడం చూసి ఆవిడ నిజమే ననుకుంది. అందుకే ఎప్పుడు ఎక్కడికి వెళ్ళినా రమ్మని మాట అడగలేదు.

అరుణ బయలుదేరేవరకూ సుందరి వదల్లేదు

ఇంట్లో శేఖరం ఒక్కడే వున్నాడు.

కుసుమ అరుణతో అంది. "మీ అన్నయ్య ఇంట్లో వుంటాడా? ఎక్కడికేనా వెళ్తే తాళం చెవి ఇచ్చి వెళ్ళమను!"

అరుణ శేఖరం దగ్గరకి వచ్చి అడిగింది. శేఖరం ఇంట్లోనే వుంటానని చెప్పాడు.

అందరూ వెళ్ళాక శేఖరం సన్నజాజి పందిరి దగ్గర కుర్చీ వేసుకొని పుస్తకం చదువుకుంటూ కూర్చున్నాడు.

ఒక అర్ధగంట తర్వాత గేటుముందు కారాగిన శబ్దానికి శేఖరం పుస్తకంలోంచి తలెత్తేడు.

జ్యోతి—ఇంకో ఇద్దరమ్మాయిలు లోపలకొచ్చేరు.

శేఖరం ఆశ్చర్యపోయినా వెంటనే పుస్తకంలోకి చూస్తూండిపోయాడు. ఇంక బృందాన్ని తీసుకురావటం మొదలెట్టిందన్నమాట! కాని, వాళ్ళు ఎలాంటి నాటకాలు ఆడదలిచారో

జ్యోతి వాళ్ళూ లోపలకెళ్ళి వెంటనే తిరిగొచ్చేరు.

జ్యోతి తిన్నగా శేఖరం దగ్గరకి వచ్చింది. కూడా వచ్చిన ఇద్దరమ్మాయిలు దూరంగా నిలబడి కుతూహలంగా ఇటే చూస్తున్నారు.

జ్యోతి దగ్గరగా వచ్చినా శేఖరం పుస్తకంలోంచి తలెత్తలేదు.

"అరుణ లేరా" అంది జ్యోతి.

"తెలియట్లేదా?" పుస్తకంలోంచి తలెత్తకుండానే జవాబిచ్చేడు శేఖరం.

"ఎక్కడకెళ్ళారు" శేఖరం జవాబుకి కోపం వచ్చినా దాన్ని నిగ్రహించుకుంటూ అడిగింది.

"మీ కనవసరం" కఠినంగా చెప్పేడు.

"అంటే!"

"అంతే!"

జ్యోతికి చాలా కోపం వచ్చింది. ఫ్రెండ్స్ ఎదురుగా తనకేదో అవమానం జరిగినట్లు బాధపడసాగింది.

"మేము రేపు జులాజికల్ పార్కుకి వెడుతున్నాం! అరుణని కూడా రమ్మని చెప్పడానికి వచ్చాం—ఇలావచ్చి వెళ్ళాం అని చెప్పండి. రేపు ఎనిమిదింటికి వస్తాం రెడీగా వుండమని చెప్పండి" అంది జ్యోతి.

శేఖరం లేచి నిలబడ్డాడు. అతను కోపంగా చూస్తూ అన్నాడు "అరుణ రాదు—రేపు మీరు రానక్కరలేదు"

జ్యోతికి కోపం వచ్చింది "మీరా వస్తోందిలెండి—ఇప్పుడు పంపిస్తారా?" అంది. ఈ మాటతో దూరంగా నిలబడి కుతూహలంగా ఇటే చూస్తూ నిలబడ్డ జ్యోతి ఫ్రెండ్స్ కిసుక్కున నవ్వేరు.

శేఖరానికి చాలా కోపం వచ్చింది.

అతనేదో విసురుగా అనబోయాడు.

రాజేంద్ర రావటంతో అతను ఆగిపోయాడు.

జ్యోతి ఏమీ తొట్రుపాటు లేకుండానే శేఖరంతో అంది "అరుణతో చెప్పండి! మర్చిపోకండి. వస్తాం" అని నమస్కారంచేసి, రాజేంద్రకి కూడా నమస్తేచెప్పి స్నేహితులతో వెళ్ళిపోయింది.


శేఖరం మనసు కుతకుతలాడి పోతోంది.

"మీరా కూడా వస్తోంది, అప్పుడు పంపుతారా?" జ్యోతి అనటం వాళ్ళు నవ్వటం, ఛీ! ఛీ! ఆవిడగారు ఏం చెప్పిందో! ఆవిడో సీక్రెట్‌గా!

రాజేంద్ర గంటసేపు తమ్ముడితో మాట్లాడుతూ కూర్చుని "అలా తిరిగొద్దాం వస్తావా?" అని అడిగాడు.

"నువ్వెళ్ళిరా" అన్నాడు శేఖరం.

(వి)చిత్ర విజ్ఞానం'



కామిలీ కారట్ గొప్ప ఫ్రెంచి చిత్రకారుడు. 19 వ శతాబ్దపు వాడు. "లాండ్ స్కేప్" అనబడే అతని తైలవర్ణ చిత్రం అమూల్య మైనది. దీన్ని బ్రిటిష్ మ్యూజియం వారు కొని భద్రపరిచారు. అది కొన్న కొన్ని మాసాలకు, అలాటి చిత్రాన్నే ఒకదాన్ని ఒక వర్తకుడు బ్రిటిష్ మ్యూజియంకు పట్టుకొచ్చి అమ్మజూపాడు. మ్యూజియం వాళ్లు చిక్కులో పడ్డారు. ఆ రెండు చిత్రాల్లో ఏది సిసలైన కామిలీ చిత్రమో పరీక్షించాల్సిన అవసరం ఏర్పడింది. రెంటినీ **X-ray Radio Carbon** పరీక్ష చేయించారు: మ్యూజియం వారి వద్దనున్న చిత్రంలో ఒక స్త్రీ బొమ్మ దాగి వుంది. అంటే కామిలీ మొదట యీ స్త్రీబొమ్మ గీశాడు. దానిమీదే తర్వాత "లాండ్ స్కేప్" చిత్రించాడు: వర్తకుడు పట్టుకొచ్చిన చిత్రం నకిలీది అని తేలిపోయింది::

ఇంతక్రితం ఎంతో ప్రశాంతంగా ఆహ్లాదకరంగా వున్న వాతావరణం ఇప్పుడు దాని రూపు రేఖలు లేకుండా పోయింది.

మొదట్లోనే మీరాని ఇక్కడికి రాకుండా చేయకపోవటం ఎంత పొరపాటయిందో ఇప్పుడతనికి బాగా అర్థమయింది. జ్యోతి ఎంత మొండి ఘటమో అతనికి తెలియనిదేం కాదు.

అతను కుర్చీలో వెనక్కి వాలి రెండు చేతులూ తలక్రింద పెట్టుకుని అలాగే చూస్తూ కూర్చున్నాడు.

పరధ్యాన్నంగా వున్న శేఖరం మీరా గేటు తీయడంగాని లోపలకి రావటంగానిచూడలేదు.

మీరా కూడా శేఖరాన్ని మొదట చూడలేదు. వరండా మెట్లెక్కుతూ శేఖరాన్నిచూసింది.

మామూలుగా మొహం తిప్పుకుని లోపలకి వెళ్ళిపోయింది.

మీరాని చూసిన శేఖరం కుర్చీలోంచి లేచి నిలబడ్డాడు.

అసలే అంతక్రితం జ్యోతి రాకతో కోపంగా చిరాగ్గా వున్న శేఖరానికి మీరా రాకతో అగ్నిలో ఆజ్యం పోసినట్టే అయింది.

మీరా లోపల ఎవరూ లేకపోవటంతో వెంటనే తిరిగి వచ్చింది.

శేఖరం వరండాలోకి వచ్చేడు. మీరాకి ఎదురుగా నిలబడ్డాడు.

ఇద్దరూ ప్రత్యర్థుల్లా చూసుకుంటూ నిలబడ్డారు.

మీరా అతన్నుండి చూపులు విడదీసుకుంటూ వెళ్ళడానికి కదిలింది.

"మిమ్మల్ని రావద్దన్నా మానకపోవటంలో మీ ఉద్దేశ్యం" అడిగాడు శేఖరం, మీరా కళ్ళల్లోకి సూటిగా చూస్తూ.

"రావద్దనటంలో మీ ఉద్దేశ్యం?" అలాగే సూటిగా చూస్తూ అడిగింది మీరా.

"అరుణ నా ఆరో ప్రాణం—అరుణ మీ స్నేహంచేసి చెడిపోవటం నేను సహించలేను" ఆరోజు మీరా అరుణ నా ఆరోప్రాణం అన్నమాటకి వెటకారంగా అన్నాడు శేఖరం.

మీరా ఏం తీసిపోలేదు "అరుణ నా పంచప్రాణాలూను-నా స్నేహం దూరం అయితే అరుణ తల్లడిల్లిపోతుంది-అది నేను సహించలేను" అంది.

శేఖరం కఠినంగా అన్నాడు "మంచి మనిషికో మాట-మంచి గొడ్డుకో దెబ్బ అన్నారు-నా కోపం వస్తే ఏం చేస్తానో తెలుసా?"

"నాకోపం వస్తే ఏం చేస్తానో తెలుసా? మీకేకాదు కోపం .."

"ఏం చేస్తావేం" మధ్యలోనే కస్సుమన్నాడు.

"న్యూసెన్సు కేసు పెడతాను—పరువు నష్టం దావా వేస్తాను "

శేఖరం చటుక్కున ముందుకి వురికినట్టుగా ఒక్కడుగువేసి మీరా చేయి పట్టుకున్నాడు.

వెంటనే మీరా రెండో చెయ్యి గాలిలో లేచి శేఖరం చెంపని తాకింది.

శేఖరం చేతిలో చిక్కిన మీరా చేయి జారిపోయింది.

అనుకోకుండా జరిగిన ఈ సంఘటనకి ఇద్దరూ తెల్లబోయారు.

శేఖరం వెంటనే తేరుకుని మీరా చేయి అందిబుచ్చుకోబోయాడు.

మెరుపులా తప్పించుకున్న మీరా అక్కడనుండి వెళ్ళిపోయింది.

కొన్ని క్షణాలు అలాగే నిలబడిపోయాడు శేఖరం.

శేఖరం చేతివేళ్ళు మీరా తాకిన చెంపని నిమిరినాయి. అతని కళ్ళు క్రోధంతో అగ్ని గోళాల్లా ప్రజ్వరిల్లినాయి. 'ఇలాంటి రాక్షసి కోసమా అరుణ అంత కొట్టుకుంటుంది! అందుకే అంత గర్వంగా చెప్పింది! తను దూరమయితే అరుణ తల్లడిల్లిపోతుందట! ఇంతోటి స్నేహితురాలూ ఈ భూప్రపంచంలో ఎక్కడా దొరకదని! మీరా మాయలాడి—'

అప్పుడు శేఖరానికి అరుణ మీదకూడా కోపం వచ్చింది. ఏదేనా గట్టిగా అరుణని మందలిద్దామంటే ఏడుస్తూ కూర్చుంటుంది. అది తను సహించలేడు. మీరాకి ఎలాగయినా గట్టిగా బుద్ధి చెప్పాలి.

* * *

జ్యోతి అన్నట్టుగానే మర్నాడు ఎనిమిదింటికల్లా జ్యోతీ పదిమంది అమ్మాయిలూ బిల బిల్లాడుతూ వచ్చేరు.

ఇదేం తెలియని అరుణ అంతమందిని చూసి తెల్లబోయింది.

"అదేమిటి! ఇంకా ఇలాగే వున్నారా!" అంటూ తనకూడా వచ్చినవాళ్ళని అందరినీ పేరు పేరునా అరుణకి పరిచయం చేసింది.

జ్యోతి అంటున్నదేమిటో అరుణకి అర్థంకాలేదు.

అందులో ఇంత పొద్దున్నే ఇంతమందితో జ్యోతి ఎందుకొచ్చిందో అసలే అర్థం కాలేదు.

అరుణని ఆశ్చర్యంగా చూస్తూ "మీ అన్నయ్య మీకేం చెప్పలేదా?" అని అడిగింది.


"ఏమిటి చెప్పడం" తెల్లబోయింది అరుణ.

"నిన్న మీ ఇంటికొచ్చాం. మీరు లేరు" అంటూ ప్రోగ్రాం సంగతి చెప్పింది.

అరుణ రాలేనని చెప్పింది.

"మీరా రాలేదనా లేక మీ అన్నయ్యల పర్మిషన్ కావాలా" అంది జ్యోతి.

"అన్నయ్యలు ఏం అనరు. నాకు ఒంట్లో బాగుండలేదు-ఏమీ అనుకోవద్దు" బ్రతిమాలుకుంది అరుణ.



జ్యోతీ వాళ్ళని చూస్తూనే శేఖరం విసుగ్గా అక్కడనించి వెళ్ళిపోయాడు. దానికి విరుద్ధంగా రాజేంద్ర వాళ్ళకి మర్యాదచేశాడు.

వాళ్ళు అరుణతో మాట్లాడుతోంటేనే గబగబా కాఫీ చేయించి ఇంట్లోకని చేసిన టిఫిను వాళ్ళందరికీ సర్దించేశాడు.

వాళ్ళు మొత్తం గంటసేపు వున్నారు.

వాళ్ళంతా వెళ్ళేకా శేఖరం అరుణ దగ్గరకొచ్చి అడిగాడు, "పాపం వెళ్ళలేకపోయావా? వాళ్ళంత కష్టపడి వచ్చేరు."

అతను హేళనగా అన్నదానికి అరుణకి కోపం వచ్చింది. వాళ్ళంటే తనకి ఇష్టంలేక పోవచ్చు. కాని, తనేం చేస్తుంది? తన్నంటాడు.

"నిన్న నువ్వు చెప్పలేదుగా? చెప్తే తయారయి వుండేదాన్ని" అంది కోపంగా.

"నీ ఫ్రెండు వదిలి పెట్టిందా?"

"మీరా రాలేదు."

"అదన్న మాట? లేకపోతే మానేస్తావా" అన్నాడు శేఖరం.

గుంపులో మీరా వున్నదీ లేనిదీ అతను సరిగ్గా చూడలేదు. వాళ్ళని చూస్తూనే కంపరంగా అక్కడనుండి వెళ్ళిపోయాడతను.

"అలా ఎందుకనుకున్నావ్. నీకిష్టంలేదని మానేసేననుకోకూడదూ" అంది అరుణ నవ్వుతూ.

"నా కిష్టంలేకపోతే నువ్వెందుకు మానేస్తావ్? నీ ఫ్రెండు రాలేదనీ—ఒంట్లో బాగుండ లేదనీ మానేశావ్."

"మొదట నీకిష్టం లేదనే మానేశాను."

"నాకు ఇష్టం లేకపోతే ఏదేనా మానేస్తావా?"

"ఆ? మానేస్తాను. చెప్పు" అంది అరుణ.

"మీరాతో స్నేహం మానేయ్" నాలిక చివరివరకూ వచ్చిన మాటని వెనక్కి తీసుకున్నాడు శేఖరం. ఆ మాటంటే అరుణ వదిలిపెట్టదు.

"నువ్వేం మానక్కరలేదులే" అని అక్కడనుండి వెళ్ళిపోయాడు.

అరుణ ఆ పూట లేవలేకపోయింది. జ్వరం పెద్దగా లేకపోయినా ఒళ్ళంతా నొప్పులు తల బాగా పోటుతో బాధపడింది.

శేఖరం డాక్టరు దగ్గరకి వెళ్దామంటే "నాకేం జ్వరంలేదు అక్కర్లేదు" అంది. "లేకపోతే డాక్టర్ని ఇంటికి తీసుకొస్తాను" అన్నాడు శేఖరం.

"వద్దు. నేనే వస్తాను" అంది అరుణ.

అరుణా శేఖరం డాక్టరు దగ్గరకి వెళ్ళి వస్తోంటే మీరా సుమిత్రా కనిపించేరు. అరుణని చూసినా మీరా చూడనట్టు వుండిపోయింది.

అ స్తమానూ శేఖరం తనమీద ఎగిరి పడటం మీరాకి చాలా బాధేసింది. శేఖరం కూడా వుండటంతో చూడనట్టు వుండిపోయింది.

అరుణ చూసి మీరాని పిలిచింది

శేఖరం వులికిపడ్డట్టుగా చూశాడు.

'ఎక్కడ పడితే అక్కడే ప్రత్యక్షం! మహాతల్లి!' విసుక్కున్నాడు మనసులో.

అరుణ పిలవటంతో మీరా సుమిత్రని తీసుకుని అరుణ దగ్గరకి వచ్చింది.

మీరా వస్తూనే అరుణ ముఖం వాడినట్టుగా వుండటంతో "అలా వున్నావేం అరుణా!" అంది.

"ఎలా వున్నాను?" నవ్వింది అరుణ.

"ఒంట్లో బాగుండ లేదా?" అలా అంటూనే చెయి పట్టుకుని చూసింది—"జ్వరమా!" అంది ఒళ్ళు వెచ్చగా తగలటంతో.

"పెద్ద జ్వరమేం లేదులే!"

"సుమిత్రని చెప్పలేదూ! తనే! నిన్ననే వచ్చింది" అంటూ ఒకర్నొకరికి పరిచయంచేసింది.

శేఖరం కాస్త దూరంలో వుండి వీళ్ళకేసి చూస్తూనే వున్నాడు.

మీరా శేఖరంకేసి అసలు చూడలేదు.

"మొండిలోనూ-జగమొండి" అనుకున్నాడు శేఖరం పళ్ళు బిగువున.

అరుణా వాళ్ళు ఎక్కవలసిన బస్సు వస్తోంది.

మీరా బుట్టలోంచి ప్రసాదంతీసి అరుణకి ఇచ్చింది.

ఇంటికి రాగానే ప్రసాదం అందరికీ ఇచ్చి శేఖరానికి కూడా ఇచ్చింది.

"అక్కడ పెట్టు" అన్నాడు శేఖరం.

అతను శ్రద్ధగా గుడికి వెళ్ళకపోయినా ఎవరు ప్రసాదం ఇచ్చినా భక్తిగానే తీసుకుంటాడు. తల్లి రోజూ పూజ చేసుకుని ప్రసాదం ఇచ్చేది.

"అదేమిటి! కిందపెట్టడమేమిటి. తీసుకో" అంది అరుణ.

"టేబుల్‌మీద పెట్టు" అన్నాడు శేఖరం చేతిలో పుస్తకం తియ్యకుండానే. అరుణ కాగితంతీసి దాంట్లో ప్రసాదంపెట్టి, "తీసుకో మర్చిపోతావ్" అని వెళ్ళిపోయింది.

మళ్ళా పావు గంటకి అరుణ తను టీ తీసుకుంటూ అన్నగారికి కూడా టీ తీసుకొచ్చింది. "ఇంకా ప్రసాదం తీసుకోలేదా!" అంది టీ కప్పు టేబుల్‌మీద వుంచుతూ.

"ముందు మంచినీళ్ళు తెచ్చిపెట్టు" అన్నాడు శేఖరం.

అరుణ గది దాటగానే ప్రసాదం కాగితం వుండలా చుట్టి డ్రాయరు సొరుగులాగి లోపల పడేసి సొరుగు మూసేశాడు.


అరుణ తీసుకొచ్చిన నీళ్లు కొద్దిగా తాగి టీ తీసుకున్నాడు.

(సశేషం)

పెద్ద కథ:

కమ్మని కథ

చిత్రకళ
హనుమంతరావ్



"ఈ పూట భోజనం మహామాగా ఉందండి!" సన్యాసిరావు గోంగూర పచ్చడి కలుపుతూ అన్నాడు నేను అతడిమాటను కాదనలేదు సమాధానంగా చిరునవ్వు నవ్వేను ఈ లోపున సర్వరు వస్తే-

"ఓ ఉల్లిపాయ తెచ్చిపెట్టు అప్పారావ్ " అంటూ ఆజ్ఞ జారీ చేశాడు ఆ సదరు అప్పారావు ఉల్లిపాయ ముక్కలు తెచ్చి సన్యాసిరావు విస్తట్లో వేశాడు అడక్కుండా నా విస్తట్లోనూ రెండు ముక్కలు వేశాడు "గోంగూర పచ్చడిలో ఉల్లిపాయ లేక పోతే అసలు రుచి రాదండీ."

"అవును"

"ఇవాళ గోంగూర పచ్చడి బ్రహ్మాండంగా చేశాడు అయితే

కూర తగలబెట్టేశాతు బెంతకాయ అసలు ముద్దకూర చెయ్యనే కూడదు. అంతేకాదు, కాయలు ఎంత ముదురివో చూడండి పాతేస్తే మొక్కలు మొలుస్తాయి కూడా ”

“హొటలు వాళ్లు కూరలు 'హొల్ సేల్' లో కొంటారు ముదురూ లేతా అంటూ ఏరరు.”

“లేత కాయలు ఏరి కొనవచ్చు కద ముద్దకూర చేసేబదులు వేపుడు కూర చెయ్యవచ్చుకద ”

“లేత కాయలు ఏరి కొని, వేపుళ్లు చేస్తే హొటలు దివాలా తియ్యాల్సిందే ”

“మీరు మరీ చెబుతారండి ఎందుకండీ దివాలా తియ్యడం? మనం ఇస్తున్నది రెండున్నర వాళ్లు పెట్టే భోజనం విలువ రూపాయికి మించి ఉండదు ”

అతడితో వాదిస్తూ పోతే అంతు అంటూ ఉండదు సమాధానంగా చిరునవ్వు నవ్వేను.

నేనూ, సన్యాసిరావూ ఒక వూరి వాళ్లం కాదు; కలసి చదువుకోలేదు ఒకే ఆఫీసులో పని చెయ్యడంలేదు మా స్నేహంసుమారుగా రెండు నెలల ప్రాయానిది అతి విచిత్రంగా మేమిద్దరం స్నేహితులమయ్యాం.

సుమారు రెండు నెలల క్రితం ఒక రోజు నేను హొటల్లో భోజనం చేస్తూంటే, ఓ వ్యక్తి నాప్రక్క కుర్చీలో కూర్చున్నాడు వింతగా అతడిని గమనించ సాగేను రూపంలో అయితే అతడిలో ఏవిధమైన అంగవికారమూ లేదు. పైపెచ్చు స్ఫురద్రూపి. అయిదున్నర అడుగుల పొడవూ, పొడుక్కుతగ్గలావూ బాగానే ఉన్నాడు నాకువింతనుగొలిపిందల్లా అతడి చర్యలు. కుర్చీలో కూర్చోగానే చేతిలోవున్న ప్లాస్టిక్ డబ్బా బల్లమీద పెట్టాడు అది చిన్న సైజు పోపుల పెట్టె ప్రమాణంలో ఉంది డబ్బా మూత తీశాడు దానికి అరలున్నాయి ఒక దాన్లో గోంగూర పచ్చడి.మరోదాన్లో ఆవకాయ ఇంకో దాన్లో మాగాయ . కందిపొడి వగైరాలున్నాయి సర్వరు వచ్చి వడ్డించి వెళ్ళి పోయాడు నేను తననే గమనిస్తున్నట్లు గ్రహించాడు కాబోలు,

“ఇవాళ కూరా, పచ్చడి చూడండి వాటితో ఓ ముద్దయినా నోట బెట్టగలమా? అంచేత ఏదో తెచ్చుకుని వేసుకోవాల్సిందే ... ఇవాళ భోజనం ఇలా వుంటుందని నాకు ముందుగానే తెలుసు అందుచేతే ఈ డబ్బా తేవడం” అన్నాడు

“ఇవాళ భోజనం ఇలా వుంటుందని మీకు ముందుగానే తెలుసా?” ఆశ్చర్యాన్ని ప్రకటించాను

అతడు నవ్వి, “స్కూళ్లకి, టైమ్ టేబిల్” అని వుంటుంది హొటళ్లకి ” 'మెనూ టేబిల్' వుంటుంది దాన్లో మార్పుండదు కావాలంటే మీరే చూడండి. రేప్రొద్దున్న దొండకాయ కూరా, పొట్లకాయ పప్పు గుమ్మడికాయ సాంబారు,” అన్నాడు అతగాడు చెప్పినట్టు భోజనం మింగుడు పడ్డంలేదు అతడు గోంగూర

పచ్చడీ, ఆవకాయా తను వడ్డించుకుని నాకూ వడ్డించాడు మొహమాట పడబోయాను

"మొహమాటం వద్దండి. బ్రహ్మచారుల కష్టాలు నాకు తెలుసు"

"మీరు చెప్పింది నిజమే నాకింకా పెళ్ళికాలేదు"

"మీరు బ్రహ్మచారి అని సులువుగానే గుర్తించాను ఎలా అంటారేమో మనకి తినాలన్న "అబ"వుంటుంది కాని హొటలు భోజనం మింగుడు పడదు అదే పెళ్ళయిన వాడైతే యాంత్రికంగా నాలుగు మెతుకులు తినేసి లేచిపోతాడు"

అతడు చెప్పింది నిజమే మరి అతడు వేసిన గోంగూర పచ్చడి, ఆవకాయలతో సుష్ఠుగా భోజనం చేశాను అతడి భోజనమయ్యాక క్రిందకు దిగి వచ్చాం. నేను సిగరెట్లు, కిళ్ళీలు తీసుకొని అతనికి 'ఆఫర్' చేశాను కిళ్ళీలు వేసుకున్నాం, సిగరెట్లు ముట్టించుకున్నాం

"నా పేరు సన్యాసిరావు 'స్టేట్ బ్యాంకి, లో పనిచేస్తున్నాను" అంటూ తనను పరిచయంచేసుకున్నాడు.

"నా పేరు ప్రకాశం అగ్రికల్చరల్ యూనివర్సిటీలో స్టేటిస్టీషియన్ని"

"మీ ఇంటి పేరు."

చెప్పాను వాళ్ళయింటి పేరు చెప్పి, "మనం మనం ఒకటీ" అన్నాడు అతర్వాత అర్థమయింది మా శాఖలు ఒకటేనని!

అదేమా తొలిపరిచయం ఆ రోజు ఎలాంటిదోకాని, రాను రాను దగ్గర పడ్డాం. సర్వసాధారణంగా బ్రహ్మచారులు ఏదో ఒక హొటల్లో వాడుగ్గా ఒకటో తారీకున టిక్కెట్లు కొనుక్కుంటారు సన్యాసిరావు అలా కాదు! ఈ పూట చేసిన హొటల్లో రెండో పూట భోజనం చెయ్యడు అతడి సిద్ధాంతం ప్రకారం ఏదయినా హొటల్లో భోజనం ఒకపూట బావుంటే రెండో పూట బావుండదు! అదీ నిజమేనేమో? అతడికి అన్ని హొటళ్ల "మెనూ"లు తెలుసు కాబట్టి ఏ హొటల్లో "మెనూ" నచ్చితే అక్కడ చేస్తాడు నేనూ, సన్యాసిరావూ ఉంటున్నది చిక్కడపల్లిలోనే. ఒక హొటల్లో వాడుగ్గా భోజనం చేసే వాడిని సన్యాసిరావుతో పరిచయమయ్యాక హొటల్లో టిక్కెట్లు కొనడం మానేశాను సాయంత్రం అయ్యేసరికల్లా నాగదికి వస్తాడు సాయంత్రాలు సరదాగా తిరిగి తిరిగి, ఏదో హొటల్లో భోజనం చేసి రాత్రి తొమ్మిదిన్నరకు గదులు చేరుకుంటాము

ఇద్దరమూ భోజనాలు ముగించుకుని మెట్లుదిగుతూంటే గోపాలం ఎదురొచ్చాడు.

"ఏరా ప్రకాశం ఈ మధ్య కన్పించడమేమానేశావ్ మా ఇంటికి వచ్చి యెన్నిరోజులు అయింది? నీ గదికి నాలుగైదుసార్లు వచ్చాను గదికి తాళం వేసే వుంటోంది భోజనానికి వెళ్ళవేమోనని ఈ హొటలుకికూడా వచ్చాను కన్పిస్తేనా?...."

"రెండుసార్లు మీయింటికి వచ్చాను. రేణూ చెప్పలేదా?...."

"చెప్పిందనుకో నేను యింట్లో లేక పోతే వెయిట్ చెయ్యొచ్చుగా?" సన్యాసిరావు మాయిద్దరివైపూ మార్చి మార్చి చూసి-

"హెూమ్లీ మీల్స్ తర్వాత మిరాయికిళ్ళీ, సిగరెట్టూ ఉండాల్సిందే...."అంటూ కిళ్ళీ కొట్టు వైపు వెళ్ళాడు

"తీరిగ్గా మాట్లాడు కుందాం కాఫీ తీసుకుందువుగాని పద...." అంటూ గోపాలాన్ని హెూటలులోపలికి లాక్కునిపోయాను కాఫీ మాట వినగానే గోపాలం కోపం తగ్గింది వాడూ నాలాగే కాఫీ ప్రాణి! కాఫీ త్రాగుతూ-

"అవునూ. ఎవరీ సన్యాసి? అన్నాడు

నేను ఒకింత ఆశ్చర్యపోయి,

"అతడి పేరు నీకెలా తెలుసు"? అన్నాను

"హెూటల్లో భోజనం-హెూమ్లీ మీల్స్ - అన్నవాడు సన్యాసి కాక ఏమవుతాడు? "

"అతడి పేరు సన్యాసిరావు ఇవాళ భోజనం బావుందని, హెూమ్లీ మీల్స్ అన్నాడు భోజనం బావుండడానికి కారణం గోంగూర పచ్చడి "

నేనూ వాడూ నవ్వుకుంటూంటే మూడు కిళ్ళీలూ, మూడు ఫిల్టర్ కింగ్స్ గోల్డు ఫ్లేక్ సిగరెట్లూ పట్టుకుని వచ్చాడు సన్యాసిరావు

"అంతలా నవ్వు కుంటున్నారేమిటండీ....."

"మావాడు కాఫీ చూరు నీళ్ళలా వుందంటున్నాడు ... " అంటూ సర్ది చెప్పాను

"ఆయనకి "ఫిల్టర్" కాఫీ అలవాటు కాబోలు ."

"మీరు చెప్పింది నిజమే "

గోపాలం కాఫీ త్రాగడమయింది బయటకు వచ్చి పేవ్‌మెంట్ మీదనిలబడ్డాం మా ఇద్దరికీ కిళ్ళీలూ, సిగరెట్లూ ఇచ్చాడు సన్యాసిరావు,

కిళ్ళీలువేసుకుని, సిగరెట్లుముట్టించుకున్నాం కిళ్ళీలో పిప్పరమెంటు ఎక్కువ వేయించాడేమో, ఘాటుగా వుంది!

"ఏం కిళ్ళీ అండీ బాబూ తమలపాకు నమిలినట్లువుందా? గడ్డినమిలినట్లుంది కాని, మీరెన్ని చెప్పండి తమలపాకంటే తుని ఆకండీ! ఆఆకు ఎంతమృదువుగా వుంటుంది! నోట్లో వేసుకుంటే కరిగిపోదూ?" నేను నవ్వేను. గోపాలం అతగాడు చెప్పింది చెవులు రిక్కించుకుని మరీ వింటున్నాడు అతడు గోపాలంవైపు చూసి-

"మీరేం మనుషులండి బాబూ ఇంత వరకూ వారిని పరిచయం చేశారుకాదు" అంటూ నాపై నిష్టూరం వేశాడు

కాస్త నొచ్చుకుని,

"ఏదీ ఇంతవరకూ మీరిద్దరూ నాకు మాట్లాడే అవకాశాన్ని రాని



చ్చారు కాదు

"వాడు గోపాలం నా ప్రాణ స్నేహితుడు . ఒకేవూరువాళ్ళం.. వీధి బడి దగ్గర్నుండి బిఎస్సీ వరకూ కలసి చదువుకున్నాం ... ప్రస్తుతం ఇన్సూరెన్సు కంపెనీలో ఉద్యోగం అశోక్‌నగర్‌లో నివాసం "

"ఈయన సన్యాసిరావుగారు స్టేట్ బ్యాంకిలో ఉద్యోగం ... తుని స్వగ్రామం " అంటూ ఒకరి నొకరికి పరిచయం చేశాను

"మనం ముగ్గురం "తూగో"ల మన్నమాట "

గోపాలం ప్రశ్నార్థకంగా నావైపు చూశాడు

"తూర్పుగోదావరి జిల్లాల వాళ్ళ మని " నేను చెప్పాను గోపాలం నవ్వేడు

"సన్యాసిరావుగారికి తూర్పుగోదావరిజిల్లా వాళ్ళంటే మా చెడ్డ అభిమానం "

"గోపాలంగారు ఇన్సూరెన్సుకి చెందిన వారన్నమాట ..ఆయన దగ్గర జాగ్రత్తగా ఉండాలి" అన్నాడు సన్యాసిరావు

"ఎంచేత?" గోపాలం అడిగాడు.

"ఇన్సూరు చెయ్యమని వేపుకు తింటారు "

"సన్యాసిరావుగారు కలుపుగోలు మనిషి ఆయన మాటల తీరేఅంత. ఏమీ అనుకోబోకురా గోపాలం" నేను సర్దిచెప్పాను గోపాలం జ్ఞానిలా నవ్వేడు

"ఇలాంటివి మాకు మామూలేరా ప్రకాశం! మాటలకే నొచ్చుకుంటే ఎవరిచేతా "ఇన్సూరు" చేయించలేము" అని సన్యాసిరావు వైపుతిరిగి "మీరు ఇన్సూరెన్సు వాళ్ళని మరీ అలా అనడం బావుండలేదండి

మేము ప్రజా సేవకులం' ప్రకృతి కలిగించే విపత్తులకు సంసారాలు చితికిపోకుండా కాపాడతాము" అన్నాడు

సన్యాసిరావు మాట్లాడలేదు

"అంతెందుకు మీ విషయమే తీసుకోండి. ఇప్పుడు మీరు ఆరోగ్యంగా వున్నారు, ఘనంగా ఆర్జిస్తున్నారు ఈ రోజుల్లో మానవ జీవితానికి అంతం ఎప్పుడో చెప్పలేకుండా వున్నాము ఇవాళ రాయిలా వున్నావాడు రేపు "రప్" మంటున్నాడు పోయినవాడి సంగతి వదిలెయ్యండి అతడు పోయాక ఆతడి మీద ఆధారపడ్డ కుటుంబం సంగతి చెప్పండి కీడెంచి మేలెంచమన్నారు రేపు మీ కేదయినా అయిందనుకోండి అప్పుడు మీ భార్యా పిల్లల సంగతేమిటి?"

"గోపాలంగారూ మీరింత చెప్పారు నన్నూ రెండు ముక్కలు చెప్ప నివ్వండి మొదటిది నా అయుర్ధాయం ఎనభయ్యేళ్ళు. ఆ లోపున యమధర్మరాజు వచ్చినా నన్నేమీ చెయ్యలేడు. రెండోదినాకింకా పెళ్ళి కాలేదు"

"అయుర్దాయం వుంటే మంచిదే కానీ కీడెంచి మేలెంచ మన్నారు"

"ఆ భయమేమీలేదు"

"మరీ మంచిది మీరు కట్టిన డబ్బు మీకు వచ్చేస్తుంది కద "బోనస్‌తో సహా రేపటి కోసం ఇవాళ దాస్తున్నామనుకోవచ్చుకద"

"దానికి ఇన్సూరెన్సు ఎందుకు? మా బ్యాంకే వుందిగా చక్కగా ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకోవచ్చు"

"ఇన్సూరెన్సు వాళ్లు కూడా మీరుకట్టిన డబ్బులో కొంత అప్పుగా ఇస్తారు"

"దానికి ఎన్ని తతంగాలు గోపాలంగారూ ఏదో బలమైన కారణం ఉండాలి మీరెన్ని చెప్పండి ఇన్సూరెన్సు వాళ్ళ దగ్గరనుండి డబ్బు రాబట్టుకోడం అంత తేలికకాదు"

గోపాలం మరికవాదించలేదు అయితే నిరుత్సాహ పడనూలేదు! "మరోసారి తీరిగ్గా మాట్లాడుకుందాం సన్యాసిరావుగారూ మీకు "ఇన్సూరెన్సు" వాళ్ల మీద చెడ్డ అభిప్రాయం వుంది మీరేమీ అనుకోకపోతే ఓ చిన్నమాట-మీకు "ఇన్సూరెన్సు"గురించి సరిగ్గా తెలీదు మీకు తీరిగ్గా అన్నివిషయాలూ చెబుతాను మరోమాట మేము ఎవరినీ "ఇన్సూరు" చెయ్యమని బలవంత పెట్టము "ఇన్సూరు" చేయడం వల్ల వచ్చే లాభాలు చెప్పి, చేస్తే మీకే లాభదాయకమని చెబుతాము మిమ్మల్ని "ఇన్సూరు" చెయ్యమని అడుగుతున్నాననిమాత్రం అనుకోకండి" సన్యాసిరావు మరేమీ అనలేదు అప్పటికే తొమ్మిదిన్నర అయింది "ఇక వెడదామండీ ప్రకాశంగారూ రేపు రాత్రి మన భోజనం" స్వాగత్‌లో" అరింటికల్లా మీ గదికివస్తాను"

"అలాగే"

మా యిద్దరికీ సెలవు చెప్పి సన్యాసిరావువెళ్ళిపోయాడు నేనూ

గోపాలం పేమ్మెంటు మీద మిగిలేం

"ఇప్పుడు చెప్పరా మా యింటికి ఎందుకు రావడంలేదు ? మునుపు రోజూ వచ్చేవాడివి "

కారణమేమీ లేదు సన్యాసి రావుతో పరిచయమైనప్పటి నుండి సాయంత్రాలు కలిసి తిరుగుతున్నాం ఎక్కడో భోజనం చేస్తున్నాం" నేనూ మీతో పాటే తిరిగే వాడినికద సాయంత్రాలు "బోరు" కొట్టి చస్తున్నాను నీగదికి ఎన్నిసార్లు వచ్చేనో ఎప్పుడూ తాళంవేసే ఉంటోంది పోనీ హొటలు దగ్గర దొరుకుతావేమోనని వస్తే ఇక్కడ దొరకడం లేదు అఖరికి ఇవాళ దొరికావు "

"నేను ఈ హొటల్లో నెలటిక్కెట్లుకొనలేదు నేను సన్యాసిరావు నచ్చిన హొటల్లో చేస్తున్నాము ఆ సంగతి వదిలేసి విశేషాలుచెప్పు"

"మా అమ్మకి మళ్ళీ "బి పి. వచ్చింది ఎంచేతని అడగవేం?"

"నువ్వే చెప్పు "

"మా పక్కింటి సీతకు పెళ్ళి నిశ్చయమైంది "

"సీతకి పెళ్లి నిశ్చయమైతే మీ అమ్మకి బి పి రావడమెందుకు?" ఆశ్చర్యపోయాను

"సీతకు కుదిరిందని కాదు రేణూకి కుదరలేదని."

"ఈ మధ్య ఏమైనా సంబంధాలు చూశావా?"

"చూస్తూనేవున్నాను. ఈ మధ్య ఎవరో ఓ సంబంధం చెప్పారు. నేనూ ఆ కుర్రాడిని చూడకుండానే మధ్యవర్తి పెళ్ళి చూపులకు తీసుకొచ్చాడు అతడు మంచి ఉద్యోగం లోనే వున్నాడు రేణూని అడిగితే 'నీ ఇష్టం అన్నయ్యా!' అంది అయితే నాకే నచ్చలేదు "

"ఎంచేత?"

పెళ్ళి కొడుకుని చూడగానే నీరు కారిపోయాననుకో వయసు చూడబోతే ముప్ఫయిఅయిదు రేణూ ఇరవయేళ్ళది అంతేకాదు రేణూ నాజూగ్గావుంటుందా, అతగాడు అరడుగులవాడు భారీ విగ్రహం కలవాడు నల్లగా తుమ్మ మొద్దులా ఉన్నాడు ఇవన్నీ చాలనట్లు నిగనిగలాడుతూ బట్టతల పిచ్చిపిల్ల తను నాకు భారమనుకుందో ఏమో "నీయిష్టం" అనేసింది నాకే నచ్చక, పిల్ల ఇష్టపడటం లేదని చెప్పాను అంత గతిలేనివాడినా చెప్పు ఎవరికో ఒకరికి కట్టబెట్టడానికి "

గోపాలం చెప్పింది నిజమే రేణుకకి ఏం తక్కువ? సన్నగా, పొడుగ్గా చెంపకి చారడేసి కళ్ళతో కళ కళ్లాడుతూ వుంటుంది అయినా ముప్ఫయ్ అయిదేళ్ళవాడు ముప్ఫయ్యేళ్ళ దాన్ని చేసుకోవాలి గాని ఇరవయ్యేళ్ళ రేణుకని "తగుదునమ్మా" అంటూ చూడ్డానికి వస్తాడా?

"అన్నట్లు రేణూ పరీక్ష ఏమయింది ?

"ఫస్టు క్లాసు వచ్చింది "

"మరి శంకరం ? "

"మళ్ళీ ఫెయిలయ్యాడు." వాడు

ఇంటర్మీడియేటు ఎప్పటికి పాసవుతాడో అసలు వాడికి చదువు మీద శ్రద్ధ వుంటేగా ?, ఈ సారైనా ఓ ట్యూటరుని పెటాలి అవును నన్ను ఇన్ని ప్రశ్నలడిగావు. హేమ పరీక్ష ఏమయింది. ?

"ఫస్టు క్లాసు వచ్చింది"

"మీ మామయ్య ఉత్తరం వ్రాశాడా? పెళ్ళెప్పుడు చేస్తానంటున్నాడు?

"పాపం మామయ్య తప్పేముందిరా? రెండేళ్ళ క్రితమే చేస్తానన్నాడు కద నేనే బి ఏ చదివించమన్నాను"

"ఒరేయ్ ప్రకాశం, ఇంకెంత కాలంరా నీకీ హెూటలు మెతుకులు? హేమ చదివిన చదువు చాలు."ఏమ్మే" చదివించమనకు హేమ పట్టుబడితే తప్ప"

"అలాటిదేం లేదు బి.ఏ కూడా తాను చదువుతాను అనలేదు. నా మాట కాదనలేక చదివింది."

హేమ కళ్ల ముందు మెదిలింది సృష్టిలో వున్న అందమూ మంచితనమూ తనలోనే వున్నాయన్పిస్తుంది. నేను పుట్టిన అయిదేళ్లకు హేమ పుట్టింది తను పుట్టగానే ప్రకాశంగాడికి పెళ్ళాం పుట్టిందంటూ తెగమురిసిపోయిందట అమ్మమ్మ! అప్పటి నుండి హేమ నాకు కాబోయే పెళ్ళాంగానే చెలామణి అయింది మధ్యాహ్నాం తనదగ్గర నుండి వచ్చిన ఉత్తరాన్ని మననం చేసుకున్నాను తను ఫస్టు క్లాసులో పాసయినట్లు వ్రాస్తూ, "నువ్వు "బిఏ" చదవమన్నప్పుడు కాదనలేక పోయాను బావా, నీ మాట కాదనలేక నీమీద ప్రేమకొద్దీ దయచేసి "ఎమ్మే" మాత్రం చదవమనకు ఎంతకాలం మనమిలా దూరదూరంగా వుంటూ ప్రేమ లేఖలు వ్రాసుకోవడం? రానురాను నీదగ్గరకు రావాలన్న తహతహ ఎక్కువైపోతోంది యెంచేతంటా వేమో నీ మీద ప్రేమ కొద్దీ, అంతేకాదు కొంత భయంవల్ల కూడా ఈమధ్య కొన్ని వార్తలు వస్తున్నాయి ఉద్యోగమంటూ హైదరాబాదు చేరిన యువకులు పదిరోజుల్లో ప్రేమలో పడి పెళ్ళాడేస్తున్నార్ట అలాంటి వార్తలు విన్నప్పుడు నువ్వుకూడా అలా చేస్తావేమో నన్ను గోదావర్లో ముంచేస్తావేమోనని భయం వేస్తుంది. నువ్వు అలాచేస్తే నాగతి ఏంకాను? నువ్వు అలా చెయ్యవని నా మనసుకు తెలుసనుకో. ఆడభయం అంటే ఇదే కాబోలు నాన్న ఈ మధ్య పురోహితుడ్ని పిలిపించి, ముహూర్తాలు ఎప్పుడున్నాయో చూడమన్నారు ఆగస్టు నెలలో ఉన్నాయట. నాన్న దగ్గర్నుండి ఉత్తరం వస్తుంది దయచేసి మన పెళ్లి వాయిదా వెయ్యమనకు అంతగా ఎమ్మే చదవమంటే ప్రయివేటుగా కట్టి పాసవుతాను అంటూ వ్రాసింది చదవమని ఇక హేమను బాధ పెట్టదల్చుకోలేదు మామయ్య ఉత్తరం అందగానే అంగీకారాన్ని తెలుపడానికే నిశ్చయించుకున్నాను

"ఏమిట్రా అంతగా ఆలోచిస్తు



న్నావ్ హేమ కాని గుర్తు కొచ్చిందా ఏమిటి? "

నేను నవ్వేను

. 'అసలు సంగతి మర్చిపోయాను అమ్మకి 'బి పి' వచ్చిందని చెప్పాను కద మందులు కొనాలి .. ఓ యాభై రూపాయలు కావాలి... "

"దానికేంరా .. పద నా గదికి ... నేనూ వస్తాను . మీ అమ్మగారినీ, రేణూనిచూసి చాలారోజులయింది "

నా గదికివెళ్ళి డబ్బు తీసుకుని, మందులు కొని గోపాలం యింటికి వెళ్ళాము. రేణుక నన్నుచూస్తూనే

"ఏమిటిప్రకాశంఅన్నయ్యా . . ఈ మధ్య రావడమేమానేశావ్ "అంది

"వాడికి కొత్త స్నేహితుడు దొరి కాడే రేణూ ...వీడికి తీరికే చిక్కడం లేదు.. "

"అదేం లేదు రేణు.... ఆ మధ్య ఒకటి రెండుసార్లు వచ్చానుకద "

"హేమ ఉత్తరం వ్రాసిందా? తనకి క్లాసు వచ్చిందా? అది ఈ మధ్యనన్నుపూర్తిగామరచిపోయింది ఆ మధ్య ఉత్తరం వ్రాసినా జవాబు వ్రాసింది కాదు ఎప్పటికైనా ఈ వూరు రావాల్సిందే కద రానియ్యి చెబుతాను "

"హేమ ఈవూరువస్తుంది నిజమే నీకు పెళ్ళయి ఏవూరు వెడతావో ఎవరికెరుక?"

పెళ్ళనగానే రేణుక చెక్కిళ్ళు కెంపులయినాయి

"నువ్వెప్పుడూ ఇంతే" అంటూ లోపలకు వెళ్ళింది

నేను పార్వతమ్మగారి గదిలోకి వెళ్ళాను

"ఏమయ్యా.... ఈ మధ్య రావడమే మానేశావ్"

"ఏరోజు కారోజు వద్దామనుకుంటూనే వున్నాను ... మీ ఆరోగ్యం

ఎలావుంది?"

చూస్తూనే ఉన్నావుకదా ఆరోగ్యం పోయే వయసే కాని వచ్చే వయసుకాదు .. ముందు దాని పెళ్లి అవ్వాలి ఈ మధ్య ఓ సంబంధం చూశాము అదేమీ కాదనలేదుకాని వాడికి నచ్చలేదు. చెప్పకపోవడమేం. వయసు ఎక్కువ.. అదీ కాక కాకి ముక్కుకి దొండపండు లా ఉంటాడనిపించింది

"రేణూ పెళ్లిని గురించి దిగులు పడకండి . మంచి సంబంధం వస్తుంది "

" అంతా భగవంతుడి దయ "

గోపాలం రేణుకలతో చెప్పి గడికి బయలుదేరుతూ,

"రేపుసాయంత్రం వస్తావుకదురా గోపాలం సన్యాసిరావు కూడా వస్తాడు సరదాగా తిరుగుదాం" అన్నాను

"అలాగే "అన్నాడు గోపాలం

* * *

నేనూ, గోపాలం రాజమండ్రి వాస్తవ్యులం గోపాలం వాళ్ళు మా వెనుకవీధిలో వుండేవారు మా మయ్యవాళ్ళదీ మా యింటి ప్రక్క ఇల్లే

రేణుకా, హేమా, సమవయస్కులు. వాళ్ళు ఇంటర్మీడియేట్ వరకూ క్లాసుమేట్సు వాళ్ళు ఎంత ప్రాణ స్నేహితురాళ్లంటే - వాళ్ళ మధ్య దాపరికాలుండవు.

గోపాలం తండ్రి రాజకీయవాది స్వాతంత్ర్య సమరంలో పాల్గొని నాలుగైదు సార్లు జైలుకి వెళ్ళారు అంతేకాదు - పాతికెకరాల మాగాణీ అయిదెకరాలకి తెచ్చారాయన గోపాలం బి ఎస్సీ పాసయిన కొద్దినెలలకే గోపాలం తండ్రి చనిపోయాడు ఇంట్లో జరుగుబాటుకి వున్న అయిదెకరాలూ అమ్మాల్సి వచ్చింది

'బి ఎస్సీ పాసవగానే ఎమ్మెస్సీ చదువుకి విశాఖపట్నంవెళ్లిపోయాను. గోపాలం చదువు మానేశాడు వాడి దినచర్యల్లా దినపత్రికలు చూసి ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టడం. ఏడాదిపాటు విసుగుచెందని విక్రమార్కుడిలా ప్రయత్నించి, ఆఖరికి 'ఇన్సూరెన్సువాళ్ళుపెట్టిన పరీక్షలో నెగ్గి ఉద్యోగస్థుడైనాడు తల్లినీ, చెల్లెల్నీతీసుకుని హైదరాబాదువచ్చేశాడు నేను 'ఎమ్మెస్సీ' పాసయి, హైదరాబాదు వచ్చి ఉద్యోగంలో చేరాను మళ్ళీ నేనూ, గోపాలం కలుసుకున్నాము

రేణుక అందంలో అపరంజి కాకపోవచ్చు సన్నగా, పొడుగ్గా, తీర్చిదిద్దిన అవయవ సౌష్ఠవంతో, తీర్చిదిద్దిన కనుముక్కు తీరుతో కళ్లకింపుగా ఉంటుంది రూపానికి తగినట్లు ఆమెదిమెత్తనిమనసు, అన్నగారంటే తగని ప్రేమ, అతడికి ఏం కావాల్సొచ్చినా ఆమె చేసి పెట్టాల్సిందే! వాడి పనల్లా జీతం రాగానే ఆమె చేతుల్లో పెట్టడం. చేస్తున్నది "ఇన్సూరెన్సు" కంపెనీలో ఉద్యోగం. అందుకు తోడు గోపాలం తిరిగే మనిషి వాడు ఎన్ని గంటలకు ఇల్లు చేరినా, తను భోజనం

చెయ్యకుండా వాడి కోసం ఎదురు చూస్తుంది రేణుక! అన్నగారు కష్ట పడి పోతున్నాడని విల విల్లాడి పోతుందిరేణుక ఈమధ్య గోపాలం తల్లి- పార్వతమ్మ గారికి "బ్లడ్ ప్రషరు" వచ్చింది ఎవరికో పెళ్లి కుదిరిందని తెలిస్తే చాలు రేణుకకి కుదరలేదని బెంగపడి పోతుంది "బ్లడ్ ప్రెషరు" ఎక్కువయి పోతుంది!

* * *

అ మరునాడు సాయంత్రం—

గోపాలం నాగదికి వచ్చాడు వాళ్ళమ్మగారికి కాస్త నయమట, నేనూ, వాడూ అ మాటా ఈమాటా మాట్లాడుకుంటూ గడిపాము ఇంతలో సన్యాసిరావు వచ్చాడు

"గోపాలం గారు కూడా వచ్చారే" అంటూ

"అవును ఇవాళ్టి నుండి గోపాలం కూడా మనతో తిరుగుతాడు"

"చాలాసంతోషం... మరి అయన భోజనం?.."

"నాకు తొమ్మిదిన్నరలోపు భోజనం చేసే అలవాటు లేదు..." అన్నాడు గోపాలం

"మన ప్రోగ్రామేమిటి?" అన్నాను.

"సరదాగా కాలాపహాడ్‌కి వెళ్లి దేముడ్ని చూద్దాం... అక్కడినుండి పబ్లిక్ గార్డెన్సుకి వెళ్లి కూర్చుందాం అ తర్వాత "స్వాగత్"లో భోజనం"

ముగ్గురమూ, కబుర్లు చెప్పుకుంటూ కాలాపహాడ్‌కి వెళ్ళాం అ తర్వాత పబ్లిక్ గార్డెన్సుకి పోయికూర్చున్నాం ఎనిమిదన్నర య్యేక "స్వాగత్"కి వెళ్ళి భోజనమయ్యాక బస్సులో చిక్కడపల్లి చేరుకున్నాం సన్యాసిరావు తన గదికి వెళ్ళి పోయాడు. నేను వెళ్ల బోతూంటే "మా యింటికిరారా." అన్నాడు గోపాలం

కాదనలేక వాడిని అనుసరించాను

రేణుకా, గోపాలం భోజనాలు చేస్తూంటే నేను పార్వతమ్మ గారితో మాట్లాడుతూ కూర్చున్నాను

"ఏమయ్యా ప్రకాశం. పప్పన్నం ఎప్పుడు తినిపిస్తావయ్యా చక్కగా అర్జిస్తున్నావ్ వెతక్కుండానే చక్కటి పెళ్ళి కూతురు హేమ వుంది మరింక అలశ్య మెందుకయ్యా.." అంది పార్వతమ్మగారు

"వచ్చే నెలలో అనుకుంటున్నారు"

"చాలా సంతోషం.. నీ యెరికలో ఏదయినా మంచి సంబంధం వుంటే చెప్పుబాబూ అస్థిపాస్తులు లేక పోయినా ఫర్వాలేదు.... నాలుగురాళ్లు తెచ్చుకునే వాడూ, బుద్ధి మంతుడూ అయితే చాలు"

"తప్పకుండా చెబుతానండి..."

గోపాలం భోజనం చేసి చేతులు తుడుచుకుంటూ వచ్చాడు "పదరా కాసేపుడాబా మీద కూర్చుందాం" అంటూ

నేనూ గోపాలం డాబా మీదకు

వెళ్ళి లో కా భి రా మా య ణ ం లో పడ్డాము ఏదో గుర్తుకి వ చ్చి న వాడిలా

"అవునూ . ఈ సన్యాసిరావుని గురించి నీకు తెలిసిందంతా చెప్పు" అన్నాడు

వాడు అలా అడగ్గానే నా మన సులో ఓ ఆలోచన మెదిలింది అలా జరిగితే బాగానే వుంటుంది కాని, సన్యాసిరావు కొండమీద కూర్చున్న వాడు!

"జగన్నాధంగారి సంతాన మల్లా ఇద్దరాడ పిల్లలూ,ఒక కొడుకు సన్యా సిరావు జగన్నాధంగారికి తునిలో చెప్పుకోదగ్గ ఆస్థివుంది. కొబ్బరి తోటలూ, తమలపాకు తోటలూ, మాగాణీ పొలమూ వు న్నా యి. కూతుళ్లిద్దరికీ పెళ్ళిళ్ళయ్యాయి ఇక సన్యాసిరావు విష యం బి ఏ ఫస్టుక్లాసులో పాసయ్యాడు. బ్యాంకి లో ఉద్యోగం "సి ఏ ఐ ఐ బి" పాసయ్యాడు. నేడోరేపో ఆఫీసరవు తాడు కొడుకు పెళ్లి చేసేద్దామని జగన్నాధంగారు గత రెండు మూడే ళ్ళుగా ప్రయత్నిస్తున్నారట అయితే సన్యాసిరావుకి నచ్చిన పిల్ల యింత వరకూ తారసపడలేదు "

"అతగాడికి, అప్సరస కావాలా?"

"పొడుగ్గా వుంటే గెడలా వుందం టాడు,పొట్టిగావుంటేపీపాలా వుందం టాడు. సన్నగావుండేక్షామానికి ప్రతి నిధి అంటాడు లావుగావుంటే రోడ్డు రోలర్ అంటాడు ముఖం చిన్న దయితే "పిట్టబుర్ర" అంటాడు పోనీ విశాలంగ్గావుంటే "తాంబూల ప్పళ్ళెం. మరి తెలుపయితే తెల్సో డుతూ వుందంటాడు అంతేకాదు ఆడపిల్లన్నాక వంటలో ప్రావీణ్యత వుండాలంటాడు ఇంకా అతడికి పై అంతస్థు అమ్మా యి ల పై ఓ అభి ప్రాయంవుంది వాళ్ళు ఇంటిపనులు చెయ్యర్ట ఇక్కడకాలు అక్కడ పెట్ట రట అతనికి పాతికవేలవరకూ కట్న మిస్తామంటూ వచ్చారు "

"అతడి తల్లి తండ్రులు. . "

"క్రితంసారి తండ్రి వచ్చినప్పుడు నా గదికి తీసుకొచ్చాడు అయన బెంగల్లా వీడి పెళ్ళిగురించే. మాటల సందర్భంలో అన్నాడాయన 'వాడు ఏ పిల్లని చేసుకున్నా అభ్యంతరం లేదు మనవాళ్ళపిల్ల, కాస్త మంచి సాంప్రదాయంనుండి వచ్చినదయితే చాలు అంద చందాలంటావా వాడు చూసుకోవల్సినవి మాకున్నముగనలు సల్లా వాడే కద. వాడిసుఖం కంటే మా కింకేం కావాలి?' అంటూ "

"సన్యాసిరావు ఎలాంటి వాడు?"


"సన్యాసిరావు చాలా మంచి వాడనే చెప్పచ్చు కిళ్లీ అప్పుడప్పుడో సిగరెట్టూ తప్పిస్తే దుర్గుణాలు లేవనే చెప్పచ్చు. అయితే ఓ బలహీనత వుంది."

"ఏమిటది?"

"భోజనం "

"తిండిపోతా?"

"కాదు కాదు సన్యాసిరావు తిండి పోతుకాదు అతడికి రుచికరమైన భోజన ముండాలి అందువల్లనే ఈ



పూట చేసిన హోటల్లో రెండోపూట చెయ్యడు అతడికి హోటళ్ళ మెనూలన్నీ తెలుసు వాటినిబట్టి స్వరాజ్ తాజ్ ద్వారకా లేదా స్వాగత్ ఈ జంటనగరాల్లో అతగాడు అడుగు పెట్టని హోటలు లేదంటే అతిశయోక్తి కాదేమో! ఓ సుగుణం భోజనం ఎంతయినా బావుండనీ తినేదేదో సున్నితంగానే తింటాడు బావుంది కదాని పొట్ట నిండా పట్టించే రకంకాదు "

"అయితే మంచి పెళ్ళి కొడుకందూ "

"నెమ్మదిగా అంటావేమిటి? బ్రహ్మాండమైన పెళ్ళికొడుకు బ్యాంకిలో ఉద్యోగం ప్రస్తుతం గుమాస్తా అయినా కొద్దినెలల్లో ఆఫీసరు కాబోతున్నవాడు పైగా తల్లి తండ్రులకు ఒకడే కొడుకు. ఆస్తంతా అతడిదే కద "

"చూడు ప్రకాశం! ఇవాళ వారం, టైమూ తారీకూ నెలా చెప్పు.. "

"జూలై నెల ఇరవయ్యో తారీకు బుధవారం రాత్రి పదిన్నర... "

"అవునా. ఈ గోపాలం ఓ శపథం జేస్తున్నాడు...."

"ఏమిటది? "

"సన్యాసిరావు చేత రేణూ మెడలో మూడు ముళ్ళూ వేయిస్తాను.. లేదా అతడి చేత ఇరవై వేలకి 'ఇన్స్యూర్' చేయిస్తాను ."

"చూడమ్మా గోపాలం. .సన్యాసిరావు చేత "ఇన్స్యూర్" చేయించడం నీవల్లకాదు బ్రహ్మరుద్రాదులు నీకు సాయపడినా జరిగే పని కాదు . ఇక రేణుక మెడలో మూడు ముళ్లూ

వేయించడమంటావా....తప్పకుండా ప్రయత్నించు... నువ్వు విజయాన్ని సాధించగలిగితే రేణుకంత అదృష్ట వంతురాలు మరొకర్తి ఉండదు "

"నీ సహకారం కావాలిరా!"

"తప్పకుండా. రేణూ నా చెల్లెలు లాంటిది."

* * *

వారం పదిరోజులు గడచి పోయి నాయి సాయంత్రాలు నేనూ, గోపాలం సన్యాసిరావూ కలుసుకుం టూనే వున్నాము గోపాలం తను నవ్వుతూ, ఎదుటివాడిని నవ్వించే రకం రోజులు గడచిన కొద్దీ గోపా లం, సన్యాసిరావులు మరింత దగ్గ రయ్యారు.

ఆ రోజు శనివారం సాయంత్రం మాతో అన్నాడు గోపాలం

"రేపు నాపుట్టినరోజు మీరిద్దరూ మాయింటికి భోజనానికిరావాలి. "

సన్యాసిరావు కాస్త మొహమాటం పడి,

"మరోసారి వస్తాం గోపాలం గారూ ." అన్నాడు

"అదేం కుదరదు....మన పరిచ యం కొద్దిరోజులదైనా స్నేహితుల మయ్యాం. ఇక ప్రకాశం చిన్నప్పటి నుండే స్నేహితుడు. మీయిద్దర్నీ పిలుస్తా ప్రకాశం వస్తాడు మీరూ రావాల్సిందే "

నేను కలుగ జేసుకుని,

"సరే గోపాలం... సన్యాసిరావు గారూ, నేనూ వస్తాం అయితేఓ షరతు నీయింటికి "స్వీట్లు" తిన డానికైతేరాము. మాకు రుచికరమైన భోజనం కావాలి "హెూల్మీల్స్" చేసి చాలా కాలమైంది " అన్నాను

"మీకు ఏం కావాలో చెప్పండి చేయిస్తాను ."

"నా తరపున మజ్జిగ పులుసు, చామదుంపల వేపుడు. సన్యాసిరావు గారు సిగ్గు పడుతున్నారు కాబట్టి ఆయనతరపునా నేనే చెబుతున్నాను బంగాళా దుంపల వేపుడు, కొబ్బరి కాయ పచ్చడి వీలుంటే పులిహెూర "

"ఓస్ ఈపాటిదానికేనా నువ్వు చెప్పిన వాటికి నా తరపున గోంగూర పచ్చడి ఆవడలు కలుపుతున్నాను ఇద్దరూ పొద్దున్న పదిన్నర కల్లా వచ్చెయ్యండి"

సన్యాసిరావు గుటకలు వెయ్య డం గమనించాను!

* *

ఆ మరునాడు—

ఉదయం తొమ్మిదిన్నర కల్లా వచ్చాడుసన్యాసిరావు. అతడు వచ్చే సరికి నా స్నానం వగైరాలు కాలేదు తీరిగ్గా పేపరు చూస్తున్నాను.

"ఇంకా కూర్చున్నారేమిటండీ. తొమ్మిదిన్నర కావస్తూంటేనూ మన కోసం పాపం గోపాలంగారు ఎదురు చూస్తూ ఉంటారు "

"ఎంత పావుగంటలో తయారు కానూ ... ఇంతలో మీరు పేపరు చూస్తూ వుండండి" అంటూలేచాను

పదిన్నరకి ఓ అయిదు నిము షాలు ముందుగానే గోపాలం ఇల్లు చేరుకున్నాము మమ్మల్ని చూసి

గోపాలం ఆశ్చర్యపోయాడు.

"ఒరేయ్ ప్రకాశం నువ్వు ఎన్న డైనా టైముకి రావడమంటూ ఉంది రా? అలాంటిది ఇవాళ..."

"నిజమేరా గోపాలం సన్యాసి రావుగారు వచ్చి గుర్తు చెయ్యకపోతే ఎన్ని గంటలకు వచ్చేవాడ్నో"

సన్యాసిరావు నవ్వు ముఖంతో-

"నేను వెళ్ళేసరికి గోపాలంగారూ ఆయన తీరిగ్గా పేపరుచూస్తున్నారు. స్నానం వగైరాలు కానేలేదు, ఏ మాట కామాటే చెప్పాలి పావుగం టలో తయారయ్యారు" అన్నాడు

"మీరు చెప్పకుండానే ఆ విష యం నేను గ్రహించగలిగాను వీడి బద్ధకం నాకు తెలీదూ?...."

గోపాలం తిరిగి అన్నాడు

"వంటయితే సిద్ధమయింది కాని మరీ పదిన్నర కల్లా ఏం భోజనం చేస్తాం? ఇప్పుడు ఓ అరకప్పు కాఫీ త్రాగి, పన్నెండింటికి కాస్త ఆక లయ్యాక భోజనం చేద్దాం అంత వరకూ రమ్మీ ఆడదాం మీరే మంటారు ?

"అవును, గోపాలం చెప్పింది నిజమే సన్యాసిరావుగారూ పదిన్న రకే భోజనమేమిటి? పన్నెండింటికి చేద్దాం అంత వరకూ రమ్మీ ఆడదాం"

"నేను పేకాట ఆడనండి"

"ఏదో సరదాకోసం స్టేక్ లేకుండా మీరు కాదనకండి"

గోపాలం రేణుకను పిలిచాడు కొద్ది క్షణాల తర్వాత రేణుక గుమ్మం దగ్గరకు వచ్చి నిలబడింది

"రేణూ. కాఫీ డికాక్షన్‌వుందా,?" అన్నాడు గోపాలం

"ఉందన్నయ్యా"

"మాకు ముగ్గురికి కాఫీకావాలి.... భోజనం పన్నెండింటికి చేస్తాం"

"అలాగే" రేణుక లోపలికివెళ్ళి, పది నిముషాల్లో కాఫీ తెచ్చి మాకు ముగ్గురికి ఇచ్చింది

"రేణుక. బి. ఏ ఫస్టుక్లాసులో పాసయింది గోపాలం చెల్లెలు నాక్కూడా చెల్లెలే"

"ఈయన సన్యాసిరావుగారు మా స్నేహితుడు స్టేట్‌బ్యాంకిలో ఉద్యోగం" అంటూ రేణుకా సన్యా సిరావులను ఒకరి కొకరికి పరిచయం చేశాను రేణుక చేతులు జోడించి "నమస్కారం" అన్నది సన్యాసి రావు రెప్ప వెయ్యడం మరచి కొద్ది క్షణాలు రేణుకను చూస్తూ ఉండిపోయాడు

రేణుక ఒత్తయిన తలకట్టు దువ్వి, రిబ్బనుతో వెనుక ముడి వేసింది తలంటు పోసుకున్నది కాబోలు ముంగురులు నుదుటిపై పడి అల్ల ల్లాడుతున్నాయి మెడలో ఒంటి పేట గొలుసూ, చేతులకు రెండేసి బంగారు గాజులూ వేసుకుంది నుదుట తిలకం దిద్దుకుంది బాంబే డయింగ్ ప్రింటెడ్ చీర కాబోలు కట్టుకుంది. దానిమీద లతలూ, పువ్వులూ ఉన్నాయి ఇంతలో పార్వ తమ్మగారు మేము కూర్చున్న వరం డాలోకి వచ్చారు

"మీ ఆరోగ్యం ఎలా వుంది?" అన్నాను.

"కాస్త నయం బాబూ ఇవాళ గోపాలం పుట్టినరోజు నా చేత్తో వండి పెట్టలేకపోయాను పాపం రేణూయే తంటాలు పడుతోంది"

"అమ్మా నేను సన్యాసిరావు గారని చెబుతూ వుంటానే ఈయనే మనవాళ్ళ స్వగ్రామం తుని బ్యాంకిలో పని చేస్తున్నారు" అంటూ సన్యాసిరావుని తల్లికి పరిచయం చేశాడు గోపాలం.

సన్యాసిరావు ఆవిడకు నమస్కరించాడు. ఆవిడ తునిలో వున్న తన పుట్టింటి వైపు బంధువుల గురిం అడిగింది సన్యాసిరావు వినయంగా చెప్పాడు

"వస్తాను బాబూ! కూర్చోలేను. నుంచోలేను... వంట్లో బావుండలేదు కద. వెళ్ళి పడుకుంటాను" అంటూ లోపలికి వెళ్ళిందావిడ

ఈలోపున రేణుక మేడ మీద గదిలో పేకలూ, కూర్చోడానికి చాపలూ సిద్ధం చేసింది మేము మేడమీదకు వెళ్ళి, సరదాగా కబుర్లు చెప్పుకుంటూ సిగరెట్లు కాలుస్తూ పేకాటలో పడ్డాం

సుమారు పన్నెండింటికి రేణుక వచ్చి భోజనాలకు లేవచ్చు నని చెప్పింది పేకాట ఆపి క్రిందకు వెళ్ళాం కాళ్ళూ చేతులూ కడుక్కుని భోజనాల గదిలోకి వెళ్ళి 'డైనింగ్ టేబిల్' దగ్గరకుర్చీల్లో చతికిలబడ్డాం రేణుక వడ్డించింది పులిహోర, ఆవడలూ, రెండు వేపుడు కూరలూ కొబ్బరికాయ పచ్చడీ గోంగూర పచ్చడీ, వేరు వేరు ప్లేట్లలో కంచం చుట్టూ పెట్టింది

"ఇవాళ వంటంతా రేణూ చేసింది నీ పుట్టిన రోజున వంటంతా నేనే చెయ్యాలంటూ. లోటుపాట్లు వుంటే మొహమాట పడకుండా చెప్పండి సన్యాసిరావుగారూ..."

"పాపం ఆవిడకు చాలా శ్రమ నిచ్చారు.." అన్నాడు సన్యాసిరావు


"ఇవాళ రేణూని చాలా కష్ట పెట్టేశాం.." అన్నాను.

"భలేవాడివే ప్రకాశం అన్నయ్యా ఈ పాటిదానికి శ్రమేమిటి?...."

కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు చెయ్య సాగేము రేణుక మా ప్రక్కనే నిలబడి కొసరి కొసరి వడ్డిస్తోంది

"వంటన్నది ఒక కళ...హస్త వాసి ఉండాలి....ఒకొక్కరు చేస్తే బ్రహ్మాండంగాకుదుర్తాయి" అన్నాడు గోపాలం.

"మీరు చెప్పింది అక్షరాలా నిజం గోపాలంగారూ...మా బామ్మ వంట బ్రంహ్మాండంగా చేసేది ఆవిడ చేసినట్లు మా అమ్మా చెయ్యలేదు, మా మేనత్తలూ చెయ్యలేరు బామ్మ చేసినవి మళ్ళీ మళ్ళీ తినాలన్పించేవి పనసకాయకూర, అరటి దూటకూర చేసిందంటే వాటి రుచి చెప్పనలవి కాదు అన్నమంతా వాటితోనేతినేయాలన్పించేది....అంతెందుకు? ఆవిడ చారు పెట్టినా, పోపు వేస్తూంటే సందు కొసకు ఘుమఘుమ లాడేది.



బంధువులెవరైనా వస్తేకడుపారాతిని ఆవిడకు మరీమరీ చెప్పి వెళ్ళేవారు, వంట చెయ్యడం ఒక ఎత్తయితే,వడ్డించడం మరో ఎత్తు....దగ్గరే కూర్చుని, "మరికాస్త కూర కలుపుకో" "మరికాస్త పచ్చడి కలుపుకో" అంటూ కొసరి కొసరి తినిపించేది భోజనం సరిగ్గా చెయ్యకపోతే ఆవిడకు తృప్తి ఉండేదికాదు. "వంట బావుండలేదు కాబోలు" అంటూనొచ్చుకునేది ఆవిడ చదువుకోలేదు, పెళ్లికి ముందు ఎన్నడూ వంట చేసి యెరుగదట ఆవిడకు ఎవరు నేర్పారు? తల్లి వంట చేస్తూంటే గమనించేదట మీరు చెప్పింది నిజం... హస్తవాసి ఉండాలి "

"మీరు చెప్పింది నిజమే మా అమ్మకి వంట్లో బావుండక, రేణూ ఏదో సరదా కొద్దీ చేసింది "

"మీరు ఆవిడ చేశారని చెప్పగానే .నిజం చెప్పద్దూ. . నేనేం అనుకున్నానో కాలేజీలో చదివిన అమ్మాయి వంట ఏం చెయ్యగలదనుకున్నాను . ఆవిడకు చదువులోనేకాదండీ ఫస్టు క్లాసు....వంటలో కూడా ఫస్టు క్లాసే ఇంతకాలమూ కాలేజీలో చదివిన అమ్మాయిలు వంటచెయ్యలేరనుకునేవాణ్ని. అలాంటిది ఇవాళ నా ఊహనిరేణుక గారు వమ్ము చేసి పారేశారు ."

రేణుక సిగ్గుతో ముఖం దించుకుని, సన్యాసిరావుని ప్రక్కచూపు చూసింది!

ఏది బావుంది? ఏది బావుండలేదు. మొహమాట పడకుండా చెప్పండి " అన్నాడు గోపాలం

"బావుండక పోవడ మంటూ లేదు .. అన్నీ చాలా బాగున్నాయి. కూరలు సరిగ్గా వేగాయి, ఉప్పూ కారమూ సరిగా పడ్డాయి, ..కొబ్బరికాయ పచ్చడిబాగా కుదిరింది గోంగూర పచ్చడిలో వెల్లుల్లి వెయ్య

త రుచివచ్చింది....
ులో ఆనపకాయముక్క
ం వల్ల రుచి, కొత్తిమీర
వెయ్యడం వల్ల ఘుమ ఘుమ వచ్చాయి...
ఆవడలు మెత్తగా దూదిలా నోట్లో వేసుకుంటే కరిగి పోయేలా వున్నాయి . ఇక పులిహోరలో పులుపూ కారమూ సరిపోయాయి నూపప్పు వెయ్యడం వల్ల కొత్తరుచి వచ్చింది...
మొత్తానికి చేసినవన్నీ చాలా బావున్నాయి ఇలాంటి భోజనం చేసి ఎంత కాలమయిందో... "

రేణుక మరో రెండేసి ఆవడలూ, పులిహోరా వడ్డించింది

"అయ్యబాబోయ్ మీరలా వడ్డించేస్తూంటే తిన లేనండోయ్ ఇప్పటికే పొట్ట ఉబ్బిపోయింది "

రేణుక నవ్వింది

"మరేం ఫర్వాలేదు . ఇంట్లో చేసినవే కద జబ్బు చెయ్యవు పైగా ఇవాళ ఆదివారం కూడానూ " అన్నాడు గోపాలం.

పెరుగు అన్నంలోకి వచ్చాము.

"ఒక్క అడుగు కూడా వేసేస్థితిలో లేనండీ... భోజనం బావుంది కదా అని రెండు ముద్దలు ఎక్కువే తిన్నాను..." అన్నాడు సన్యాసిరావు

నా పరిస్థితీ అలాగే వుంది

"మిమ్మల్నిప్పుడెవరు వెళ్లమన్నారు . అయినామీరిప్పుడు వెళ్లి చేసే పనేముంది? మేడ మీద గదిలోకి ఎవరూ రారు ..కాసేపు విశ్రాంతి తీసుకుందాం " అని రేణుక వైపు తిరిగి,

"రేణూ . మేడ మీద గదిలో ఒకటే చాప వుంది మరో రెండు చాపలూ, మూడు తలగడలు వెయ్యి ఆకులూ, వక్కపొడీ పెట్టు " అన్నాడు గోపాలం రేణుక వెళ్లింది మా భోజనాలయ్యాయి చేతులు కడుక్కొని మేడ మీదకు దారితీశాం. కబుర్లు చెప్పుకుంటూ ఆకులూ,వక్కపొడీ వేసుకుని, సిగరెట్లు ముట్టించుకున్నాము ఆ తర్వాత పేకాట మొదలు పెట్టాము ఒ అరగంట ఆడే సరికి నిద్ర ముంచుకొచ్చింది చాపలమీద వాలిపోయాము నిద్రలు లేచేసరికి అయిదుకా వస్తోంది. నేనూ, సన్యాసిరావూ "వెడతామంటూ" లేచాము

"కాఫీలు త్రాగి వెడుదురుగాని ఇప్పుడు హొటలుకేం వెడతారు " గోపాలం మాటలు విని మళ్లీ కూర్చుండి పోయాము గోపాలం. క్రిందకు వెళ్లి కాఫీ కలపమని రేణుకకు చెప్పి వచ్చాడు

ఓ పావు గంట తర్వాత రేణుక కాఫీ తెచ్చి మాముగ్గురికీ యిచ్చింది

"ఫిల్టర్" కాఫీ కాబోలు.. చాలా బాగుంది గోపాలంగారూ..." అన్నాడు సన్యాసిరావు కాఫీ చాలా బాగుంది, రుచీ పచీ లేని హొటలు కాఫీకి అలవాటు పడ్డ వాళ్లం మరి!

"ఇవాళ రేణూని సినిమాకితీసుకు వెడతానన్నాను ..... మీరూ రాకూడదూ. సరదాగావెడదాం. .."

"నాకేం అభ్యంతరం లేదు... మీరేమంటారు సన్యాసిరావు గారూ?...."

"సరే పదండి. నేనూ సినిమా చూసి చాలా రోజులయింది" అన్నాడు సన్యాసిరావు.

"అయితే ఆరయ్యే సరికల్లా "సంగమ్" టాకీసుకి వచ్చేయండి" అన్నాడు గోపాలం

నేనూ సన్యాసిరావూ బయలుదేరాము. దారిలో సన్యాసిరావు అన్నాడు

ఇవాళ మా బామ్మ గుర్తుకొచ్చిందండీ."

"ఇవాళ ఆవిడ పోయిన రోజా?"

"ఛా.... అది కాదండీ హొటాల్లో మీల్స్ చేసి ఎంత కాలం అయిందో! వంటకాలన్నీ బహురుచిగా ఉన్నాయి మా బామ్మ వంటని గుర్తుకుతెచ్చాయి." అతగాడి వైపు వింతగా చూశాను

"మొదట గోపాలంగారు వంటంతా రేణుకగారే చేశారని చెప్పినప్పుడు- నిజం చెప్పద్దూ- రుచీపచీ ఉండవేమోనని నీళ్లుకారిపోయాను. కానీ ఆశ్చర్యం. ఎంతరుచిగా ఉన్నాయండి కాలేజీలో చదివినఅమ్మాయి వంట అంత రుచిగా చేసిందంటే ఆశ్చర్యం. కాదూమరి ఆవిడకు చదువులోనే కాదండీ బాబూ ఫస్టు క్లాసు వంటలోకూడా ఇచ్చెయ్యచ్చు"

"అవును రేణుక వంట చాలా బాగా చేసింది."

నేనూ, సన్యాసిరావు వెళ్ళేసరికి టికెట్లుకొని హాలు దగ్గర మా కోసం గోపాలం, రేణుకా ఎదురు చూస్తున్నారు. సరదాగా మాట్లాడుకుంటూ సినిమా చూశాము సినిమాలో కథానాయిక అష్టకష్టాలూ పడుతుందీ సినిమా చూస్తూ మాటి మాటికీ రేణుక రుమాలుతో కళ్ళొద్దుకోవడం గమనించక పోలేదు నడక సాగించేము

"రేణుకగారిది రూపానికి తగ్గట్టు అతి మెత్తని మనసండీ ఆవిడ పాపం కథానాయిక కష్టాలు చూడలేక పోయారు," అన్నాడు సన్యాసిరావు

నేను ఆశ్చర్యపోయాను అతగాడు రేణుకను పరీక్షగా గమనిస్తూనే ఉన్నాడన్నమాట!

* * *

ఆ మరునాడు మామయ్య దగ్గర్నుండి ఉత్తరం వచ్చింది "ఆగస్టు ముప్ఫయ్యో తారీకు ముహూర్తం మీ యిద్దరి నక్షత్రాలకీ చాలా బావుంది నేనూ, మీ అమ్మా పాతకాలం వాళ్ళం. అందువల్ల పెళ్ళికి కావాల్సిన బట్టలూ, వెండిచెంబూ, కంచం, హేమకి కావాల్సిన నగలూ నువ్వూ హేమకలిసి కొనుక్కుంటేనే బావుంటుందని నేనూ, మీ అమ్మ అనుకుంటున్నాం. అంచేత నువ్వొక నాలుగు రోజులు సెలవుపెట్టి రా" అంటూ వ్రాశాడు.

ఈ విషయం ఆ సాయంత్రం గోపాలానికీ, సన్యాసిరావుకీ, చెప్పాను

"మీరు అదృష్టవంతులు ప్రకాశంగారూ! ఈ పెళ్ళి చూపులు వగైరాలు లేకుండా చక్కగా మామయ్య కూతురుంది" అన్నాడు సన్యాసిరావు

"వీడు చాలా అదృష్టవంతుడండి హేమ నాకు చిన్నప్పటినుండీ తెలుసు రేణూ, హేమా ప్రాణస్నేహితురాళ్లు ఇంటర్మీడియేటు వరకు క్లాసుమేట్సు ఇప్పటికీ ఉత్తరాలు వ్రాసుకుంటారు" అన్నాడు గోపాలం

నాలుగు రోజులు సెలవు పెట్టి ఆ మరునాడే రాజమండ్రికి ప్రయాణమయ్యాను మా ఇల్లూ, మామయ్యగారిల్లూ సందడిగా ఉన్నాయి గోడలకు వెల్లలు వేశారు, తలుపులకూ గుమ్మాలకూ రంగులు వేశారు హేమకి నన్ను చూడగానే సిగ్గుముంచుకొచ్చింది నిన్నమొన్నటి వరకూ నాతో గంటల తరబడి మాట్లాడే హేమ, నోరు విప్పితే ముత్యాలు రాలతాయేమో నన్నట్లు చాలా తక్కువగా మాట్లాడుతోంది. నన్ను చూస్తేనే సిగ్గుపడుతోంది ఏమిటీ ఆడపిల్లలు! నిన్నమొన్నటి వరకూ ఈ సిగ్గు ఎక్కడ దాగుంది? పెళ్లంటే సిగ్గు ముంచు కొస్తుంది కాబోలు నేనూ హేమా కలిసి నగలకీ, వెండి సామానుకీ ఆర్డరిచ్చాం బట్టలు కొన్నాము అనుకున్నట్లు పనులు నాలుగురోజుల్లో పూర్తికాలేదు మరో నాలుగు రోజులు సెలవు పొడిగించాల్సి వచ్చింది

రైలు కదుల్తూంటే హేమ కళ్ళు నీళ్ళు పెట్టుకుంది

"మన పెళ్ళి ఇరవై రోజుల్లోకి వచ్చేసింది మనకిక ఎడబాటు ఉండదు నేనెక్కడవుంటే నువ్వూ అక్కడే ఉంటావు" అంటూ ఓదార్చేను

* * *

నేను గోపాలం ఇంటికి వెళ్ళేసరికి రేణుకా, సన్యాసిరావూ వరండాలో కూర్చుని ఉన్నారు సన్యాసిరావు ఏదో చెబుతున్నాడు రేణుక ముసిముసి నవ్వులు నవ్వుతోంది నన్ను చూసి,

"రా ప్రకాశం అన్నయ్యా వూరు నుండి ఎప్పుడొచ్చావు? హేమ ఎలా వుంది? నాలుగురోజుల్లో వస్తానన్నవాడివి ఇన్ని రోజులు చేశావేమిటి? హేమను వదలి రాలేకపోయావా? ఇక్కడ నీకోసం అన్నయ్యా సన్యాసిరావుగారూ కలవరిం చేస్తున్నారు" అంది రేణుక

నేను నవ్వి, "పొద్దున్న వచ్చాను గోపాలం ఏడీ?" అన్నాను


"స్నానం చేస్తున్నాడు" అంటూ రేణుక లోపలికి వెళ్ళింది

"విశేషాలు చెప్పండి" అన్నాడు సన్యాసిరావు

"విశేషాలు ఏముంటాయి పెళ్లికి కావాల్సినవి కొన్ని కొన్నాం కొన్నిటికి ఆర్డర్లిచ్చాం. ఒక్క నిముషం కూడా తీరికలేక పోయిందనుకోండి"

రేణుక నాకు కాఫీ యిస్తూ,

"మేము ఇప్పుడే తీసుకున్నాం" అంది



ఇంతలో గోపాలం వచ్చాడు

"రారా బాబూ నాలుగు రోజుల్లో వస్తానన్నవాడివి ఏకంగా పది రోజులు చేశావేమిటి? మాకు తోచక వస్తున్నాం సాయంత్రం సినిమాకి పోదాం"

"రేణుకగారూ ... మీరూ రాకూడదూ" అన్నాడు సన్యాసిరావు

రేణుక చిరునవ్వు నవ్వి వూరుకుంది

"అదీ వస్తుందండి దానికి స్నేహితురాళ్లతో వెళ్లే అలవాటు లేదు నేను వెళ్లినప్పుడే దాన్ని తీసుకు వెడతాను"

ఈ పదిరోజుల్లోనూ రేణుకా, సన్యాసిరావూ చాలా దగ్గరయ్యారన్పించింది

సినిమా అయ్యాక,

"మా యింటికి రారా ప్రకాశం అన్ని విషయాలూ చెబుదువుగాని" అన్నాడు గోపాలం సన్యాసిరావు వెళ్లిపోయాడు నేను గోపాలం వాళ్ల యింటికి వెళ్లాను. ఆ రాత్రి వాళ్లింట్లోనే భోజనం చేశాను నేనూ హేమా కలిసి కొన్నవీ అర్డర్లిచ్చినవీ చెప్పాను

నేనూ, గోపాలం లోకాభిరామాయణంలో పడ్డాము

"ఒరేయ్ ప్రకాశం ఒక సంగతి చెప్పు ఒక పెళ్ళికాని అబ్బాయి ఒక పెళ్లి కాని అమ్మాయిని చూడ్డానికి రోజూ వస్తున్నాడు పూసుకుని మాట్లాడు తున్నాడు. అంతే కాదు ఆమె వంటని తెగమెచ్చుకుంటున్నాడు దాని అర్థ మేమిటి?"

"ఆ పిల్ల చేత అతగాడు ఆకర్షింపబడ్డాడనీ, ప్రేమిస్తున్నాడనీ అనుకోవచ్చు ఇంతకీ ఎవరి విషయం అడుగుతున్నట్లు?"

"ఇంకెవరి విషయమో అయితే మనకెందుకు? మన సన్యాసిరావ్!

నువ్వు పదిరోజులులేవా మా ఇంటికి అతడు రానిరోజంటూలేదు పిలవగానే రెండుసార్లు భోజనానికి వచ్చాడు రేణూతో సరదాగా మాట్లాడుతున్నాడు దాని వంటని తెగమెచ్చుకుంటున్నాడు నా అనుమానం రేణూని ప్రేమిస్తున్నాడేమోనని "

"నాకూ అదే అనుమానం వచ్చింది ఇవాళ సాయంత్రం అతడిని చూడగానే "

"నువ్వు రంగంలోకి దిగాలి ఇవాళో రేపో అతగాడు నీదగ్గర రేణూ ప్రసక్తి తీసుకొస్తాడు ప్రేమిస్తున్నట్లు చెప్పచ్చుకూడా ఎంత ప్రేమించినా కట్నం దారి కట్నానిదే కావచ్చు అతగాడి ఆస్థిపాస్తులు, ఉద్యోగమూ చూస్తే ఈ రోజుల్లో ఎంతలేదన్నా పది పదిహేను వేల కట్నంఇవ్వాల్సి వుంటుంది నీకు మా స్తోమత తెలియంది కాదు కట్నం ఇచ్చే పరిస్థితిలో లేను అయితే కిందా మీద పడి నీ బోటి స్నేహితుల సహాయంతో పెళ్లి మాత్రం ఘనంగానే చేస్తాను "

కొద్ది క్షణాలు ఆలోచించాను

"అతడే వచ్చి అడిగితే, మనమే పై మెట్టు మీద వున్నట్టు లెక్క రేణుకను దూరపు బంధువుల అబ్బాయి చేసుకుంటానంటున్నాడనీ అతడు ఇంజనీరనీ, అతడికి రేణూ అంటే చాలా ఇష్టమనీ, కట్నం అక్కర్లేదన్నారనీ చెబుతాను..."

"నీ అయిడియా బ్రహ్మాండంగా వుంది నువ్వింక రంగంలోకి దిగు "

అన్నాడు గోపాలం ఉత్సాహంతో

* * *

ఒకరోజు రాత్రి భోజనాలయ్యాక, మీతో మాట్లాడాలంటూ నా గదికి వచ్చాడు సన్యాసిరావు కాసేపు ఆ మాటా ఈ మాటా మాట్లాడి, గోపాలం వాళ్ళ గురించి అడిగాడు

"గోపాలం వాళ్ళది ఉన్నత వంశం సాంప్రదాయమైనకుటుంబం గోపాలంతండ్రి వెంకట్రామయ్యగారు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకి వెళ్ళారు ఆస్తి అంతా ఉద్యమంలో తిరగడానికే హరించుకుంది ఆయన ఎన్నడూ పదవుల కోసం ప్రాకులాడ లేదు ఇక గోపాలం నాకు చిన్నప్పటి నుండీ తెలుసు మేమిద్దరం ప్రాణ స్నేహితులం "

సన్యాసిరావు కొద్ది క్షణాలు మాట్లాడలేదు చివరకు కాస్త సిగ్గు పడుతూ రేణుక గారిపై మీ అభిప్రాయం? " అన్నాడు

"రేణూకేమండీ. మీరుచూస్తూనే వున్నారు కద చదువుకున్న అమ్మాయికి వినయ విధేయతలుండడం అరుదేమో ఆమెది సుతి మెత్తని మనసు రేణూని ఎవరు చేసుకుంటారో కాని, అదృష్ట వంతుడని చెప్పక తప్పదు "

"ఆ అదృష్ట వంతుడ్ని నేనే ఎందుకు కాకూడదు? ఆవిడ రూపమూ, మంచితనమూ నాహృదయంలో హత్తుకు పోయాయి ఇక

ఆవిడ వంట! ఏమాట కామాటే ఆవిడ వంట రుచి చూచినప్పటి నుండి ఈ హెూటలు మెతుకులు మింగుడు పడ్డం లేదండీ బాగా వండి పెట్టే భార్య దొరకడం ఎంత అదృష్టం మీా తూ హునుకుని నన్ను, రేణుకను ఓ యింటి వాళ్లను చెయ్యాలి ,"

"మీరు చెప్పింది బాగానేవుంది మీారిద్దరూ దంపతులయితే చాలా బావుంటుంది కానీ ఓ చిక్కొచ్చి పడింది "

"ఏమిటా చిక్కు?"

"రేణూకి దూర్రపు సంబంధం ఒక టుంది అతడు ఇంజనీరు....రేణూ అంటే చాలా ఇష్టమట "

"రేణుకగారంటే నాకు మాత్రం ఇష్టం కాదూ? నాకు మాత్రం లో టేముంది? పోనీ మాసాంప్రదాయం లో లోటుందా? అతగాడు ఇంజనీరే కావచ్చు ప్రస్తుతానికి నేను గుమా స్తానే కావచ్చు ఒకటిరెండు నెలల్లో నేను మాత్రం ఆఫీసరుని కానూ?

"అవుననుకోండి ..." మాటలు నాన్చేశాను.

"ఏమిటండీ" అన్నాడుఆతృతతో

"ఆ ఇంజనీరుకి మరి కట్నం అక్కర్లేదట "

"కట్నం నాకు మాత్రం కావాలా? కట్నంకోసం ఎగబడే వాడి నయితే పాతికవేలవరకూ ఇస్తామంటూ వచ్చారు. ఎంచేత అవుననలేదు? . నాకు కావాల్సింది కట్నం కాదు.... నాకు నచ్చిన అమ్మాయి నా అభి రుచులకు తగినట్లున్న అమ్మాయి.. రేణుకగారి రూపము, మంచితనము నాహృదయంలో హత్తుకుపోయాయి. సద్గుణవతీ, బాగా వండిపెట్టే భార్య దొరకడం ఎంత అదృష్టం రేణుక గారిని చేసుకునేవాడు అదృష్టవంతు డని మీరే అన్నారు నేనూ అదే అంటున్నాను ఆ అదృష్టవంతుడు నేనేకావాలి ప్రకాశంగారూ ఇది మీ వల్లే అవుతుంది ఎలాగైనా మీరు రంగంలోకి దిగి, మమ్మలిద్దర్నీ కల పాలి " అంటూ ప్రాధేయ పడ్డాడు సన్యాసిరావు

"చూడండి సన్యాసిరావు గారూ . మీకయితే కట్నం అక్కర్లేకపోవచ్చు కానీ మీతల్లిదండ్రులకు మీరొక్కరే మగ సంతానం మీ విషయంలో వారికి కొన్ని ఆశలు వుండవచ్చు. మీ పెళ్లి ఘనంగాజరగాలనీ, కట్నం కానుకలు బాగారావాలనీ కోరవచ్చు అంతేకాక వాళ్లకు రేణూ నచ్చాలి. నేను హునుకుని గోపాలాన్ని ఒప్పి స్తాననే అనుకుందాం గోపాలం పరి స్థితి మీకు తెలియందికాదు. కట్న కానుకలు ఇవ్వలేడు పెళ్ళి బాగానే చేస్తాడనుకోండి ఇవన్నీ ఆ లో చించారా?

"మా వాళ్ల విషయంలో హామీ ఇస్తున్నాను వాళ్లు నా మాటకు ఎదురుచెప్పరు ఇక గోపాలం గారి విషయం మీరు చెప్పినవన్నీ నాకు తెలుసు "

"సరే అలాగయితే నేను గోపాలం దగ్గర ఈవిషయం కదుపుతాను.

మీరు మీ నాన్నగారికి ఉత్తరం వ్రాయండి. దైవ నిర్ణయం యెలా వుందో "

"వ్రాస్తానండి నాన్నగారిని ఓసారి రమ్మని వ్రాస్తాను "

ఆ తర్వాత గోపాలంతో జరిగింది చెప్పాను చాలా సంతోషించాడు

*   *   *

కొద్దిరోజులు గడిచిపోయాయి

ఆరోజు ఆదివారం ఉదయం పది గంటలవేళ సన్యాసిరావు తండ్రిని వెంటబెట్టుకుని నా గదికి వచ్చాడు

"ఒరేయ్ అబ్బాయ్...నువ్వో అర గంటపోయాకరా...నేను ఈయనతో అన్ని విషయాలూ మాట్లాడతాను" అన్నారాయన

"సరే..." అంటూ వెళ్ళిపోయాడు సన్యాసిరావు అతడు వెళ్ళాక-

"చూడుబాబూ...మావాడు యెవ్వరినో ప్రేమించాననీ, ఆ పిల్లనితప్ప పెళ్ళాడననీ వ్రాశాడు... పరిగెత్తుకుంటూ వచ్చాను...వాళ్ళు నీకు బాగా తెలుసట...వాళ్లు మనవాళ్ళేనా? ఆ పిల్ల ఎలా వుంటుంది? చదువు కున్నదా?...అన్ని విషయాలూ చెప్పు బాబూ" అన్నారాయన

వెంకట్రామయ్యగారి గురించి చెప్పాను గోపాలంగురించిచెప్పాను ఆ తర్వాత రేణుకను గురించి చెప్పాను.

"వాళ్ల ఇంటిపేరు?..."

చెప్పాను

"ఇంతసేపూ చెప్పావు కాదేం బాబూ...వెంకట్రామయ్యగారి పేరు వినడమేకాదు, ఆయనా నేనూ రాజమండ్రి కాలేజీలో బి ఏ, చదువుకున్నాంకలసి ఆయనబావున్నారా?"

"ఆయన పోయి నాలుగేళ్ళు దాటింది ఆ కుటుంబాన్ని నడిపేది గోపాలం "ఇన్సూరెన్సు"కంపెనీలో పనిచేస్తున్నాడు తమ్ముడుఇంటర్మీడియేట్ చదువుతున్నాడు... గోపాలం కట్నం ఇవ్వలేడు పెళ్లి మాత్రం ఘనంగానే చేస్తాడు "

"కట్నం ఆశ మాకులేదు...పాపం గోపాలం ఇంకా కుర్రాడు...అతడిని కట్నం అడిగితే పాపం కూడానూ కానీ ఒక్క విషయం ఏ వాడు ప్రేమించాడుబాగానేవుంది ఎంతైనా మగపెళ్ళివారం కద పిల్లనివ్వండంటూ అడగడంఅదోలావుంటుంది గోపాలం నామమాత్రంగావచ్చి, మా వాడికి చెల్లెల్ని చేసుకోమని అడిగితే తృప్తిగా వుంటుంది "

"ఎంత మాట...నే నిప్పుడే వెళ్ళి గోపాలానికిచెబుతాను...సాయంత్రం వచ్చి మిమ్మల్ని గోపాలం ఇంటికి తీసుకువెడతాం మీరు రేణుకను చూసినట్లూ వుంటుంది

ఆయన తేలిగ్గా నిట్టూర్చారు ఇంతలో సన్యాసిరావు వచ్చాడు.

వాళ్లిద్దరూ అలా వెళ్లగానే, నేను గోపాలం ఇంటికి పరిగెత్తాను గోపాలం అమితమైన సంతోషంతో,

"ఆలశ్యమెందుకు?.ఇద్దరంకలసి ఇప్పుడే వెళ్లి ఆయనకు చెబుదాం " అన్నాడు

"ఇంతకీ సన్యాసిరావంటే రేణూకి

ఇష్టమేనా?" సందేహ నివృత్తికోసం అడిగాను,

"దానికి ఇష్టం కాబట్టే...."

రేణుకవైపు చూశాను సిగ్గుతో ముఖం ఎర్రనయింది కాఫీ తెస్తానంటూ లోపలికివెళ్ళింది,

ఒగంటతర్వాత నేనూ, గోపాలం కలసి సన్యాసిరావు గదికివెళ్లాము గోపాలాన్ని జగన్నాధంగారికి పరిచయం చేశాను కాసేపు కబుర్లయ్యాక రేణుకను సన్యాసిరావుకి చేసుకోమని అడిగి, సాయంత్రం రేణుకను చూడ్డానికి రమ్మని పిలిచాడు ఆయన సంతోషించారు

సాయంత్రం నాలుగుగంటలకు నేనూ గోపాలం వెళ్లి జగన్నాధం గారినీ, సన్యాసిరావునీ వెంటబెట్టుకుని వెళ్ళేము మేమువరండాలో కుర్చీల్లో కూర్చున్నాక రేణుక కాఫీ టిఫిన్లు తెచ్చియిచ్చింది రేణుకను జగన్నాధం గారికి పరిచయం చేసాడు గోపాలం రేణుక చేతులు జోడించి ఆయనకు నమస్కరించింది

"కూర్చోమ్మా," అన్నారాయన

రేణుక పొందిగ్గా కుర్చీలో కూర్చుంది

మేముటిఫిన్లు అరగించసాగాము బంగాళాదుంప బోండా, మైసూరుపాకూ చాలా రుచిగా ఉన్నాయి రేణుకను చూసి జగన్నాధంగారు తృప్తిగా నిట్టూర్చారు ఆమెవినయవిధేయతలు ఆయన్ని అమితంగా ఆకర్షించాయి,

మేముకాఫీలు త్రాగడమయింది గోపాలం లోపలికి వెళ్లితల్లికి చెప్పాడు ఆవిడ గుమ్మందగ్గరకు వచ్చినిలబడింది జగన్నాధంగారు అన్నారు "చూడమ్మా నేనూ వెంకట్రామయ్యా కలసి చదువుకున్నాము ఈవిధంగా మళ్లీ కలిశాం పాపం అతడుంటే ఎంతగా సంతోషించేవాడో "

పార్వతమ్మగారు కళ్లు వత్తుకుంది ఆతర్వాత

"మాకుటుంబ పరిస్థితులు మీకు పూర్తిగా తెలుసుగా అన్నయ్యగారూ మేము కట్నాలు ఇచ్చుకునే స్థితిలో లేము," అన్నది

"అన్నీ తెలుసమ్మా. కట్నాల ఆశ మాకు లేదు గోపాలంకురాడు అతడిని కట్నం ఇవ్వమని అడగడం కూడా పాపమే మీ అమ్మాయి మాకునచ్చింది మీరు మాకు లక్ష్మిని ఇస్తామంటుంటే వేరేకట్నం ఎందుకమ్మా "

పార్వతమ్మగారు తృప్తిగా నిట్టూర్చి,

"ఆయన అంటూండేవారు రేణూని గురించి నాకు బెంగలేదు దానికి మంచి సంబంధం వస్తుంది అని ఆయనమాట ఈనాడు నిజమైంది ఆయనేవుంటే ఎంతగా సంతోషించేవారో మరో మాట అన్నయ్యగారూ మాకు ఒక నెల వ్యవధి కావాలి ఇంటికి పెద్ద అకుర్రకుంక ముహూర్తం మరీ దగ్గరయితే నెగ్గుకురాలేడేమో?" అంది "

"మాకు మాత్రం వ్యవధి కావద్దు టమ్మా మాకున్న మగ నలుసల్లా వాడేకద వీడి పైన ఇద్దరాడపిల్లలు పెద్దదికలకత్తాలోవుంటోంది రెండోది బొంబాయిలో వుంటోంది తమ్ముడి పెళ్ళంటూ చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు వాళ్ళకి "టైము" ఇవ్వాలి కద అల్లుళ్లకి సెలవు దొరకాలి కద ఇది ఆగస్టా సెప్టెంబరులో ఎలాగూ ముహూర్తాలు లేవు అక్టోబరులో లగ్నం పెట్టుకుందాం నేనూ మా ఆవిడా మంచి రోజు చూసుకుని తాంబూలాలు పుచ్చుకోడానికి వస్తాం. మరి వెళ్లిరామా అమ్మా "

"మంచిదన్నయ్యగారూ "

"అమ్మాయి రేణుకా, వస్తామమ్మా"

రేణుక చేతులు జోడించింది

నేను జగన్నాధంగారిని, సన్యాసిరావునీ అనుసరించేను దారిలో జగన్నాధంగారు అన్నారు

"మావాడు ప్రేమలో పడ్డాడని తెలియగానే ఎలాంటి పిల్లోనని భయపడ్డాను మంచి పిల్లనే ఎన్నుకున్నాడు. చిదిమి దీపం పెట్టుకోవచ్చు ఆ వినయమూ, విధేయత ఎంతయినా వెంకట్రామయ్యా కూతురయ్యా "

* * *

ఆ రోజు రేణుక పుట్టినరోజు. నన్నూ, సన్యాసిరావునీ భోజనానికి పిలిచేడు గోపాలం సన్యాసిరావు నూటపాతిక పెట్టి రేణుక కోసం చీరకొన్నాడు

సుష్టుగా భోజనాలు చేశాము ఆ తర్వాత చీర ప్యాకెట్టు రేణుకకి ఇచ్చాడు సన్యాసిరావు రేణుక చీరను చూసి,

"మీకు చీరల సెలక్షన్ బాగా తెలుసు, చీర బాగుంది " అంది రేణుక,

"నీ వంట కంటేనా? " అన్నాడు సన్యాసిరావు

"మీ పొగడ్తలు ఇక ఆపండి " చిరు కోపాన్ని అభినయించింది రేణుక! మేము ముగ్గురమూ నవ్వుకున్నాము

"నా పుట్టిన రోజుకి నువ్వేం తెచ్చావు ప్రకాశం అన్నయ్యా."

"చూడు రేణూ నేనూ గోపాలం కలసి నీకు అమూల్యమైన బహుమతినిస్తున్నాం "

"ఏమిటమ్మా అది? "

"సన్యాసిరావుగారి లాంటి ఉత్తముణ్ని నీకు భర్తగా ఇస్తున్నాం అంతకంటే విలువైన బహుమతి ఏముంటుంది రేణూ? "

రేణుక సిగ్గుపడిపోయి ముఖం దించుకుంది

ఆ మరునాడే నా ప్రయాణం ఆ సంగతి సన్యాసిరావుకీ, గోపాలానికీ రేణూకి, పార్వతమ్మగారికీ, చెప్పి పెళ్లికి తప్పకుండా రమ్మనిఆహ్వానించాను

"నాకు సెలవు దొరికితే తప్పకుండా వస్తానండీ " అన్నాడు సన్యాసిరావు

"రేణుకనూ, గోపాలాన్ని పంపుతానయ్యా ప్రకాశం నేను మాత్రం రాలేను మరేమీ అనుకోకు నా ఆరోగ్యం సంగతి తెలుసు కద " అంది పార్వతమ్మగారు

"మీరు కాపురం పెట్టగానే నన్ను భోజనానికి పిలవాలండోయ్ మీ యింట్లో "హెూమీమీల్స్" తినాలి." అన్నాడు సన్యాసిరావు

"అదెంత భాగ్యం " అంటూ నవ్వేను

కాసేపు కూర్చుని, పని వుందంటూ వెళ్ళిపోయాడు సన్యాసిరావు నేనూ, రేణుకా, గోపాలం కబుర్లలో పడ్డాము చాలా రోజులుగా నా మనసులో వున్న సందేహాన్ని బయట పెట్టాను

"అవును కానీ రేణూ నీ వంటని సన్యాసిరావు ఎంతగానో మెచ్చుకుంటాడు నిజానికి వంట చాలా బాగా చేస్తున్నావ్. నీకు వంట అంత బాగా రాదని తెలుసు, అలాంటిది ఇంతబాగా వంట చెయ్యడంఎప్పుడు నేర్చుకున్నావ్? "

రేణుక సమాధానం చెప్పలేదు. ముసిముసి నవ్వులు నవ్వింది గోపాలం సిగరెట్టు దమ్ములాగి పొగ వదిలి, అన్నాడు

"ఒకరోజు ఏమన్నానోగుర్తుందారా ప్రకాశం సన్యాసిరావు చేత ఇరవై వేలకి, ఇన్సూరు చేయిస్తాను కాకపోతే రేణుక మెడలో మూడు ముళ్లూ వేయిస్తానని సన్యాసిరావు చేత ఇన్సూరు చేయించడం విషయంలో ఓడిపోయాను అతడి చేత ఇన్సూరు చేయించడం నాకేకాదు,, మా జనరల్ మేనేజరుకూ్కడా సాధ్యం కాదేమో? అయితే సన్యాసిరావు నాకు నచ్చాడు, అలాంటివాడి చేతిలో రేణూని పెట్టగలిగితే నాకే బెంగావుండదు కాని పెళ్లికొడుకుల మార్కెట్‌లో అతనిని కొనగలశక్తి నాకులేదు, మనిషి అన్నాక ఏదోఒక బలహీనత వుండడం సహజం సన్యాసిరావులో బలహీనతను పూతంగా తీసుకున్నాను, అతనికి రుచికరమైన భోజనంకావాలి నాలుగైదు సార్లు అతనిని భోజనానికిపిలిచాను. వంటంతా రేణూయే చేసిందని చెప్పాను రేణూ వంటని మెచ్చుకొంటూ ప్రేమలోపడ్డాడు అతర్వాత కథా, కమామిషూ నీకు తెలిసిందే. నీకుతెలియని విషయమల్లా . "

"ఏమిటది ?"

"సన్యాసిరావుని భోజనానికి పిలిచినప్పుడల్లా, వంటసుబ్బమ్మ చేత వంట చేయించానని ప్రతిసారిసుబ్బమ్మకి వంటచేసినందుకు గాను మూడేసిరూపాయలిచ్చానని "

నేను విస్తుబోయి,తేరుకునేలోపున గోపాలం తిరిగి అన్నాడు

"ఈరహస్యాన్ని నీలోనేవుంచుకో వంటన్నది బ్రహ్మవిద్యేమీ-కాదు ఆడపిల్ల నేర్చుకుంటేవంట ఎంతలో వస్తుంది చెప్పు రేణూ ఇప్పుడిప్పుడే వంట చెయ్యడం నేర్చుకుంటోంది"



ఏప్రిలు నెల సిల్వర్ చెట్టు ఎఱుపు, పసుపు మిళితమైన రంగుల పువ్వులతో అందంగా రోడ్ల కిరు వైపులా నిటారుగా నిల్చున్నాయి, నలుపు తెలుపు రంగులు రెక్కలు గల గోర పిట్టలు ఆ చెట్ల పైన ఎగురుతూ ఒకటే గోల చేస్తున్నాయి

బ్లాకాఫీసు నుంచి జీపు రోడ్డు మీదికి రయ్యిన దూసుకు వచ్చింది బీడీవో సోమసుందరం ముఖాన్న చెమట లేకపోయినా రుమాలుతో తుడుచు కున్నాడు, డ్రైవరు సింగు అడిగాడు జీపు 'ఎటుపోనిమ్మంటా' రని

"మట్టుజోరు " నొక్కి అన్నాడా మాట బిడీవో అతనా బ్లాకుకి ట్రాన్స్‌ఫరయి వచ్చి నాలుగు నెలలయింది విసిగి పోతున్నాడా ప్రాంతపు ప్రజలతో, వారం రోజుల క్రితం హౌసింగ్ కాలనీ పనులు ఎంతవరకూ వచ్చాయ్? అని ప్రశ్నిస్తూ చురుగ్గా చూశాడతని వైపు కలెక్టరు నువ్వెత్త చేతకాని వాడివి, చవటవి అన్నట్లు

అతను అన్నాడు నెమ్మదిగా తల వంచుకుని, "ఇంకో వారం రోజుల్లో పూర్తి చేయిస్తాను"

ఆ జవానుకి కలెక్టరు గారికి ఆగ్రహం వచ్చింది "ఈ వారం రోజులు అనే మాట గోడ మీద రాసెయ్యవయ్యా' ఎప్పుడు అడిగినా వారం అంటావ్! యూస్ లెస్" ఫెలో అన్నమాట పెదవుల మధ్యనే బిగించేశారు కలెక్టరుగారు

మనస్సు చివుక్కు మంది సోమసుందరానికి కలెక్టరింకా తన లాంటి వాళ్ళని పచ్చిగా తిడతాడని విని నవ్వుకున్నాడు కాని ఇవ్వాళ తననే యూస్‌లెస్‌ఫెలో అంటే ఎందుకో బాధనిపించిందతనికి ఎలాచెప్పినా ఎంత చెప్పినా అర్థం చేసుకోని ఆప్రాంతపు ప్రజలపైన అతనికి కోపం వచ్చింది ఆ మరునాడే, "క్యాంపు" వేసుకుని కొన్ని గ్రామాలు, భోజనంకూడా లేకుండా సాయంత్రం వరకూ తిరిగేశాడు, సూపర్‌వైజరుని కూడా తీసుకువెళ్ళి మార్కింగులిప్పించాడు తొందరగా ఇళ్లు కట్టెయ్యాలి అని తాముచెయ్యబోయేసహాయం వివరించి చెప్పాడు

క్యాంపు

కొలిపాటి విజయలక్ష్మి



కొందరు అలానే అని సమ్మతంగా తల ఊపారు కొందరు ప్రభుత్వ మిచ్చే సహాయం చాలదన్నట్లు అసంతృప్తి వ్యక్తం చేశారు మరి కొందరు పెద్దలు సిమెంటు రేకులు కూడా ఇస్తే బాగుంటుందన్నారు అందరికీ ఓపిగ్గా జవాబులిచ్చాడు. ఓపిక నశించి ఎందుకు వచ్చిన ఉద్యోగంరా భగవంతుడా అని పించిందారోజు. అతనితో పాటు డ్రైవరూ మిగతా క్యాంపు వెళ్ళిన వారూ విసిగిపోయారు

సడన్‌బ్రేకుతో జీపు ఆగిపోయింది వాస్తవంలోకి వచ్చిన సోమసుందరం కనులకు, దోవకు అడ్డుగా తాడుతో జీపు చుట్టూ మూగిన ఆడవాళ్ళు కనుపించారు

"ఏమిటిది? ఎందుకిలా నిల్చున్నారు?" అడిగాడు డ్రయివరును సింగు పెదవులమీద చిరునవ్వు కదిలింది "ఇటికల పండుగ సార్" అన్నాడు

"అంటే?" అర్థంకాని బిడీవో ప్రశ్నించాడు

"మనం కొత్తసంవత్సరం పండుగ జరుపుకున్నట్లు వీళ్ళు సంవత్సరానికోసారి పండగ చేసుకుంటారు సార్" అని తనజేబులోని డబ్బులు తీసి జీపు ధగ్గర నిల్చున్న అమ్మాయి చేతిలో పడేసి తాడు తియ్యండి అన్నాడు సింగు

"ఇదేనా ఇస్తావు రూపాయి ఇవ్వాలి' అంటూ సింగు దగ్గర కొచ్చి నిల్చుంది ఒకామె

ఈ సారి సోమసుందరం జేబులోంచి రూపాయి తీసి వాళ్ళకిచ్చేశాడు

తాడు తీసి అడ్డం తొలగిపోయారు జీపు స్టార్టయింది


"ఇదేంఆచారమయ్యా!"నవ్వుతూ అన్నాడు సోమసుందరం

"అంతే సార్. ఇలా దోవ అడ్డగించి డబ్బులు వసూలు చేస్తారు

సామాన్యుడికో కొత్తబాట

అతడు సామాన్యుడు
బహుకృత వేషాల విశ్వరూప సందర్శనంలో ఎంతకీ అంతు చిక్కడు
కోటి బురఖాలు తొడుక్కున్న మాన్యుడు
అతడి జీవితం అనేక సమస్యల పుట్ట!
ఎటు చూసినా ఒక్కడుగా దర్శనమిచ్చే ఇతడి సమస్యలు తీర్చే దెట్లా ?
1974–79 ఐదో ప్రణాళికపై ఇతడు ప్రత్యేక హక్కుదారు।
ఇందులో రూ 1500 కోట్ల మూలధనం కేటాయించారు
ప్రణాళిక రూపు రేఖలు ప్రగతికి కొత్తదారులని ప్రభుత్వంవారు గమనించారు
అందుకే,మధ్యంతర ప్రణాళికకు రు 3,966 కోట్లు మూలధనంగా కేటాయించారు
వీటిలో హెచ్చు మొత్తాలు బలహీన వర్గాలకు ప్రత్యేకించారు
ఆరోగ్య, వైద్య, విద్యా సౌకర్యాలు సరేసరి నూతన ఉద్యోగావకాశాలు, తదితర ప్రాథమిక సౌకర్యాలు రాశిలోను, వాసిలోను మెరుగు పరుస్తున్నారు
షెడ్యూలు కులాలు, షెడ్యూలు జాతులు, వెనుకబడిన తరగతులకు ప్రత్యేక కేటాయింపులు చేశారు
రూ 13 కోట్ల వ్యయంతో వస్తూత్పత్తి ప్రాతిపదికగా 15000కుపైగా నిరుద్యోగులకు ఉపాధి సౌకర్యాలు కల్పించారు వివిధ రంగాలలో వృత్తి శిక్షణా కేంద్రాలు తెరిచారు
సామాన్యుణ్ణి ప్రణాళికల కొత్తబాటపై నడిపిస్తున్నారు

డి ఐ పి ఆర్ నెం 55



ఆడవాళ్ళు, ఈ పండగ రోజుల్లో ఆడా మగా ఏ పనుల్లోకీ వెళ్ళరు సార్"

"ఎలా గడుస్తుంది వీళ్ళకు?"

"చోడిపిండి ధాన్యం,నూనె,ఉప్పు అన్నీ వారం రోజులకు సరిపడా ముందే నిలవ చేసుకుంటారు సార్"

"ఓ" నవ్వుకున్నాడు సోమసుంద రం

ఒక ఫర్లాంగు దూరం జీపు వెళ్ళిందో లేదో మళ్ళీఅడ్డంవచ్చారు రంగు రంగుల పువ్వుల చీరలుకట్టిన గిరిజన యువతులు చేతుల్లో ఇత్తడి చెంబులున్నాయి

సింగు కసురుకున్నాడు అడ్డం తొలగండి అంటూ అయినా వాళ్ళు ఖాతరు చెయ్యలేదు అడ్డం తొలగ లేదు. రోడ్డుకి అడ్డంగా బారుకట్టి నిల్చున్నారు. మరొక రూపాయి తీసి ఇచ్చేశాడు సోమసుందరం గత్యంతరం లేదన్నట్లు.

మట్టుజోరు చేరే సరికి మరొక రూపాయి ఊడిపోయింది ఆయనకి

ఊరంతా పండగ సందడి, ఇళ్లన్నీ లక్కపిడతలలా ఎఱుపు నలుపురంగులతో అలికి రంగవల్లులు తీర్చారు అక్కడక్కడమామిడాకుల తోరణాలు కట్టారు. ఒక్కో ఇంటి అరుగుమీద ఓ వెదురుచాప, దాని మీద ఆశీనులై అతిధులున్నారు

జీపు ఊరుమధ్యకు వెళ్ళి ఆగింది తెల్లని బట్టల్లోఉన్న సోమసుందరం జీపులోంచి దిగాడు.

బిలబిలా జీపు చుట్టూ మూగారు

పిల్లా, పాపా, జనం

పెద్దలంతా తాగిన మైకంలో మత్తుగా గీరగా చూస్తున్నారు జీపు వైపు, బీడీవో వైపు

"మీ ప్రెసిడెంటు ఎక్కడ?" సోమసుందరం ప్రశ్నించాడు వారందరినీ కలియజూస్తూ

"ఏటకి వెళ్ళాడు బాబు" జవాబు వచ్చింది

"ఇళ్ళుకట్టడం మొదలు పెట్టారా?"

"పండగ బాబు"

చిర్రెత్తుకు వచ్చింది సోమసుందరానికి "తినటానికి లేదుగాని పండగేమిటయ్యా? బియ్యం, గోధుమలు, రెండువందల రూపాయలూ ఇస్తాం ఇళ్ళు కట్టండి" అన్నాడు మత్తులో జోగుతున్న వారందరివైపు జూస్తూ

"వర్షాలు ఒచ్చేస్తాయి గోడ కరిగి పోతాది. సిమెంటు ఇత్తారా?" ఒకడి ప్రశ్న

"సిమెంటు ఇవ్వరు. ముందుపాక వేసి గోడ కట్టండయ్యా" చిరాగ్గా అన్నాడు సోమసుందరం

"కొండనిగడ్డి లేదండి, కాల్పించేశారు గదయ్యా" రెట్టింపు చిరాకుతో వచ్చింది జవాబు

జీడితోటలు పాతించటానికి వరస పెట్టి కాల్పించేరు అడవులు గడ్డిగాదం తగలబడిపోయాయి నిజమే క్షణం ఆలోచనలో పడిన సోమసుందరం "ఉంటుందయ్యా! వేటకి వెళ్ళే బదులు గడ్డికి వెళ్ళండి రేపు పదిహేనో తారీకుకి ఇళ్ళు కట్టి చూపించాల ఏదీ మే మిచ్చిన మార్కింగులు. అలానే ఉన్నాయి, పది రోజుల క్రితం చెప్పి వెళ్ళాం తర్వాత అలానే అన్నారు మీ ప్రెసిడెంటు ఏడీ?" అన్నాడు.

"ఏటకి ఎళ్ళాడని సెబితిమి గదయ్యా!" ఈ సారి ఒక గిరిజన యువతి చెప్పిందా జవాబు

"ప్రెసిడెంటమ్మ ఏదీ!" అడిగాడు సోమసుందరం ఆమెని

"నీల్లకు గెడ్డకెళ్ళింది"

"పిలుసుకు రండి" ఒకతను చెప్పాడు.

మళ్లీ కలెక్టరు, అతని ముఖం, అతని చురుకైన చూపులూ, గుర్తు వచ్చి, తననూ, తన అసమర్థతనూ తన ఉద్యోగాన్నీ తిట్టుకున్నాడు సోమసుందరం "ఇళ్ళు తొందరగా కట్టండయ్యా!" మరోసారి చెప్పాడు.

పదిరోజుల క్రితం సూపర్ వైజరునీ, తనతో తీసుకు వచ్చి మధ్యాహ్నపు ఎండకు నెత్తిమాడుతూంటే, గొంతు ఎండి దాహం పుట్టినా మంచి నీళ్ళు పుట్టని ఆ కొండ దిగువ స్వయంగా మార్కింగులిప్పించాడు, రెండు గదుల ఇల్లు ఒకటి వంట గది. రెండు చీకటి గది, దానికి కిటికీలుండవు దాని ద్వారం మొదటిగదిలోకి ఉంటుంది ఆ గదిని, చుట్టాల గది అంటారు ఇంటికి బంధువులు వచ్చి రాత్రి ఆగితే వారికి ఆగదిలో పక్క పరుస్తారు వారి ఖర్చులు ఏ పద్ధతిలో ఉంటాయో అదే రీతిలో, కొంత వెదురు పుల్లలు పాతించి మరి మరీ

ఒకటిక పది సార్లు వాళ్ళకి అర్థమయ్యే భాషలో వారికి నచ్చజెప్పే రీతిలో చెప్పాడు దాహంతో నాలిక తడారి పోతూంటె, మంచి నీళ్ళిస్తామన్న వాడే లేడు. కొంత దిగువ పెద్ద బండ ప్రక్కన ఉన్న చింత చెట్టు కొమ్మ ఎగిరి అందుకుని దాని చిగురాకులు తెంపి నోట్లో వేసుకున్నాడు పర్కిన్సుపెక్టరు ధర్మారావు తర్వాత సూపర్ వైజరు నాలుగు ఆకులు తెంపి నోట్లో వేసుకున్నాడు ఆతర్వాత తను కూడా ఆ కొమ్మ అందుకుని ఆబగా ఆ ఆకులు నాలుగు నమిలాడు ఆనాటి తమ అవస్థ గుర్తు వచ్చి సోమసుందరం పెదవులపై చిరునవ్వు లాస్యం చేసింది

"రేకులిప్పించండి "గుంపులోంచి ఒక గొంతు గట్టిగా అరిచింది

"బాగా తాగి వున్నారు, లాభం లేదు సార్" గొణిగి నట్లన్నాడు డ్రైవరు సింగు.

"గడ్డితో కట్టండయ్యా, తర్వాత మీకు పెంకుటిళ్ళు ఇస్తుంది గవర్నమెంటు" కోపంగా అన్నాడు విడీవో అప్పారావు

"గడ్డి పెమాదం కదయ్యా" అన్నాడు ఒకడు

మౌనంగా ఊళ్లోకి నడిచాడు బిడీవో కమ్యూనిటీ హాలులో గాడిదలు పడుకున్నాయి ఇవతల పిల్లలు ఆడుకుంటున్నారు

నీళ్ళకి వెళ్ళిన ప్రెసిడెంటమ్మ ఆదరాబాదరాగా అక్కడికివచ్చింది ఆమె వెనుక మరి కొందరు మహిళలు వచ్చారు

"నమస్కారమయ్యా" బిడి ఒకి వినయంగా నమస్కరించింది మహిళా మండలి ప్రెసిడెంటు 'ముత్తిఅమ్మ'

"ఏంముత్యాలమ్మా! విస్తరాకులు కుట్టిస్తున్నావా? డబ్బు లిచ్చారా? నవ్వుతూ ప్రశ్నించాడు సోమసుందరం 'ముత్తిఅమ్మ' అని నోరుపలకనట్లు ఆమెను 'ముత్యాలమ్మా' అనే సంబోధిస్తాడతను అతనలా పిలిచినప్పుడు ఆమె, ఆమె చుట్టూ ఉన్న వారూ నవ్వుకుంటారుముసిముసిగా.

"డబ్బు లిచ్చారయ్యా తొంబయి రూపాయ లిచ్చారు. ఆకులు కుట్టినామయ్యా" అని ప్రెసిడెంటమ్మ వెనుక నిల్చున్న 'రంబ' అనే ఆమె ముందుకు వస్తూ చెప్పింది.

"పుస్తకమిచ్చారా? డబ్బులు కడుతున్నారా?" మళ్లీ సోమసుందరం ప్రశ్న. పరుగుపరుగునవెళ్లి,సిన్నమ్మ అనే యువతి పుస్తకం పట్టుకు వచ్చి అతనికి చూపించింది

ఆ పుస్తకం తెరచిచూసిన అతను "ఐదు, పది కట్టనక్కర లేదమ్మా. వారానికి రెండు రూపాయలుకట్టండి చాలు" అన్నాడు

"ఆడు ఒల్లకోడయ్యా! డబ్బు సాలదు ఇరవైకట్టండి అని దద్దరించేస్తున్నాడు" చెప్పింది సిన్నమ్మ

"నేను కనుక్కుంటాను. విస్తరాకులు వందకి రెండు రూపాయలిస్తారు. అమ్మి వారానికి రెండు

రూపాయలు కడితే చాలు" చెప్పాడు సోమసుందరం

"వంద ఆకులకి రూపాయే ఇస్త మంటాడు బేరగాడు రెండు రూపా యలివ్వడయ్యా కొండని ఆకులేదు" ఫిర్యాదుచేసింది రంబ. ఎఱ్ఱని చీర పవిట చివర అటునుంచి కొంగులో బుజంమీద ముడివేసి ఆచీర ఎలా కట్టిందో అర్థంకాని కట్టులో పచ్చని శరీర ఛాయగల 'రంబ' గుండ్రని ముఖం, నల్లని కురులు, నున్నగా దువ్వి చుట్టిన కొప్పులో ఎఱ్ఱని పూలు, అవేపూలు చెవిమీద గుత్తిగా కొన్ని ముడిచి, అర్ధ చంద్రాకృతిలో ఉన్న అందమైన నుదుట గుండ్రని ఎఱ్ఱని బొట్టు పెట్టుకుని, చెవులకు, ముక్కుకు వారి నాగరికతకు సంబం ధించిన ఆభరణాలలో 'రంభ'లానే ఉంది

"రెండు రూపాయలిస్తేకాని ఇవ్వ మనండి వాడే కొంటాడు" అని పుస్త కం సిన్నమ్మ కిచ్చేశాడు బీడీవో

"మామహిళామండలికి రెండుకణ్ణ కుర్చీలిప్పించడయ్యా!" అడిగింది ముత్తి అమ్మ,

అలానే అని తల ఊపి, మళ్ళీ మరొకవైపు నడిచాడు సోమసుంద రం ఒకఇంటిఅరుగుమీదఅడమగా పది మంది కూర్చుని, సిలువరు గిన్నెలలో, ఎత్తిపట్టుకుని అంబలి తాగుతున్నారు, వాకిట్లో చాపమీద ఎండలో నిండాకప్పుకుని ఒకమనిషి పడుకొనిఉన్నాడు.

అతని కేదో అనుమానం వచ్చి టక్కునఆగి గడపలో అంబలి త్రాగు తున్న వ్యక్తుల వైపు వాకిట్లో పడి ఉన్న మనిషివైపు ఓసారి అయోమ యంగా, మనిషి చచ్చిపడిఉంటె వీరంతా ఇంత స్థిమితముగా అంబ లెలా తాగు తున్నారు? అనేఆశ్చర్యం తోచూసి "అతను?" అని వేలుపెట్టి చూపి అడిగాడు సింగుని

"జ్వరంవస్తే ఇలా ఎండలో పడు కుంటారు సార్" అన్నాడు, చిన్నగా నవ్వుతూ సింగు

ముందు బీడీవో తర్వాత వీడీవో వెనుక డ్రైవరు నడవసాగారు జీపు ఉన్నవైపు


"తాగుబోతు నంజకొడకల్లారా? పోతున్నాడుకదర్రా" అరిచా డొకడు అతనూ బాగాతాగిఉన్నాడు

తాగిన మైకం విడినట్లు నలుగురు వ్యక్తులు అరచిన వాడితో పాటు బీడీవో వెనుకవచ్చి గబగబా అతన్ని దాటి ముందుకువచ్చి దారికి అడ్డంగా నిల్చుని "మాకు గేదె లివ్వాల" అన్నారు

"ఇస్తాం పైకి రాశాం వస్తాయి" అని వారిని తప్పించుకొని గబగబా నడిచి జీపుఎక్కి కూర్చుని "గేదెలు, పోతులు, వాటిని మేపరు, కడగరు, నిష్కారణంగా చంపేస్తున్నారు మూర్ఖులు" గొణుక్కున్నాడు సోమసుందరం

ఫర్లాంగుదూరం జీపువచ్చిందో లేదో మళ్లీ రోడ్డుకి అడ్డంగా నిల్చు న్నారు ఆడవాళ్లు

"అడుగడుగున ఏమిటిది? చెప్ప



వయ్యా సింగూ" అన్నాడు బీడీవో
"అడ్డం తీస్తారా తొక్కించెయ్య మన్నారా? ఎన్ని సార్లు ఇస్తాం డబ్బులు?" అనివాళ్ళని దమాయించాడు సింగు

అయినా అర్ధరూపాయి పుచ్చుకున్నాక కాని వాళ్ళు వదలలేదు "ఎంతకాలంచేస్తారోయ్ ఈపండగ?" నవ్వుతూ అడిగాడు సింగుని సోమసుందరం

ఈ నెలంతా ఇంచుమించుగా ఏదో ఊళ్లో పండగ జరుగుతూనే ఉంటుందిసార్! ఒక్కొక్క ఊర్లో ఒక్కొక వారం జరుపుకొంటారు పండగ చేస్తున్న ఊళ్లోని బంధువుల ఇంటికి ఆ వారం పండగ చేసుకోని ఊరివారు వచ్చి చుట్టరికం చేస్తూంటారు, మగవాళ్ళు వేటకి వెళ్తారు పూర్వపు రోజుల్లో ఏ ఎలుగునో, పులినో వేటాడి తేవటంగొప్ప ఇప్పుడు వేట నిషేధం కదా! అయినా ఏ కొండ గొర్రెనో వేటాడి తెచ్చుకొంటారు" చెప్పాడు సింగు

మట్టి రోడ్డుదోవ దాటి జీపు తారు రోడ్డుమీదికి వచ్చాక 'ఎటుపోనిమ్మన్నారుసార్' అడిగాడు సింగు సోమసుందరాన్ని

ఓ క్షణం ఆలోచించి, 'లంచ్ మాటకేం ఇహ సాయంత్రమే' అని మరొక ఊరు పేరు చెప్పాడు బిడిఒ.

జీపు మెత్తగా కొంతదూరం సాగి, సోమసుందరం సర్వీసులాగే. అంటే అతను వయసులో ఉన్నప్పుడు పట్నంలో ప్లెయిన్ బ్లాకుల్లో పనిచేసి వయసుజారి రిటైరవబోయే ముందు

నాగటిచాలున రతనాలు పండాలి!

రైతే దేశానికి వెన్నెముక।

అతడే ఆర్థిక వ్యవస్థకు పునాది।

రైతు చేతికి బలం సమకూర్చాలి।

ఇందుకోసమే గత ఐదు సంవత్సరాలుగా

ఆంధ్రప్రదేశ్‌లో సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ పనిచేస్తోంది

ఇంతవరకూ చిన్నరైతులకు రు 31 కోట్లమేరకు

పరపతి సౌకర్యాన్ని యీ సంస్థ అందజేసింది,

వివిధ పరపతి సంస్థలు అందజేసిన ఆర్థిక సహాయంవల్ల

పేదరైతు జీవితంలో కొత్తదనం వచ్చింది

ఆంధ్రప్రదేశ్‌లో 174 బ్లాకుల్లో సమగ్ర గ్రామీణాభివృద్ధి

పథకాలవల్ల చిన్నరైతులు స్వయం సమృద్ధి స్థాయికి

చేరుకుంటున్నారు

చిన్నరైతులు పెద్దయెత్తున సహాయాన్ని పొందుతున్నారు

డి. ఐ. పి. ఆర్ నెం 56

ఏజన్సీ సర్వీసుకి వచ్చినట్లు, మధ్యాహ్న సూర్యుడు పడమటిదిశకు వాలటం ప్రారంభించాక, గతుకుగతుకుల ఎగుడుదిగుడు రోడ్డు పట్టింది జీపు ఆ ప్రాంతమంతా కొట్టినపిండి సింగుకి. అతనా బ్లాకులో పదహారు సంవత్సరాలు పాతుకు పోయాడు ఆ రోడ్లకి అలవాటు పడిపోయాడు అతను జీపు నడపటంలో మంచి నేర్పరి

తర్వాత ఘాట్ రోడ్డు ఎక్కింది జీపు తామున్నదే సముద్ర మట్టానికి ఎన్నో వందల మీటర్ల ఎత్తున, మళ్ళీ ఇక్కడనుంచి ఎత్తు పర్వత శిఖరా లెక్కుతున్నారు. రోడ్డుకిరువైపులా వెనక్కి నడిచిపోతున్న కొండలు, గుట్టలు, అడవులు, అగాధాలు. అక్కడక్కడ ఏవో అడవి పూలు, ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించాడు కొన్ని క్షణాలు సోమసుందరం, తా నెదుర్కొంటున్నచిక్కుసమస్యలుమరచి

ఊరిపొలిమేరలో మళ్ళీకొప్పుల్లో ఎర్రని తురాయి పూలు ముడుచుకున్న స్త్రీలు పిల్లా పెద్దా మళ్ళీ జీపుకి అడ్డం వచ్చారు జేబులోని పర్సుతీసి చేతి కందిన చిల్లర డబ్బులు వాళ్ళుపట్టిన పళ్ళెంలో వేసేశాడు సోమసుందరం

ఊర్లో జీపు ఆగీ ఆగటంతో పిల్లా, పెద్దా మూగారు చుట్టూ.

"మీ ప్రెసిడెంటుఎక్కడయ్యా?" జీపు దిగి అందరినీ కలియజూస్తూ అడిగాడు సోమసుందరం

"జొరము ఉన్నదయ్యా" వచ్చింది జవాబు.

ప్రెసిడెంటు ఇంటివైపునడిచారు

వాకిట్లోచాపమీద కూర్చున్నాడు ఊరు ప్రెసిడెంటు. అతను బిడీవోని చూసి నమస్కారం అనలేదు సోమసుందరమే "నమస్కారం ప్రెసిడెంటుగారూ" అన్నాడు

అతను తలెత్తి బిడీవో వైపు చూసి "నాలుగు రోజులయి జ్వరము" అన్నాడు లేచినిల్చోలేదు నమస్కారానికి ప్రతినమస్కారంచెయ్యలేదు.

"ఇళ్ళు కట్టించెయ్యాల" అన్నాడు సోమసుందరం

"పండుగ అయ్యాక" జవాబిచ్చాడు ప్రెసిడెంటు

"పండుగ అయితేనేం? కట్టించెయ్యండి పదిహేనురోజుల్లో ఇళ్ళు చూపించాల కలెక్టరుగారువస్తారు"

"వీలవదు" అన్నట్లు తల అడ్డగా ఊపాడు ప్రెసిడెంటు.

"అలా అంటె ఎలా, మీరు మీ వాళ్ళకి ఉషారిచ్చి తొందరగా ఇళ్లు కట్టించెయ్యాల బియ్యం యిస్తాం' గోధుమలిస్తాం, రెండువందలరూపాయలిస్తాం"

"అన్నీ యిస్తారు కాని పండుగ రోజుల్లో పనిముట్టరు" ఖచ్చితంగా చెప్పాడుప్రెసిడెంటు, బిడి ఓ మాట పూర్తికాకుండానే

ఆ ఊరి ప్రెసిడెంటుకి ఇద్దరు భార్యలు. సాధారణంగా ఊరి పెద్ద ప్రెసిడెంటు అనే వాడికి ఇద్దరు భార్యలేవుంటారు అది ఒకప్రిస్టేజ్

అతని పెద్దభార్య అతనితలవంచి ఒత్తుగా బలిసి వున్న జుట్టుకి ఆవ నూనె మర్దన చెయ్యటం మొదలు పెట్టింది

"మరివెళ్తున్నాం ఇళ్ళు తొందరగా కట్టించెయ్యండి" మరోసారి చెప్పాడు బి డి ఓ

"ఆఁ మంచిది" అన్నాడు ప్రెసిడెంటు

మళ్ళీ మరొక ఊరి వైపు ప్రయాణం సాగించింది జీపు

మళ్ళీ ప్రెసిడెంటు ఏడీ? అనే ప్రశ్న వేటకి ఎళ్ళాడు జవాబు

ఆ ఊర్లో అడుగుపెట్టాడో లేదో పెద్దగాలి చుట్టుముట్టింది మబ్బులు కమ్మి వడగండ్లవాన ప్రారంభమయ్యింది

ప్రెసిడెంటు ఇంటి వరండాలో అతని పెద్ద భార్య మంచం వాల్చి దానిమీదదుప్పటిపరిచి "కూర్చోండి" అని మర్యాద చేసింది అతిధులకు

పాంటుజేబులోంచి రుమాలు తీసుకుని ముఖంమీద చేతులమీద పడిన వర్షపు చినుకుల తడి వత్తుకున్నాడు సోమసుందరం.


పర్వత శిఖరాన ఉన్న ఊరు అక్కడ ఉన్న పచ్చని పంట పొలాలు, గలగల పారే సెలయేరు, జవజవలాడుతూ, డెల్టా భూములను గుర్తుకు తెచ్చే అక్కడి పంట భూములు, పచ్చగాచిగిర్చి దట్టంగా అల్లుకున్న అడవి మొక్కలు, గడపల అవతల నుంచి, గోడల చాటు నుంచి, తమవైపు చిత్రంగా తొంగి చూసే, గిరిజన యువతులు, వడగండ్ల వాన, చేవగల చెక్కల మర్చిన మిద్దె ఇంటి వసారాలో తను కూర్చున్న మంచాని కెదురుగా మూసి ఉన్న కొత్తబుట్ట దానిసందులోంచి ముక్కులు దూర్చి పైకి చూసే కోడి పిల్లలు, దివ్యమైన, ఏదో తీవ్రమైన, అందమైన అనుభూతికి లోనయ్యాడు సోమసుందరం

కోడి పిల్లల్ని చూసిన అతని మనసు గతంలోకి జారింది తను చిన్నతనంలో, పక్కింటి వారి కోడి పిల్లను పిసికి చంపిననాడు నాయనమ్మ తిట్టింది 'వెధవా! చెప్పిన మాట వినవు, పాపపు పనులు చేస్తున్నావు అడవులు పట్టిపోతావు' అని, ఆ తిట్లు ఇప్పుడు తనకి తగిలాయిలా ఉంది. నవ్వుకున్నాడు సోమసుందరం

పదినిమిషాల తర్వాత, బి డి.ఒ కి అతనితో వచ్చిన వారికి, గాజుగ్లాసులతో టీ తెచ్చి ఇచ్చింది ప్రెసిడెంటు భార్య, అంతకు ముందు కాళ్ళు కడుక్కోండి అని తెల్లగా తోమిన ఇత్తడి చెంబులో నీళ్ళిచ్చింది

మర్యాద తెలిసినది-అని ఆమెను మనసులోనే మెచ్చుకున్నాడు సోమసుందరం, టీ కొద్దిగా సిప్ చేశాడు, బాగా మరిగించిన బెల్లపు టీ అది, వెగటుగా ఉంది, వాసన వేస్తూంది

"గొడుగేదన్నా ఉంటే ఇవ్వమ్మా!" అడిగాడామెను ఆమె గొడుగు తేవటానికి మరొక ఇంట్లోకి వెళ్ళింది చప్పున అందరూ "టీ"లు వాకిట్లో



వర్షంలో వంపేసి గ్లాసులు కింద పెట్టారు

గడ్డితో అల్లిన గొడుగు తెచ్చి ఇచ్చిందామె

ఆ గొడుగు ముసుగులా తలమీద కప్పుకుని వాకిట్లోకి అడుగుపెడుతూ 'చీకటిపడుతూందివర్షంతగ్గేలాలేదు' స్వగతంలాఅన్నాడుసోమసుందరం అతని వెనుక వెంటవచ్చిన వారు నడిచారు, సన్నగా తడుస్తూ

ఆ మాటవిన్న ప్రెసిడెంటుభార్య పెద్దమ్మి "ఉండండయ్యావంటసేసుకుందురు" అంది

చిన్నగా నవ్వి గబగబా నడుస్తూ "మీరు ఉండండి వర్షం" అన్నాడు వెనుక వచ్చేవారితో సోమసుందరం

"ఫరవాలేదు సార్! వర్షం తగ్గిపోతూంది అన్నారు వాళ్ళు

ఆ ఊరి పొలాల్లో కొత్తగా తవ్వించిన చెరువులుచూసి ఇళ్ళుకట్టండని ఆ ఊరి ప్రజలకు చెప్పి, మళ్లీ జీపు దగ్గరకు వచ్చాడు సోమసుందరం

అక్కడ ఓచెట్టు క్రింద నిల్చున్న ఓ ముసలమ్మ అతని దగ్గరకు వచ్చి నమస్కరించింది. ఏదో అతని తోనే చెప్పాలని ఆత్రుత ఆమె ముఖంలో కనుపించింది.


ప్రశ్నార్థకంగా ఆమెవైపుచూశాడు సోమసుందరం

ఆమె నెమ్మదిగా, గుసగుసగా చెప్పింది "ఇళ్ళు కడతారు కాని

ఇవేమిటీ ఆనంద రేఖలు!

చిమ్మచీకటి చిందులువేసే జీవితాల్లో ఆనందరేఖలు విప్పారు తున్నాయి
అప్పుడు—
నీళ్లూ నిప్పులూ, గాలీ వెలుతురూ, కూడూగుడ్డా, అన్నీ కరుణించని దేవతల్లా ఏడిపించేవి
కొంపా గోడూ కరువై జీవితమంతా అగ్ని ప్రమాదాలు,
వరదలూ, తుపానులుగా వుండేది
ఈ దేశంనిండా పంచవన్నెలతో కన్నులు మిరుమిట్లు గొలిపే
యిన్నిన్ని మేడలూ మిద్దెలూ వుండీ, యీ బడుగు జీవితాలిలా
"అన్నమో రామచంద్రా" అంటూ అడుగంటిపోవాల్సిందేనా!
లేదు, వీల్లేదు!
ఇది ప్రజల ప్రభుత్వం.
పట్టుబట్టి పిలిస్తే ప్రగతివాణి పలుకుతుంది.
ఇప్పుడు—
ప్రకృతిసిద్ధమైన వనరులకి మొహంవాచే స్థితి పోయింది
అందరికీ అన్నిహంగులూవున్న యిళ్లు కట్టిస్తూంది
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇల్లు నిలపడమంటే యిదే!
రాష్ట్రంలో యిప్పటికే లక్ష ఇళ్ళస్థలాల పంపిణీ పూర్తి అయింది.
వీటిలో సగానికి సగం వెనుకబడిన తరగతులకు అందాయి.
పట్టణ పరిసర ప్రాంతాల్లో సరేసరి, పల్లెపట్టుల్లోనూ
యిళ్లస్థలాలున్నవారికి సంస్థాగత ఆర్థిక సహాయం
అందించి, పక్కా ఇళ్ళు నిర్మించే ప్రయత్నాలు చేస్తున్నారు.
దాదాపు లక్ష కుటుంబాలు యీ రుణాలందుకుని సొంత గడపల్లో
కాలుపెట్టనున్నాయి
కొత్తయిల్లు కళ్లల్లో మెదులుతూంది!
ఇవేమిటీ ఆనంద రేఖలు!

డి ఐ పి ఆర్ 57



బియ్యం, గోధుమలు, డబ్బు. మున సీబుకి ఇయ్యకండయ్యా! ఆడు మాకు అన్నీ ఇవ్వడు ఆడు తింటాడు"

నవ్వుతూ అలానె అన్నట్లు తల వూపి జీపెక్కాడు సోమసుందరం

అవ్వాళ అతను క్యాంపుల నుంచి తిరిగివచ్చేసరికి రాత్రి ఎనిమిదిగంట లయింది ఉదయం తిన్న టిఫిను ఎప్పుడో అరిగి పోయింది ఆకలి, నీర్సం, అలసట, ఎక్కడ ఏపనులూ అవలేదు తను కలియాలనుకున్న పెద్దలంతా వేటకుపోయారు, ఇటికిల పండగ ధర్మమా అని ఇంటికి చేరే సరికి పర్సు ఖాళీ అయిపోయింది.

అప్పటివరకూ ఆఫీసు దగ్గర బి డీ వో కోసం వెయిట్ చేస్తున్న ఒక వి డీ వో పిర్యాదుచేశాడు, తన ఏరి యాలో కొండరిచేత పాకలు వేయిం చాననీ అవి ఫారెస్టువారు తీసెయ్యా లంటున్నారనీను మేనేజరుచెప్పాడు ఫోను వచ్చింది రేపు సబ్ కలెక్టరు మీటింగు పెడతాడట అని సబ్ కలెక్టరు వేసే ప్రశ్నలు తనిచ్చే జవా బులు తలచుకొంటే తల తిరిగినట్ల యిందతనికి

ఈబ్లాకునుంచి త్వరగా ట్రాన్సుఫరు చేయించుకోవాలి అనే నిర్ణయానికి త్వరలోనేవచ్చాడు సోమసుందరం

మీ పరిసరాల్ని అందంగా మార్చుకోండి

ఈ ఋతువులో.........

మీ పాఠశాలలు, కళాశాలలు, కర్మాగారాలు,

ఆసుపత్రులు, మున్సిపాలిటీలు, పంచాయితీల పరిసరాలను

ఫలాలు, పుష్పాలు, పచ్చని చెట్లు, చల్లని నీడలతో

సుందరంగా, ఆహ్లాదంగా మార్చుకోండి

జూలై, ఆగష్టు మాసాలు మొక్కలు

నాటడానికి అనువైన సమయం

ఉచితం— — — —ఉచితం— — — —

మొక్కలు, విత్తనాలు ఉచితంగా లభిస్తాయి

సంప్రదించండి

జంటనగరాలలో:

డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
ఎక్స్టెన్షన్ డివిజన్,
హైదరాబాదు—500 004
ఫోన్ నెం 30531 (ఎక్స్టెన్షన్-45)


జిల్లాల్లో:

జిల్లా ముఖ్య పట్టణంలోని
డివిజనల్ ఫారెస్టు
ఆఫీసర్లు

డి ఐ పి ఆర్ 58

సుందరనేడి వెంకటేశ్వరరావు

నిజం..! నాకూ ఎగిరిపోవాలనుంది



పచ్చని పకృతిలా ముస్తాబు చేసి, నన్నొక సంపూర్ణమైన వ్యక్తిగా తీర్చి దిద్ది, జాగ్రత్తగా పరీక్షించి, మరో తొంభై తొమ్మండుగురు నాలాంటి వాళ్ళతో కలిపి విడుదలకు ఆర్డర్ జారీ చేసారు జైలునుండి విడుదల అయిన ఖైదీలా నా మనసుప్పొంగి పోయింది ఒక్క క్షణం స్వేచ్ఛా వాయువుల్ని గుండెల నిండా పీల్చాను కానీ తృప్తి కల్గలేదు వీళ్ళందరిని వదిలి ఒంటరిగా దేశమంతా చక్కర్లుకొట్టాలని, నాకాళ్ళ మీద నేనునిలబడి స్వేచ్ఛా వాయువుల్ని పీల్చాలని ఉంది నాకు తెలుసు - అతి త్వరలో ఈబంధాలను త్రెంచుకొని స్వేచ్ఛా వాయుతరంగాలను ఆస్వాదిస్తానని

* * *

"టోకన్ నంబరు సెవన్" చెక్కుని చెక్ చేస్తూ గట్టిగా అరి

చాడు పెమెంట్స్ కౌంటర్స్ లోని క్లర్క్

"ఇదిగో నండీ" అని జేబులో నున్న టోకెన్ తీసి అందించారు కోటేశ్వరరావుగారు

"అమౌంట్ ఎంతసార్?" క్లర్క్ ప్రశ్న

"టెన్‌ధవుసండ్"

"ఏమివ్వ మంటారు"

"వందలివ్వండి"

"లేవు సార్! పదులుగాని, ఇరవైలుగాని తీసుకోండి" అని కాష్ తీయడానికి ఉపక్రమించాడు క్లర్క్

"ఎలాగైనా చూడండి ఒక్క సెక్షన్ చాలా దూరంగా తీసుకు వెళ్ళాలి బాగ్ కూడా తీసుకు రాలేదు" కోటేశ్వరరావుగారి అభ్యర్థన

"ప్చ్... కౌంటర్‌లో లేవుసార్ సాంబశివరావుగార్ని అడిగిచూడండి"

క్రొత్త వందరూపాయల కట్ట కోటేశ్వరరావుగారి చేతికి వచ్చేటప్పటికి పది నిమిషాలు పట్టింది అయన జాగ్రత్తగా లెక్కబెట్టుకుని, మొలకు చుట్టుకున్న బెల్టులాంటి గుడ్డ గోతం లోపలికి నెట్టి, తిరిగి భద్రంగా మొలకు బిగించి కట్టారు

* * *

"నమస్కారం సార్" రెండు చేతులు జోడించి కోటేశ్వరరావుగారిని పరిశీలిస్తూ నిలబడ్డారు ముకుందం గారు

"రండి పంతులుగారూ అలా కూర్చోండి" అని చదువుతున్న పేపరును ప్రక్కన పెట్టి కుర్చీ చూపించారు కోటేశ్వరరావుగారు.

ముకుందం గారికి టీచరుగా ఇరవైఅయిదేళ్ళ సర్వీసు ఉంది మధ్య తరగతి వ్యవస్థ మీద రిసెర్చ్ చేసిన ఇరవై మూడేళ్ళ కూతురు ఉంది. డిగ్రీ చేత బట్టుకుని తన కాళ్ళకు బలపాలు కట్టుకుని వాళ్ళ కాళ్ళూ, వీళ్ళ కాళ్ళూ పట్టుకొన డానికి తిరుగుతున్న ఉద్యోగం లేని ఇరవై అయిదేళ్ళ కొడుకున్నాడు ఊహా లోకంలో తను కట్టుకున్న ఆశాసౌధాలు పూర్తిగా కూలి పోయాయని తెలిసి ఈ వాస్తవ జగత్తు మీద జుగుప్స నిండిన నిరుద్యోగి అయిన ఇరవైఏడేండ్లకొడుకు ఉండే వాడు స్వర్గంనుండిఇంటర్వ్యూ లేని ఉద్యోగానికి అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకుని జాయిన్‌కావడానికి అర్జంట్‌గా వెళ్ళి....పోయాడు! ఇక మిగిలింది - తాతలనాటి ఇల్లు దాని వయసు వంద సంవత్సరాలు.. సృష్టిలో ఏది మాత్రం శాశ్వతం?!

"అబ్బాయి రాలేదా?" ప్రశ్నించారు కోటేశ్వరరావుగారు

"వస్తాడండి. డాక్యుమెంట్స్ తీసుకురమ్మని పంపాను .. అదిగో మాటల్లోనే వచ్చాడు"

"ఇవిగో నాన్నా డాక్యుమెంట్స్"

"ఆఁ. వారికివ్వు"

కోటేశ్వరరావుగారు సావధానంగా చదువుకుని—

"ఆఁ. ఇదిగోనండీ! ఈస్టాంప్ మీద కాస్త పైన మీరు, క్రింద



అబ్బాయి సంతకం పెట్టండి"

తండ్రి సంతకము పెట్టినతర్వాత కొడుకు సంతకము పెడుతూ పరిశీలించాడు అది ప్రింటెడ్ ప్రామిసరీ నోటు, అందులో డేట్, అమౌంట్ ఖాళీగ వదిలివేయబడిఉన్నాయి,

"ఏమండీ, ఈఖాళీలు ఫిలప్ చేయమంటారా?" అడిగాడు అబ్బాయి,

"ఎందుకుబాబూ, మాట మీద నమ్మకంముండాలిగాని డబ్బుదేముంది వెధవడబ్బు ఈ రోజు వస్తుంది, రేపు పోతుంది"

వంచిన తల ఎత్తకుండా సంతకం పెట్టి, నోటుకోటేశ్వర్రావుగారిచేతుల్లో పెట్టాడు అబ్బాయి డాక్యుమెంట్స్, ప్రామిసరి నోటు ఒక కవరులో పెట్టి, కవరు బీరువాలో పెట్టి, కట్ట తీసుకు వచ్చి ముకుందంగారి చేతికందిస్తూ—

"లెక్కబెట్టుకోండి" అన్నారు కోటేశ్వర్రావుగారు

"ఎందుకు సార్ బ్యాంకు కట్టేగద"

"అబ్బే బ్యాంకు ఐనా, బంకు అయినా లెక్కబెట్టుకోవల్సిందే"

♦ ♦ ♦

"అయ్యా, ముకుందంగార్లాంఛనాలు ముందే ఇస్తామన్నారు పెళ్ళి ఇకవారం కూడా లేదు నిప్పు తొక్కిన కోతిలా గంతులేస్తున్నారు మీ వియ్యంకుడుగారు" మధ్యవర్తి ముఖం విసుగ్గా పెట్టి పారం అప్ప చెప్పాడు.

"మరో విధంగా అనుకోవద్దని బావగారికి చెప్పండి. ఈ నాలుగు

రోజులు ఆ ప్రయత్నం మీదనే ఉన్నాను ఇందాకనే అందింది" అని ఫెళఫెళలాడే నోట్లకట్ట తెచ్చి మధ్యవర్తి చేతిలో పెట్టారు ముకుందంగారు,

♦ ♦ ♦

"అబ్బా" అని భుజంమీద కండువా సోఫామీద వేసి, సోఫాలో చతికిల బడ్డాడు మధ్యవర్తి

"ఏమిటి బావగారు బాగా అలసిపోయినట్లున్నారు కాస్తమంచి తీర్థం తెప్పించమంటారా?" నవ్వుతూ ప్రశ్నించారు పెండ్లికొడుకు తండ్రిగారు

"ఏం అలసిపోవడం బావగారూ నానెత్తిన పెద్దబాధ్యత పెట్టారుగదా! అది దింపుకునేటప్పటికి నిజంగానే అలసిపోయాను అని జేబులోనినోట్లకట్ట తీసి ఆయన చేతిలో పెట్టాడు మధ్యవర్తి "సుందరం సుందరం" అని గావుకేకపెట్టారు పెండ్లికొడుకు తండ్రిగారు

"ఆఁ " అని పరిగెత్తుకుని వచ్చాడు పెండ్లికొడుకు

"ఇదిగో చమన్‌లాల్ దగ్గర ఏదో స్మగుల్డ్ ఎలక్ట్రానిక్‌వాచ్ కొనుక్కుంటానన్నావు గదా" అని పిన్ విప్పి ఎనిమిది నోట్లు లెక్కబెట్టి ఇచ్చారు

పెండ్లికొడుకు ముఖం సెర్చిలైట్‌లా వెలిగింది

* * *

నరాలు జివ్వున లాగేస్తున్నాయి నరసింహానికి సందెచీకట్లు ముసురుకుని చాలాసేపు అయిన కారణంగా ఈగలు రెస్టు తీసుకుని దోమలు డ్యూటీకి వచ్చేశాయి మందుకిటైము అయిపోయింది, అంకెకుకూడాటైము అయిపోతోంది, 'ఈరోజు సెవెన్‌టూ గ్యారంటీ అట....థియరిస్ట్ లక్ష్మణరావుగారు చెప్పారు ఆయన నెలకొకసారైనా తనకు బ్రాకెట్ కొట్టిస్తున్నారు, చేతిలో పైసలు లేవు '72' సెవెంటీ ఎమ్ ఎమ్‌లో కన్పిస్తోంది, కీళ్లు పట్లుతప్పుతున్నట్లున్నాయి ఏం చేయాలి? కాలుకాలిన పిల్లిలా ఇల్లంతాతిరుగుతున్నాడు, బ్రహ్మాండమైన ఐడియా వచ్చింది కాంతం ప్రక్కవీధిలో పేరంటానికి వెళ్ళింది ఇంటిలో మిగిలివున్న నాలుగు స్టీలు కంచాలు సంచిలోపెట్టుకుని తలుపు గొళ్లెంపెట్టి చమన్‌లాల్ దగ్గరకు బయల్దేరాడు, 72 తల్చుకుంటూ

* * *

"ఒరేయ్ నాగులూ" కొట్లో కుర్రవాడిని పిలిచాడు సారాకొట్టు వీరాస్వామి

"ఆఁయ్" అని సిపాయిలాఅటెన్షన్‌గా నిలబడ్డాడు నాగులు

"ఆ నరసిమ్మంగారిచ్చిన వందనోటట్టుకెల్లి శేరుదగ్గరమొన్నతాకట్టు పెట్టిన సైకిల్ పట్టుకొచ్చేయ్"

* * *

"ఈ మందులు వెంటనే కొనండి లేకపోతే ప్రాణాపాయం" కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్న కాంతానికి డాక్టరు మాటలు ఉరుముల్లా విని పించి, మెదడులో మెరపుల్లా మెరి

తూర్పు ఎరుపెక్కింది

ఆకలి, చీకటి చేస్తున్న
అమానుష కృత్యాలను చూసి
ఆకాశం ఆగ్రహించింది

కులము మతము సృష్టిస్తున్న
క్రూర మారణ హెూమాన్ని చూసి
కడలి గర్జించింది

ధనవంతులు, బలవంతులు చేస్తున్న
దోపిడీ దౌర్జన్యాలను చూసి
తూర్పు ఎరుపెక్కింది

— జి వీరన్న

సాయి. ఆమె హృదయంలో పిడుగులు పడ్డాయి–స్థంభించి పోయింది

"అవునమ్మా ఈమందులుహాస్పటల్‌లోలేవు వెంటనేకావాలి ప్రస్తుతం ఒక వంద రూపాయలుంటే చాలు" ప్రక్కనున్న గంగిగోవు పలికింది

త్రాగి స్పృహ తప్పి పడిపోయిన భర్తను రిక్షాలో తీసుకు రావడానికే ఇల్లంతా వెతికి ప్రోగు చేసిన చిల్లర డబ్బులు ఉపయోగించిన కాంతం ఒక్కసారి వందరూపాయిలు ఎలా సంపాదించాలి? అనే ప్రశ్నతో సతమతమై, పడివడిగా ప్రక్క వీధిలో నున్న చమన్‌లాల్ దుకాణంలో తనకు మిగిలిన తాళిబొట్టును ఇచ్చింది

* * *

"మీరు ఆ మందులు ఏ షాపులో కొన్నారు?" ఒక రోజు అనంతరం స్పృహ లోనికి వచ్చిన కాంతాన్ని ప్రశ్నించాడు ఇన్‌స్పెక్టర్

"ఇక అంతా అయిపోయిందిగా ఏ షాపు అయితేనేం? పోయిన ప్రాణంతిరిగి రాదుగదా" శూన్యంలోకి చూస్తూ ఉదాసీనంగా పలికింది కాంతం

"అలా అనకండి కల్తీ మందులు అమ్మడం దేశద్రోహం ఈరోజు మీ పసుపు కుంకుమలు మీకు దూరమయ్యాయి మరొకరికీ అలా కాకుండా చూడడమే మా బాధ్యత" సౌమ్యంగా విప్పి చెప్పాడు ఇన్‌స్పెక్టర్.

ఆలోచించిన కాంతానికి 'ఇన్‌స్పెక్టర్ చెప్పింది నిజం' అని, అనిపించింది వివరాలు చెప్పింది ఇన్‌స్పెక్టరు నోట్ చేసుకున్నాడు

* * *

ఈ సరికి మీరు ఊహించుకునే

తన్మయ చిన్మయత్వం

ఆపేక్షల కామూలాగ్ర తీరం
సాపేక్షమైన యుగంలో సారం,
కాల మానంలో అది సంసారం.
నీకు నాకు నడుమ అవధుల్లేని
పరిమితత్వమే విశ్వత్వమన్న
గణిత భౌతికశాస్త్ర సత్వం
ఐన్‌స్టైయిన్ లౌకిక జ్ఞానతత్వం
ఐక్యబాహాధ్యాత్మికత్వం

— పి. ప్రేమలత

ఉంటారు అవును ఒక్క నాతో పని జరగదని తెలిసిన మెడికల్ షాపు ఓనర్ నాకు మరో తొమ్మిది మందిని జతచేసి ఇనస్పెక్టర్‌కు సమర్పించాడు అంతులేని నా ఎడారియాత్రకు ముగింపు ఎప్పుడో! మూడు రోజుల అనుభవాలతోనే అలసిపోయాను ఈ మూడురోజులలోనే నాకీప్రపంచమంటే అసహ్యం వేసింది. నన్ను సృష్టించిన ఈ మానవులే ఈ జీవకోటిలో అత్యంత అల్పులని తెలుసుకున్నాను నన్నుగురించి న్యాయాన్ని అనుక్షణం విడనాడుతున్న ఈ అల్పులు అంటే చెప్పలేని ద్వేషం కల్గుతోంది కాని నేనేంచేయగలను? నాకు చచ్చిపోయే అధికారం, స్వేచ్ఛా, స్వాతంత్ర్యం ఉంటే వెంటనే ఆత్మహత్య చేసుకుందును నిజం.. నాకు చచ్చిపోవాలని వుంది!

Edited & Published by V. Leelavathy Raghavaiah, at 17B Rajaram Colony Kodambakkam, Madras-600024 & Printed by D. Hanumantha Rao at Kranti Press, 12 Francis Joseph Street, Madrass-600001.